RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం




Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

సంపుటి: 12 | సంచిక: 253 | ఆదిలాబాద్ | ఆదివారం, మార్చి 02, 2025 | VOODAYAM Telugu Daily | వెల: రూ. 3.00 | పేజీలు: 12

# అక్రమ సరఫరాపై ఉక్కుపాదం



- కఠిన చర్యలతోనే అక్రమాలను అడ్డుకోగలం: సీఎం రేవంత్
- నిర్మాణ రంగ సంస్థలకు అవసరమైన ఇసుకను టీజీ ఎండీసీ ద్వారానే సరఫరా చేయాలి
- నగరంతో పాటు సమీప ప్రాంతాల్లోనే ఇసుక ఎక్కువగా వినియోగం జరుగుతోంది.

హైదరాబాద్

కఠినమైన చర్యలతోనే అక్రమాలను అడ్డుకోగలమని, ప్రభుత్వానికి ఆదాయం పెంచగలమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇసుకతో పాటు ఇతర ఖనిజాల అక్రమ తవ్వకాలు, అక్రమ సరఫరాపై ఉక్కుపాదం మోపాలని సీఎం రేవంత్ ఆదేశించారు. గనుల శాఖపై శనివారం జరిపిన సమీక్షలో సీఎం రేవంత్ పాల్గొన్నారు. ప్రభుత్వంలోని నీటి పారుదల, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్‌తో పాటు వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టే పనులకు టీజీఎండీసీ నుంచే ఇసుక సరఫరా చేసేలా చూడాల్సిన బాధ్యత అధికారులదే. పెద్ద మొత్తంలో నిర్మాణాలు చేపట్టే నిర్మాణ రంగ సంస్థలకు అవసరమైన ఇసుకను టీజీ ఎండీసీ ద్వారానే సరఫరా చేయాలి. హైదరాబాద్ నగరంతో పాటు సమీప ప్రాంతాల్లోనే ఇసుక ఎక్కువగా వినియోగం జరుగుతోంది. తక్కువ మొత్తంలో ఇసుక అవసరమైన వారు కొనుగోలు చేసేలా నగరానికి మూడు వైపులా ఇసుక స్టాక్ పాయింట్లు సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేయాలి' అని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. ఇక గనుల శాఖ పరిధిలోని వివిధ ఖనిజాల క్వారీలకు గతంలో విధించిన జరిమానాలు, వాటి వసూళ్లపైనా సీఎం అధికారులను ప్రశ్నించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మైనర్ ఖనిజాల బ్లాక్‌ల వేలానికి వెంటనే టెండర్లు పిలవాలన్నారు.



## కేసీఆర్ అప్పు చేసి సంపద సృష్టించి
# ప్రజలకు పంచారు

- బ్యాగులు మోయవద్ద కాంగ్రెస్ ఇంఛార్జ్ అనడం పెద్ద జోక్
- కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ చరిత్ర అంతా బ్యాగులు మోయడమే
- ఒక్క ఏడాదిలోనే లక్షా 50 వేల కోట్ల రూపాయల అప్పు చేసి రేవంత్ ఏం చేసిండు?
- తెలంగాణను దోచుకుని రాహుల్ గాంధీ అకౌంట్‌లో డబ్బులు వేస్తున్నారు.
- కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి అయితేనే తెలంగాణ నిలుస్తుంది. గెలుస్తుంది

హైదరాబాద్

చేవెళ్ల నియోజకవర్గం మాజీ ఎంపిపి గోవర్ధన్ రెడ్డితో సహా పలువురు సర్పంచ్‌లు 500 మంది బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ లో చేరారు. వారిని మాజీ మంత్రి కేటీఆర్ పార్టీలోకి ఆహ్వానించారు. కేటీఆర్ మాట్లాడుతూ బ్యాగులు మోసి ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డిని పక్కన పెట్టుకొని బ్యాగులు - మిగతా3లో

## 12 నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు.?

12వ తేదీన ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించనున్నారు

15వ తేదీన బడ్జెట్ ప్రవేశపెట్టనున్నట్లు తెలిసింది.



## స్థానికంకోసం ఎలుగెత్తి చాటాలి

- భారతీయ ఉత్పత్తులు విదేశాలకు వెళుతున్నాయి
- ప్రచారోద్యమం సత్ఫలితాలు సాధిస్తోంది
- 'ప్రపంచం 21వశతాబ్దపు భారత్‌ను ఆసక్తితో పరిశీలిస్తున్నది
- ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు

## రేవంత్ రెడ్డి, కేసీఆర్
# పాత మిత్రులు

- కేంద్రం తెలంగాణకు 10 లక్ష కోట్లు ఇచ్చింది
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- రేవంత్ రెడ్డి మీద కోపంతో తెలంగాణ అభివృద్ధిని ఎందుకు అడ్డుకుంటాం
- గత వారం రోజులుగా బీజేపీపైనా, వ్యక్తిగతంగా తనపైనా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 14 నెలలు అవుతోంది
- అభయ హస్తం పేరుతో ఆరు గ్యారంటీలు, హామీలు ఇచ్చి విస్మరించింది



హైదరాబాద్

ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతుండటంతో, దానిని కప్పిపుచ్చుకునేం దుకే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనపై విమర్శలు చేస్తున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. కేంద్రం గత పదేళ్లలో తెలంగాణకు పది లక్షల కోట్లు ఇచ్చిందని, రేవంత్ రెడ్డి మీద కోపంతో తెలంగాణ అభివృద్ధిని ఎందుకు అడ్డుకుంటామని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి తనపై చేసిన విమర్శలను తిప్పికొట్టారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత వారం రోజులుగా బీజేపీపైనా, వ్యక్తిగతంగా తనపైనా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. తెలంగాణకు ప్రాజెక్టులు, నిధుల కేటాయింపును అడ్డుకుంటున్నానని తనపైన చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 14 నెలలు అవుతోందని, అభయ హస్తం పేరుతో ఆరు గ్యారంటీలు, హామీలు ఇచ్చి విస్మరించిందని - మిగతా3లో



## మణిపూర్ సంక్షోభం..

- జనసంచారంపై ఉన్న ఆంక్షలను ఎత్తేయాలని..
- మార్చి 8వ తేదీ నుంచి ఆ రాష్ట్రంలో సాధారణ స్థితి నెలకొల్పాల్సిందే
- మార్చి 8వ తేదీ నుంచి మణిపూర్ లో అన్ని రోడ్లపై ప్రజలు స్వేచ్ఛగా తిరగాలి
- ఎవరైనా జనసంచారానికి ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు
- హోం శాఖ మంత్రి అమిత్ షా



## ఢిల్లీలో కాలుష్య నియంత్రణకు చర్యలు

- ఆ వాహనాలకు ఇంధనం బంద్..!
- కాలుష్య నియంత్రణకు ఢిల్లీ ప్రభుత్వం కీలక నిర్ణయాలు
- పర్యావరణ మంత్రి మంజీందర్ సింగ్ సిర్సా.
- పాత వాహణాలపై ఆంక్షలు, స్మార్ట్ నిరోధక చర్యలు తప్పనిసరి

## టన్నెల్‌లో సహాయక చర్యల్లో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించలేదు

## రేపు (ఆదివారం) రాత్రి వరకు నలుగురి ఆచూకీ దొరుకుతుంది

## మిగిలిన వారి ఆచూకీకి మరింత సమయం పడుతుంది

దోమలపెంట

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంపై కీలక అప్డేట్ వచ్చేసింది. సొరంగం ప్రమాదంలో చిక్కుకుపోయిన ఎనిమిది మంది మృతి చెందినట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించారు. ఈరోజు ఉదయం టన్నెల్ ప్రమాదస్థల ప్రాంతానికి మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి జూపల్లి కృష్ణారావు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి చేరుకుని అక్కడి సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. టన్నెల్‌లో సహాయక చర్యల్లో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించలేదని తెలిపారు. రేపు (ఆదివారం) రాత్రి వరకు నలుగురి ఆచూకీ దొరుకుతుందన్నారు. మిగిలిన వారి ఆచూకీకి




## సంపాదకీయం

### యుఎస్ ఎయిడ్ ఉద్దేశం!

అంతర్జాతీయ అభివృద్ధికి సహాయం అందించేందుకు సంబంధించిన తమ సంస్థ (యు.ఎస్.ఎయిడ్)ను మూసేయాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయం తీసుకున్నారు. దేశంలోని రెండు ప్రధాన పాలక పార్టీలైన బిజెపి, కాంగ్రెస్‌ల మధ్య ఇది ఒక ముష్టి యుద్ధానికి దారితీసింది. ఈ మూసివేత నిర్ణయంతో పాటు యు.ఎస్.ఎయిడ్ నిధుల గ్రహీతలుగా వున్న వారి జాబితా కూడా ప్రకటితమైంది. ఈ జాబితా ఆధారంగా భారతదేశంలో ఓటింగ్ శాతం పెంపుదల కోసం 2.1 కోట్ల డాలర్ల నిధులు అందినట్టు ట్రంప్ చెబుతున్నారు. ఆయన ఎవరో ఒకరిని ఎన్నికయ్యేలా చేసేందుకోసం ఈ నిధులు ఉద్దేశించాయంటూ ట్రంప్ ఈ వాదనను మరింత ముందుకు తీసుకువెళ్లారు. దీని కొనసాగింపుగా మరో ముఖాముఖిలో 'ఓటింగ్ శాతం పెంపుదల కోసం ఈ నిధి భారతదేశంలో తన స్నేహితుడు మోడీకి చేరింది' అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ ప్రకటనలను తీవ్రంగా పరిశీలించవలసిన అవసరముంది. వీటిపై లోతుగా దర్యాప్తు చేయాలి. నిజమని తేలేట్లయితే గనక ఇది మన దేశ ప్రజాస్వామ్య ప్రక్రియలో విదేశీ శక్తుల ప్రత్యక్ష జోక్యం తప్ప మరొకటి కాబోదు. కనుక ఈ డబ్బు నిజంగా ఏ ప్రయోజనాల కోసం ఎవరికి చేరింది, తెలుసుకునే హక్కు మనకుంది. యు.ఎస్.ఎయిడ్ అనేది ఎలాంటి ప్రతిఫలాపేక్ష లేకుండా అవసరమైన దేశాలకు, సమాజాలకు సహాయం అందజేసే అమాయకమైన సంస్థ ఏమీ కాదు. అమెరికా విదేశాంగ శాఖ వ్యవహారాల కొనసాగింపుగానే అది పనిచేస్తుంది. దాని దుందుడుకు విదేశాంగ విధాన ప్రయోజనాలను ముందుకు తీసుకుపోవడానికే పనిచేస్తుంది. ప్రచ్ఛన్న యుద్ధ కాలంలో నాటి సోవియట్ యూనియన్ ప్రభావాన్ని వెనక్కు కొట్టడానికే జాన్ ఎఫ్ కెనడీ యు.ఎస్.ఎయిడ్ నెలకొల్పారు. అప్పటి నుంచి ఆ యా దేశాలలో ప్రభుత్వాల మార్పులోనూ అమెరికా కార్పొరేట్ ప్రయోజనాలను కాపాడి పోషించిన ఉద్యమాలను అణచివేయడంలోనూ అది ముఖ్య పాత్రవహించింది. ఇటీవల అంటే 2023లో కూడా మెక్సికో మాజీ అధ్యక్షుడు ఆంద్రూ మాన్యుయేల్ లోపెజ్ ఒబ్రడార్ తన దేశ అంతర్గత వ్యవహారాలలో అమెరికా జోక్యాన్ని ఖండించారు. తన ప్రభుత్వానికి వ్యతిరేకమై గ్రూపులకు యు.ఎస్.ఎయిడ్ నిధులు నిలిపేయాలని డిమాండ్ చేశారు. 2014లో యు.ఎస్.ఎయిడ్ క్యూబన్ ట్విటర్ వేదికగా జున్‌జునే అన్న ప్లాట్‌ఫారం ఏర్పాటు చేసి సోషలిస్టు క్యూబాలో అశాంతి, అస్థిరత సృష్టించేందుకు ప్రయత్నించింది. అమెరికా ప్రయోజనాలకు ముప్పుగా పరిగణించే ప్రభుత్వాలను మార్చివేయడానికి తామిచ్చే సహాయాన్ని సాధనంగా వాడటమనేది కొత్త లక్షణమేమీ కాదు. భారత దేశానికి ఈ విషయంలో మినహాయింపు కూడా లేదు. కేరళలో ఎన్నికైన తొలి కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని తొలగించేందుకు కాంగ్రెస్ పార్టీ ఈ సహాయాన్ని ఎలా వినియోగించిందో సాక్ష్యాధారాలతో సహా బయటపడింది. 1957–59 మధ్య అంటే కేరళలో ఇ.ఎం.ఎస్.నంబూద్రిపాద్ నాయకత్వాన కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడిన సమయంలో భారతదేశంలో పనిచేసిన అమెరికా మాజీ రాయబారి ఎల్స్‌వర్త్ బంకర్ ఒక ఇంటర్వ్యూలో ఆ విషయాన్ని కుండబద్దలు కొట్టినట్టుగా చెప్పారు. "మేము కాంగ్రెస్ పార్టీకి ఆర్థిక సహాయం చేశామన్నది వాస్తవం' అని ఆయన చెప్పారు. ఆ ప్రభుత్వాన్ని తర్వాత రద్దు చేసిన సంగతి కూడా తెలిసిందే. బంకర్ వాస్తవాలు బయటపెట్టిన సంచలన ఈ ఇంటర్వ్యూ పాఠం రికార్డులు కొలంబియా విశ్వవిద్యాలయం మౌఖిక చరిత్ర విభాగం ఆర్కైవ్స్‌లో అందుబాటులో వున్నాయి. అదే విధంగా 1973–75 మధ్య భారత దేశంలో పనిచేసిన అమెరికా రాయబారి డేనియల్ పాట్రిక్ మొయిన్‌హాన్ ఇలాంటి మరో ఒప్పుకోలు ప్రకటన చేశారు. ప్రమాదకర శాంతి (డేంజరస్ పీస్) అనే తన పుస్తకంలో మోయిన్‌హాన్ కమ్యూనిస్టుల పట్టును ఎదుర్కోవడం కోసం కాంగ్రెస్ పార్టీకి అమెరికా రెండు సందర్భాల్లో ఒకసారి కేరళలో మరోసారి పశ్చిమ బెంగాల్‌లో నిధులు సమకూర్చిందని వెల్లడించారు. భారత దేశ అంతర్గత రాజకీయ వ్యవహారాల్లో అమెరికా చాలా చురుకైన పాత్ర పోషించిందనీ, గట్టిగా జోక్యం చేసుకుందనీ అమెరికా రాయబారులు స్వయంగా ఒప్పుకున్న ఈ రెండు సందర్భాలు సుస్పష్టం చేస్తున్నాయి. ప్రజాస్వామికంగా ఎన్నికైన కమ్యూనిస్టు ప్రభుత్వాలను కూలదోసేందుకు ఆ విధంగా అమెరికా జోక్యం చేసుకుందని అర్థమవుతుంది. కనుక కాంగ్రెస్, బిజెపి (లేదా దాని పూర్వ రూపమైన జనసంఘ్)లకు విదేశీ జోక్యాన్ని ఆహ్వానించే విషయంలో ఎలాంటి అభ్యంతరం లేదనే వాస్తవాన్ని బట్టి చూస్తే దేశ సార్వభౌమత్వం పట్ల ప్రజాస్వామ్య వ్యవస్థల పట్ల వారి నిబద్ధత ఏపాటిదో లేక నిబద్ధతా లేమి ఎంతటిదో కళ్లకు కడుతుంది. ఈ నేపథ్యంలో చూసినప్పుడు భారత దేశంలో ఓటింగు శాతం పెంపు కోసం 2.1 కోట్ల డాలర్ల చెల్లింపులు చేసినట్టు అమెరికా అధ్యక్షుడు వెల్లడించిన అంశం చాలా తీవ్రంగా తీసుకోవలసి వుంటుంది. దీన్ని విస్మరించడం లేదా తోసిపారేయడం కుదిరేది కాదు. అసలు అది దేనిగురించోనన్నట్లు మాట్లాడుతూ బిజెపి లేదా కాంగ్రెస్‌లు దాన్ని కప్పిపుచ్చడం జరగనివ్వకూడదు. ట్రంప్ ప్రభుత్వ వ్యాఖ్యలు ఆందోళన కలిగిస్తున్నాయనీ ప్రభుత్వం దానిపై పరిశీలన జరుపుతున్నదనీ విదేశాంగ మంత్రి ప్రకటించారు. అంతకు మించి అసలు ఈ చెబుతున్న వాటిలో ఏమైనా నిజముందా లేదా అనేదానిపై మంత్రి పూర్తి మౌనమే వహించారు. కొన్ని మీడియా సంస్థలైతే ఈ నిధులు ఇండియా కోసం కాదనీ బంగ్లాదేశ్ కోసం ఉద్దేశించినవనీ వార్తలు ఇచ్చాయి. ట్రంప్ ఢాకాను ఢిల్లీ అని పొరబడి వుండొచ్చని చెప్పాయి. ఈ రకమైన వివరణ ఆశ్చర్యకరంగా వుండొచ్చు. ఏమైనా భారత దేశ వ్యవహారాల్లో యు.ఎస్.ఎయిడ్ జోక్యందారీ కార్యకలాపాలేమిటన్న దానిపై స్పష్టమైన పారదర్శకమైన వివరాలు సమకూర్చవలసిన బాధ్యత ప్రభుత్వంపైనే వుంటుంది. ట్రంప్ చెప్పిన విషయాలపై ఆర్థిక శాఖ కూడా మౌన ముద్ర దాల్చింది. 2023–24లో ఏడు ప్రాజెక్టులకు గాను యు.ఎస్.ఎయిడ్ ద్వారా 75 కోట్ల డాలర్లు (సుమారు 6,501 కోట్ల రూపాయలు) చేరినట్టు ఆ శాఖ వార్షిక నివేదిక పేర్కొంది. నీటి సరఫరా, పారిశుధ్యం వంటి పథకాలు వీటిలో వున్నాయి. అయితే ఈ 2.1 కోట్ల డాలర్ల గురించి మాత్రం ఆ నివేదిక ప్రస్తావించలేదు. ప్రభుత్వ నివేదికలు చెప్పే ప్రకారం యు.ఎస్.ఎయిడ్ ఏర్పడిన తర్వాత ఇప్పటి వరకూ భారత దేశంలోని వివిధ రంగాలలో 555 ప్రాజెక్టులకు లక్షన్నర కోట్ల రూపాయల నిధులు సమకూర్చింది. వరసుగా వచ్చిన అన్ని ప్రభుత్వాలు ఏ పార్టీకి చెందినవనే దాంతో నిమిత్తం లేకుండా యు.ఎస్.ఎయిడ్ నిధులను ఉపయోగించుకున్నాయి. ఇదిలా వుంటే బిజెపి ప్రభుత్వం విదేశీ నిధుల (నియంత్రణ) చట్టాన్ని ఆయుధంగా మార్చుకుని వివిధ పరిశోధనా సంస్థలకూ, స్వచ్ఛంద సంస్థలు (ఎన్‌జివో)లకూ నిధులు రాకుండా అడ్డుకున్నది. అదే సమయంలో ఆర్‌ఎస్‌ఎస్ దాని భావజాలంతో ముడిపడిన ఇతర సంస్థలు మాత్రం నిరాటంకంగా నిధులు తెచ్చుకోవడానికి అనుమతినిచ్చింది. ఈ పచ్చి ద్వంద్వ ప్రమాణాలు బిజెపి బూటకత్వాన్ని బట్టబయలు చేశాయి. మెజారిటీ మతతత్వ భావజాల ఎజెండాను ముందకు తీసుకుపోవడానికిగాను విదేశీ నిధులు వినియోగించే విషయంలో దానికి పెద్ద పట్టింపు లేదని కూడా తేటతెల్లం చేస్తున్నాయి. యు.ఎస్.ఎయిడ్ నిధుల పూర్తి వివరాలు, ఆ ప్రాజెక్టుల స్వభావం, భారతదేశ అంతర్గత వ్యవహారాలలో దాని చొరబాటు తప్పక బయటికి తేవాలి. తన వ్యాపార ప్రయోజనాలు నెరవేర్చుకోవడం కోసం ప్రభుత్వ విధానాలను అమెరికా ఏ విధంగా ప్రభావితం చేసిందో తెలుసుకోవలసిన హక్కు భారతీయులకు ఉంది. అంతకన్నా ముఖ్యంగా యు.ఎస్.ఎయిడ్ ద్వారా అమెరికా రాజకీయ ప్రభావం ఏ మేరకు నడించిందో తెలుసుకోవలసిన హక్కు మనకుంది. దేశ సమైక్యత, సార్వభౌమత్వాల పరిరక్షణకు సంబంధించి ప్రభుత్వం తన స్వచ్ఛతను నిరూపించుకోవడం అవసరం.

# ఎత్తుగడతో కష్టాలే సుఖాలు



ఒక విద్యార్థికి ఒక విషయం (సబ్జెక్టు) నేర్పుతున్నారు. ఈ నేర్చుకోవడం సరిగ్గా జరగాలంటే రెండు అంశాలు ముఖ్యము.

మొట్ట మొదటిది విద్యార్థికి నేర్చుకోవాలన్న తపన ఉండాలి. నిర్బంధం వలన తరగతికి వచ్చి నిరాసక్తంగా ఉండకూడదు. విషయం అంటే ఆసక్తి అన్నా ఉండాలి, మంచి పరీక్షాఫలితాలు సాధించి ఉన్నత స్థాయి స్థానం సంపాదించి, అందరిచే ప్రశంసించబడాలన్న కోరిక అయినా ఉండాలి. నేర్పించేవారికి కూడా ప్రధానంగా విషయపరిజ్ఞానం ఉండాలి, పిల్లలకు నేర్పించాలన్న పట్టుదల ఉండాలి, అంకితభావం ఉండాలి. అలా ఈ రెండు అంశాలు ఉంటె, ఇద్దరికీ మంచి పేరే కాకుండా సమాజంకి కూడా మేలు జరుగుతుంది. ఉపాధ్యాయుడిలో, విద్యార్థిలో సృజనాత్మకత వికసించి మంచి ఫలితాలు లభించి సమాజానికి ఎన్నో కొత్త ఉపాయాలు సాధనాల ద్వారా జీవనం సుఖమయం అవుతుంది. సృజనాత్మకత యొక్క ముఖ్య లక్షణం. వైవిధ్య ఆలోచన. అందరూ నడిచిన త్రోవనే యాంత్రికంగా నడవకుండా కొత్త మార్గాలు ఏవైనా మంచివి ఉన్నాయా అని ఆలోచించడం. ఆలోచిస్తే తప్పకుండ ఏదోకనీసం ఇంకొంచెం మంచి', లాభదాయకమైన లేదా ఉపయోగకరమైన మార్గం దొరుకుతుంది. ఆంగ్లంలో దీన్నే "దేర్ ఇస్ ఆల్వేస్ ఏ బెటర్ వే" అంటారు. ఈ దృక్పథమే మనిషిని ఆది మానవ దశ నుంచి అంతరిక్ష యుగం వరకు తెచ్చింది. ఈ సృజనాత్మకత యొక్క ఫలితాన్ని సోదాహరణంగా వివరిస్తాను. అందరికి తెలిసిన ఒక సమస్యను ఉపయోగించి. అందరికీ తెలిసి ఉండాలి అన్నది ప్రాథమిక అవసరం.

సంకలనము ఉపాయము

6789969979 అన్నది 10 అంకెలు ఉన్న ఒక సంఖ్య. ఇలాంటివి పది సంఖ్యలను కూడిక చేసే సమస్యను తీసుకుందాము. అంటే 6789969979, 6799986998, 9878686766, 9879677996, 7788978866, 7978697889, 9866797969, 7678779889, 7997866899, 6876769786 లను కూడాలని అనుకుందాము. అందరము ఇది ప్రాథమిక పాఠశాలలో నేర్చుకున్నదే.

మనమందరము నేర్చుకున్నది ఈ సంఖ్యల అంకెలను కుడి నుంచి ఎడమకు కూడుతూ పోవడం. అంటే 9, 8 కలిపితే 17. దానికి 6 కలిపితే 23, దానికి 6 కలిపితే 29, దానికి 6 కలిపితే 35, దానికి 9 కలిపితే 44, దానికి 6 కలిపితే53, దానికి 9 కలిపితే 62, దానికి 9 కలిపితే 71, దానికి 6 కలిపితే 77. సమాధానం ఉన్న క్రింద పంక్తిలో 7 కుడి వైపున ఒకట్ల స్థానంలో వేసుకుని, 7 ని పదుల స్థానంలో పైన వేసుకోవాలి. ఇలా సాగుతుంది, లెక్క చేసే విధానం.

అయితే ఇలా చేసేటప్పుడే తప్పులు దొర్లుతాయి. మధ్యలో మనకి 17, 23, 29, 35, 44, 53, 62, 71, 77 సంఖ్యలు ఫలితాలుగా వచ్చాయి. మనం రెండు అంకెలు కలుపుతున్నాము, జవాబుగా రెండంకెల సంఖ్య వస్తున్నది. ఈ కూడికలు ఎక్కువ అయిపోతూ ఉంటె మూడంకెల సంఖ్య కూడా రావచ్చు. అప్పుడు కూడికలు ఇంకాస్తా సంక్లిష్టంగా మారుతాయి.

కూడికలలో ఈ సంక్లిష్టతను తగ్గించడానికి ఎన్నో మార్గాలు ఉన్నాయి. కొంతమంది కుడి వైపు నుంచి ఎడమకు కాకుండా ఎడమ నుంచి కుడికి చేయమంటారు. దానివల్ల ఉపయోగం నాకు అర్థం కాలేదు. నాకు నచ్చిన, తప్పులను తగ్గించే ఒక ఉపాయాన్ని ఇక్కడ చెబుతాను. మనము పరిష్కరించవలసిన సమస్యను ఒకటో బొమ్మలో ఇచ్చాను. రెండో బొమ్మలో సమాధానం ఒక ఉపాయం వాడి రాబట్టాను. దీని వల్ల తప్పులు దొర్లే అవకాశం తగ్గి పోతుంది. వివరణ చూద్దాము. ఈ పద్ధతిలో కూడా మనం కుడి వైపు నుంచి ఎడమకి వెళ్తాము. అయితే చిన్న తేడా ఉంటుంది, గమనిద్దాము.

అంటే 9, 8 కలిపితే 17. ఇది 9 దాటి రెండంకెల సంఖ్య 17 వచ్చింది. ఇప్పుడు దానినుంచి పది తీసేసి 7ని తీసుకుందాము. తీసినందుకు గుర్తుగా 9 దాటిన చోట అంటే 8 చుట్టూ వృత్తం గీద్దాము. ఇప్పుడు 17కి కాకుండా 7 కి 6 కలుపుదాము. 13 వస్తుంది. ఇది 9 దాటి రెండంకెల సంఖ్య 13 వచ్చింది. ఇప్పుడు దానినుంచి పది తీసేసి 3 ని తీసుకుందాము. తీసినందుకు గుర్తుగా 9 దాటిన చోట అంటే 6 చుట్టూ వృత్తం గీద్దాము. 3 కి తరువాతి అంకె 6 కలిపితే 9. అది 9 దాట లేదు. కనుక వృత్తం గీయ వద్దు. దానికి తరువాతి అంకె 6 కలిపితే 15, 9 దాటింది, ఒక వృత్తం గీసి, 15 నుఉంచి పది తీయగా వచ్చిన 5 తో ఇలా చేసుకుంటూ ముందుకు పోదాము. ఆ నిలువు వరసలో చివర్న ఇలా చేసుకుంటూ పోతే, 7 వస్తుంది , ఆ 7 కింద వేసుకుని, ఇప్పుడు ఎన్ని సార్లు పది తీశామో లెక్క పెట్టుకుని, అంటే ఎన్ని వృత్తాలు గీసుకున్నామో లెక్క పెట్టుకుని ( 7 వృత్తాలు గీసాము) అది పక్క పంక్తిలో పెన రెండో బొమ్మలో చూపినట్టు వ్రాసుకోవాలి. అదే విధంగా అన్ని నిలువు వరసలకు చేసుకోవాలి .

సీతా రామ రాజు సనపల

# భారత కోకిల సరోజినీ దేవి

దేశం బానిసత్వ, నియంతృత్వ సంకెళ్ళ నుంచీ విముక్తి పొంది స్వతంత్ర్య స్వేఛ్ఛా, స్వాత్రంత్ర్యాలతో జీవించాలన్న మహత్తర ఆశయం ఉన్నవారు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోయారు. అటువంటి వాటిలో పురుషులే కాక, ఏ రంగంలోనూ, తీసిపోరని నిరూపించిన వీరమహిళలు మన దేశంలో చాలా మంది పుట్టారు. అటువంటి వారిలో శ్రీమతి సరోజినీ నాయుడు కూడా ఒకరు.భారత కోకిలగా ప్రసిద్ధి చెందిన కవయిత్రి . సరోజినీ దేవి 1925డిసెంబరులో కానుపూరులో జరిగిన అఖిల భారత జాతీయ కాంగ్రెస్ మహాసభలకు తొలి మహిళా అధ్యక్షురాలు, స్వతంత్ర భారతదేశపు తొలి మహిళా గవర్నరు కూడా. బెంగాలీయుల ఆడపడుచు, తెలుగు వారి కోడలు.. సరోజినీ పన్నెండో ఏట మద్రాస్ యూనివర్సిటీ మెట్రిక్యులేషన్ పరీక్షలో ప్రథమురాలిగా నిలిచి పలువురి ప్రశంసలందుకుంది. 13సంవత్సరంలోనే ది లేడి ఆఫ్ ద లేక్ పేరున 1300 పంక్తుల కవితను ఆరు రోజుల్లో రాసింది. సరోజినీ దేవి చటోపాధ్యాయ హైదరాబాదులో శ్రీమతి సరోజినీ నాయుడు అఘోరనాథ్ ఛటోపాధ్యాయ, వరద సుందరీ దంపతులకు 1879 ఫిబ్రవరి 13న వారి ప్రథమ సంతానంగా ఒక బెంగాలీ బ్రాహ్మణ కుటుంబములో జన్మించింది. తండ్రి అఘోరనాథ్ చటోపాధ్యాయ తూర్పు బెంగాల్ కు చెందిన గొప్పవిద్యావేత్త, డా.ఆఫ్ సైన్స్ డిగ్రీని పొందిన మొదటి భారతీయుడు. నిజాం కాలేజీ స్థాపకుడు, శాస్త్రవేత్త, తత్వవేత్త. తల్లి భువనసుందరి దేవి ఒక కవయిత్రి. చిన్నతనం నుంచీ ఆమెకు ఇంగ్లీషు భాషమీద చాలా మక్కువ ఉండేది. ఇంగ్లీషు మాట్లాడాలని ఆమె ఎంతగానో ప్రయత్నిస్తూండేది. ఆ పట్టుదలా, ధ్యేయాలతోనే ఇంగ్లీషు భాషను ఎంతో శ్రద్ధగా అభ్యసించింది. సెయింట్ జార్జ్ గ్రామర్ స్కూల్ లో చదువుకుంది. పదకొండో సంవత్సరం వచ్చేసరికి ఆమె అనర్గళంగా ఇంగ్లీషు మాట్లాడి అందరినీ ఆశ్చర్య చకితుల్ని చేసింది. ఆ వయసులోనే ఇంగ్లీషులో రచనలు ఆరంభించింది. ఆమె పన్నెండవ ఏట మదరాసు విశ్వవిద్యాలయం మెట్రిక్యులేషన్ పూర్తి చేయగలిగిందంటే ఆమె చురుకైన తెలివితేటలూ, విద్య యందు ఆమెకు గల భక్తి భావం మనం అర్థం చేసుకోవచ్చు. సరోజినీ పదమూడవ యేట చాలా పెద్ద రచన రచించింది. దానిపేరు సరోవరరాణి. అది పదమూడు వందల పంక్తులతో నిండిన అతి చక్కని రచన. తాను చెప్పదలచుకున్న విషయము ఇతరుల హృదయాలకు హత్తుకుని ఆలోచింపజేసే విధంగా కమ్మని శైలిలో చిన్న తనం నాడే రచనలు ప్రారంభించిన ఆమెలోని ప్రత్యేకతలు గ్రహించిన నిజాం నవాబు ఆమె యందు గల అభిమానంతో ఆమెను విదేశాలకు పంపాలని నిర్ణయించుకుని, ఆమె వివిధ శాస్త్రాలలో పరిశోధన చేసేందుకు ప్రోత్సాహమిస్తూ ఆమెకు ప్రతి సంవత్సరం నాలుగువేల రెండు వందల రూపాయలు విద్యార్థి వేతనంగా ఇచ్చేందుకు కూడా అంగీక రించాడు. సరోజిని కవితలని చదివి, మెట్రిక్యులేషన్లో మొదటి స్థానాన్ని తెచ్చుకున్న ఆమె ప్రతిభని గుర్తించిన హైద్రాబాద్ నిజామ్ ప్రభువు విదేశాల్లో చదువుకి ఉపకార వేతనం ఇచ్చారు. కానీ అనారోగ్య కారణంగా రెండు సంవత్సరాలు విశ్రాంతి తీసుకోవలసి వచ్చింది. ఆ రెండు సంవత్సరాలు పుస్తక పఠనంలోనే గడిపి అపారమైన జ్ఞానాన్ని సముపార్జించారు.ఆ కాలంలోనే పదహారేళ్ళ వయసులో సరోజినీ పై చదువులకు లండన్ ప్రయాణమై వెళ్ళారు. లండన్లోనే ప్రముఖ కవులైన ఎడ్మండ్ గాస్, ఆర్థర్ సైమన్ల పరిచయం కలిగింది. ప్రథమ కవితా సంకలనం "గోల్డెన్ త్రెష్ హోల్డ్"లో మూడు ప్రక్రియలూ ఉన్నాయి. ఆ సంకలనం రూపొందడానికి ఆర్థర్ సైమన్ ముఖ్య కారకులు. ఆర్థర్ సైమన్ ప్రోత్సాహంతో మొదటి కవితా సంకలనం వెలువడింది. 1915 వ సంవత్సరం బొంబాయిలో జరిగిన కాంగ్రెస్ మహాసభ లకూ, 1916 లో జరిగిన లక్నో కాంగ్రెస్ సభలలో ఆమె పాల్గొనటం జరిగింది. ఆనాటి కాంగ్రెస్ భావాలు చాలా ఆదర్శంగా ఉండేవి. సరోజినీనాయుడు భారత దేశములో గల ముఖ్యమైన, నగర, పట్టణాలు తిరుగుతూ స్వాతంత్ర్యోద్యమ ఉపన్యాసాలిచ్చి, ప్రజలతో భాష విప్లవము వచ్చేందుకు కారకురాలయినది. సరోజినీ నాయుడు1930లో ఉప్పు సత్యాగ్రహంలో మహాత్మాగాంధీతో పాటు పాల్గొన్నది. ఆమె మద్రాసులో చదువుకున్నది. చదువు పూర్తయిన తర్వాత 19 సంవత్సరాల వయసులో ఆయనను కులాంతర వివాహము చేసుకున్నది. కులాంతర వివాహములకు సమాజము చాలా వ్యతిరేకముగా ఉన్న ఆ రోజుల్లో సరోజిని గోవిందరాజులు నాయుడును చట్టము ప్రకారము 1898 డిసెంబర్ 2న మద్రాసులో పెళ్ళి చేసుకున్నది. ఈ వివాహాన్ని కందుకూరి వీరేశలింగం పంతులు జరిపించారు. నాయుడు దంపతులకు నలుగురు పిల్లలు కలిగారు: జయసూర్య, పద్మజ, రణధీర, లీలామణి. ఆమె మొదటి1905లో కవిత్వం గోల్డెన్ త్రెషోల్డ్ ఇంగ్లీషులో కవిత్వం రాసింది. నైటింగేల్ ఆఫ్ ఇండియాగా ప్రపంచపు ప్రఖ్యాత గడించింది. తర్వాత ది బర్డ్ ఆఫ్ టైం, ది బ్రోకెన్ వింగ్, పాలంక్విన్ బేరర్స్ ఆమె కవితల్లో కొన్ని. జాన పద గేయాల్లో అత్యంత ప్రాముఖ్యమైన "పాలంకీన్ బియరర్స్" ఉంది. కవికోకిల కవితలలో గేయాలు, గీతాలు, పద్యాలు ఉన్నాయి. పురోగతినీ, స్వచ్ఛమైన స్వేఛ్ఛా, స్వాతంత్ర్య జీవితాలను వాంఛించిన పురుష కవి రవీంద్రనాథ్ ఠాగూర్ మాదిరిగా స్త్రీయై ఉండి కూడా జాతి విమోచనానికి శాయశక్తులా అహోరాత్రులు కృషి చేసిన త్యాగ పూరిత కవయిత్రి శ్రీమతి సరోజినీనాయుడనటంలో యే మాత్రము సందేహం లేదు.1908లో మూసీనదికి వరదలు సంభవించిన సమయంలో చేపట్టిన సేవాకార్యక్రమానికి బ్రిటీష్ ప్రభుత్వం "కైజార్ ఎ హిందూ" స్వర్ణ పతకాన్ని బహుకరించింది. భారతీయ ప్రతినిధిగా 1931 వ సంవత్సరంలో లండన్ రౌండ్ టేబిల్ కాన్ఫరెన్స్ కు వెళ్ళింది. క్విట్ ఇండియా ఉద్యమంలో 1942 లో బ్రిటిష్ ప్రభుత్వాన్నెదిరించి ఎన్నో రకాలుగా స్వాతంత్ర్య పోరాటం సాగించిందామె. అందుకు ఫలితంగా అరెస్టు చేయబడి, దాదాపు 1945 వరకు దుర్భర కారాగారవాస జీవితం నవ్వుతూ అనుభవించింది. తండ్రి మరణాంతరం రచించిన విషాద కవితలు ఈమెకు కైసర్–ఇ–హింద్' బంగారు పతాకాన్ని సాధించి పెట్టింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశంలో అతిపెద్ద అప్పటి రాష్ట్రం ఉత్తరప్రదేశ్ కు గవర్నరుగా నియమించ బడింది. హైదరా బాదులో తాను నివసించిన ఇంటికి తన మొదట కవితా సంకలనం పేరునే స్వర్ణ ప్రాంగణంగా" ఎన్నుకొన్నది. ఆమె 1949 మార్చి 2న లక్నోలో మరణించినది. ఈమె జ్ఞాపకార్థం భారత ప్రభుత్వం 1964 ఫిబ్రవరి 13న ఆమె చిత్రంతో ఒక తపాలబిళ్ళను విడుదల చేసింది. ఆమెపై అభిమానంతో హైదరాబాదులో సికింద్రాబాద్ లో ఒక వీధికి సరోజినీ దేవి రోడ్డు' అని నామకరణం చేసారు. ఈమె పేరున హైదరాబాదులో సరోజినీ కంటి ఆసుపత్రి'ని కూడా స్థాపించారు. ఆమె విలువైన వస్తువులు ఇప్పటికీ సాలార్ జంగ్ మ్యూజియంలోను, జాతీయ పురావస్తు ప్రదర్శనశాల లోనూ భద్రంగా ఉన్నాయి.

## రాష్ట్ర తొలి మహిళా మంత్రి మాసూమా బేగం

కాలం ఏదైనా సమాజంలో, మిగతా మతాల కన్నా ముస్లిం సమాజంలో ఇస్లాం మతంలో స్త్రీల పరిస్థితి పూర్తి భిన్నమైంది. మతాలన్నీ స్త్రీని, పురుషుని తర్వాతనే రెండవ స్థానంలో పరిగణిస్తున్నప్పటికీ, ఇస్లాం మతం స్త్రీని పరదా చాటు వ్యక్తిగా చూసింది. పరాయి పురుషు ల కంటపడటమే నేరంగా కట్టడి విధించింది. పరదా అంటే కొన్ని వర్గాలలో మహిళలు వారి దేహాన్ని కనపడకుండా కప్పుకొనే సాంప్ర దాయ ఆచారం. కొన్ని ప్రాంతాలలో స్వచ్ఛందంగా, మరి కొన్ని ప్రాంతాలలో ఆంక్షల నేపద్యంలో మహిళలు స్వేచ్ఛగా మసలే హక్కును కోల్పోయారు. బురఖా అనేది ఇస్లాం మత ఆచారాలకు చిహ్నంగా మతపరమైన ఆంక్షలను విధిస్తుంది. అలా పరదా చాటు ముస్లిం స్త్రీలు సమాజంలో మిగతా వర్గాల స్త్రీల కన్నా ఎక్కువగా మత ఆచారాలు, పురుషాధిపత్యం విధించిన ఆచారాలు, ఆంక్షల వల్ల అణచి వేతకు, నిర్బంధానికీ గురి కావలసి వచ్చింది. మహిళలను మతపరమైన కార్యక్రమాలకు అనుమతించినప్పటికీ, శతాబ్దాలుగా ఎక్కువగా నిర్బంధాన్ని, ఆంక్షలనూ ఎదుర్కొన్నారు.ముస్లిం మహిళల విద్య విషయంలో…మదరసాల్లో విద్యా భ్యాసం కేవలం మగవారికే అందుబాటులో ఉన్నా, పట్టణాలు, నగరాల్లో ప్రాముఖ్యత కలిగిన కుటుంబాల స్త్రీలకు ఇళ్ళు, ఆంతరంగిక ప్రదేశాల్లో విద్య నేర్పేవారు, మహిళలు మత గ్రంథాలను, వ్యవహారికంగా పనికి వచ్చే నైపుణ్యాలను పెద్దల నుంచి, ఒకరి నుంచి ఒకరూ నేర్చుకునే వారు. అలా పరదా ధరించే సంప్రదాయం మాటున… సమాజంలో స్వేచ్ఛగా తిరిగే అవకాశాలు మృగ్యమైన కాలంలో, ఇంటి బయటకు రాని సాంఘిక కట్టుబాట్ల ఆంక్షల నేపద్యంలో ఉన్నత చదువులు చదివే సాహసం చేయడమే కాకుండా ప్రజా సంబంధాలు అధికంగా ఉండే రాజకీయాల్లోనూ ముందుకు సాగడం సామాన్యమైన విషయమేమీ కాదు. అలా విద్యా వేత్త కావడమే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్టంలో తొలి మహిళా మంత్రిగా చరిత్ర పుటల్లోకి ఎక్కారు మాసూమా బేగం. దేశంలో మంత్రి పదవిని అధిష్టించిన తొలి ముస్లిం మహిళ కూడా ఆమెనే కావడం విశేషం. మాసూమా బేగం (అక్టోబరు 7, 1901 – మార్చి 2, 1990) సంఘ సేవకురాలు. సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్టంలో తొలి మహిళా మంత్రి. దేశంలో మంత్రి పదవిని అధిష్టిం చిన తొలి ముస్లిం మహిళ కూడా ఆమెనే. హైదరాబాదీ అయిన మాసూమా బేగం చిన్నప్పట్నుంచే సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారు. మసూమా బేగం 1901, అక్టోబరు 7 న హైదరాబాదులో విద్యావంతుల కుటుంబంలో జన్మించారు. ఆమెకు చిన్నతనం నుండి సంఘ సేవలో ఆసక్తి మెండుగా ఉండేది. మసూమా విద్యాభ్యాసం మహబూ బీయా బాలికల పాఠశాలలో జరిగింది. ఆమె 20 సంవత్సరాల వయసులో 1921లో తల్లి తయ్యాబా బేగం మరణించడంతో, తల్లిచే స్థాపించబడిన "అంజుమన్ –ఏ – ఖవాతీన్" అనే జాతీయ మహిళా సంస్థకు అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు.1922లో ఆమె ఆక్స్‌ఫర్డులో విద్యను అభ్యసించి స్వదేశానికి తిరిగి వచ్చిన తమ కజిన్ హుసేన్ అలీఖాన్‌ను పెళ్ళి చేసు కున్నారు. అమె భర్త డాక్టర్ హుసేన్ ఆలీ ఖాన్ ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఆంగ్ల శాఖా ధిపతిగా పనిచేశారు. 1927లో హైదరా బాదులో ఏర్పడిన అఖిల భారత మహిళా సంస్థ యొక్క ఆంధ్ర శాఖ కార్యదర్శిగా తరువాత అధ్యక్షురాలిగా పనిచేశారు. తల్లి ద్వారా సరోజనీ నాయుడుతో పరిచయం కలిగిన పరిచయం చిరకాలం నిలిచి పోగా, ఆమె సాహచర్యంతో, 1928లో బొంబాయిలో తొలిసారిగా నిర్వహిం చిన అఖిల భారత మహిళా సదస్సులో ఆమె పాల్గొనడం జరిగింది. హైదరాబాద్ రాష్ట్రంలో 1952లో జరిగిన ఎన్నికల్లో శాలిబండ నియోజకవర్గం నుంచి పోటీ చేసి అసెంబ్లీలో అడుగు పెట్టారు. బూర్గుల రామకృష్ణారావు ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా పని చేశారు. ఆంధ్ర, హైదరాబాద్ రాష్ట్రాలు విలీనం తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1957లో జరిగిన తొలి ఎన్నికల్లో పత్తర్‌గట్టి నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. నీలం సంజీవరెడ్డి మంత్రివర్గంలో సాంఘిక సంక్షేమ శాఖా మంత్రిగా విధులు నిర్వర్తించారు. 1960 జనవరిలో రాష్ట్ర మలి ముఖ్య మంత్రి దామోదరం సంజీవయ్య ప్రభుత్వంలో మంత్రిగా చేరారు. 1962లో తిరిగి పత్తర్‌ఘట్టి నియోజకవర్గం నుండి పోటీచేసి స్వతంత్ర అభ్యర్థి సలావుద్దీన్ ఒవైసీ చేతిలో ఓటమి చవి చూశారు. ప్రపంచంలో ద్వేషం, అసూయ నిర్మూలించేందుకు ఐక్యరాజ్య సమితి ఏర్పాటు చేసిన సంఘంలో ఆమె సభ్యురాలుగా ఉన్నారు.మసూమా బేగం 1990, మార్చి 2 న హైదరాబాదులో మరణించారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణలో చెరగని సిరా చుక్క కథ

ప్రపంచానికే చెరగని ముద్ర వేసిన భారత అతి పెద్ద ప్రజాస్వామ్య సౌధానికి ఒక పిల్లర్‌గా నిలుస్తూ "చెరగని సిరా" లేదా "ఇండెలిబుల్ ఇంక్" మార్కు అమూల్య సేవలను అందిస్తున్నది. ఓటు వేసిన వెంటనే ఎడమ చేతి చూపుడు వేలుకు పడిన సిరా ముద్రతో మనం సెల్ఫీ తీసి సామాజిక మాధ్యమాల పెట్టడాన్ని సగర్వంగా తీసుకుంటాం. దొంగ ఓట్లను చెక్ పెట్టే రసాయన ఆయుధం, నకిలీ ఓట్లకు అడ్డుకట్ట వేసే ద్రావణంగా ఇండెలిబుల్ ఇంక్‌కు ప్రాధాన్యం ఉన్నది. ప్రజాస్వామ్యానికి పునాదులు ఎన్నికలు. ఎన్నికల నిర్వహణ సజావుగా జరిగితేనే ప్రజాస్వామ్య విలువలు పరిరక్షించబడతాయి. ఎన్నికల్లో అక్రమంగా ఒక్కరు రెండు లేదా అంతకన్న ఎక్కువ ఓట్లు వేసి ప్రజాస్వామ్యాన్ని హైజాక్ చేయడాన్ని నిరోధించడానికి పలు జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ ఓటు వేసే ముందు పోలింగ్ బూత్ సిబ్బంది ఎడమ చేతి చూపుడు వేలు గోరు–పైపొరకు (క్యూటికిల్) "ఇండెలిబుల్ ఇంక్ లేదా చెరగని సిరా మార్కు" చుక్కను పెట్టడంతో ఒక్కరు ఒక్క ఓటు మాత్రమే వేయడం, మోసాలకు తావు ఇవ్వడానికి ఆస్కారం లేకపోవడం జరుగుతున్నది. ఇలా ఒక చెరగని సిరా చుక్క ప్రజాస్వామ్య పరిరక్షణలో ముళ్ల కంచెలా స్వతంత్ర భారతాన్ని కాపాడుకుంటూ వస్తున్నది. మనం ఓటు వేసామని సగర్వంగా సిరా చుక్కను మాత్రమే చూపిస్తాం. 1962లో స్వతంత్ర భారత 3వ సాధారణ ఎన్నికల నుంచి నేడు జరుగుతున్న ఎన్నికల వరకు ఈ ఇండెలిబుల్ ఇంక్‌కు మెరుగైన ప్రత్యామ్నాయ రసాయనం లేదా మార్గం లేకపోవటంతో దీనిని వాడడం కొనసాగుతున్నది. ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో 97 కోట్ల ఓటర్లు తమ ఓటు హక్కును పొందడం, అందులో దాదాపు 70 శాతం వరకు పోలింగ్ జరగడంతో రూ: 58 కోట్లు వెచ్చించి 5 మిలియన్ల 10 ఎంఎల్ బాటిల్స్ ఇండెలిబుల్ ఇంక్ తయారు చేసి వాడడం జరుగుతున్నది. 1962లో తొలిసారి నిర్వహించిన సాధారణ ఎన్నికల్లో వినియోగించిన ఇండెలిబుల్ ఇంక్‌ను "కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (సిఎస్ఐఆర్)–నేషనల్ ఫిజికల్ లాబొరేటరీ (ఎన్‌పిఎల్)" సంయుక్తంగా రూపొందించడం జరిగింది. ఈ ఎన్నికల్లో రూ: 1.84 లక్షలు వెచ్చించి 3 లక్షల లీటర్లు తయారు చేసి 3.16 లక్షల చిన్న సీసాల్లో సరఫరా చేయడంతో చెరగని సిరా చరిత్ర భారత ప్రజాస్వామ్యంతో విడదీయరానా సంబంధాన్ని పెనవేసుకుంది. ఈ చెరగని ఇంకును తయారు చేయడానికి "మైసూర్ పేయింట్స్ అండ్ వార్నిషెస్ లిమిటెడ్" ప్రభుత్వ సంస్థకు అప్పగించడం జరిగింది. ఈ ఇండెలిబుల్ ఇంక్ మార్కును ఓటరుకు పెట్టిన వెంటనే చెరగని మార్కు ఏర్పడడం, కనీసం 72 – 96 గంటలు లేదా 2 నుంచి 4 వారాల వరకు ఈ మార్కు మరే రకంగా తొలగకుండా ఉండడంతో ఓటింగ్ ప్రక్రియలో కొంత పారదర్శకత కనిపిస్తున్నది. ఇండెలిబుల్ ఇంక్‌ను రసాయనంగా "సిల్వర్ నైట్రేట్" ద్రావణంగా పిలుస్తాం. ఈ 10 – 18 శాతం సిల్వర్ నైట్రేట్ జల ద్రావణాన్ని (ఇండెలిబుల్ ఇంక్) వేలు–పైపొరకు అంటించిన వెంటనే అతినీలలోహిత కిరణాలు సోకడంతో చర్మంలోకి లవణంతో చర్య జరిగి "సిల్వర్ క్లోరైడ్"ఏర్పడుతుంది. ఇలా ఏర్పడిన సిల్వర్ క్లోరైడ్ వల్ల చెరగని సిరా చుక్క కొన్ని రోజుల పాటు మనతోనే చెరగకుండా ఉంటుంది. వాయిలెట్ కలర్ ఇండెలిబుల్ ఇంక్‌ను అంటించిన తర్వాత బ్రౌన్ లేదా బ్లాక్ రంగు మార్కుగా మారుతుంది. కొన్ని సందర్భాల్లో ఇండెలిబుల్ ఇంక్ చుక్క మార్కు పెట్టడంతో కొంత ప్రతికూల ప్రభావాలు లేదా సైడ్ ఎఫెక్ట్స్ కూడా బయట పడ్డాయి. మనం తయారు చేసి వాడుతున్న ఇండెలిబుల్ ఇంక్‌ను దాదాపు 35కి పైగా దేశాలకు ఎగుమతి చేయడం, వారు కూడా దీనిని తమ ఎన్నికల్లో వాడడం జరుగుతున్నది. ఇండెలిబుల్ ఇంక్ మార్కును నీరు, డిటర్జెంట్, సబ్బు, ఇతర ద్రావణాలతో చెరపటం వీలు కాదు. ప్రజాస్వామ్య సౌధానికి పట్టుకొమ్మలుగా ఉన్న వివిధ అంశాల్లో ఇండెలిబుల్ ఇంక్‌కు ప్రత్యేక గుర్తింపు ఉన్నది. చెరగని సిరా చుక్కతో అక్రమాలకు అడ్డుకట్ట వేయడం, ఎన్నికలను సజావుగా నిర్వహించడం జరుగుతున్నది. ఇంత ముఖ్యమైన ఎన్నికల్లో వాడుతున్న ఇండెలిబుల్ ఇంక్ సేవలను గుర్తిద్దాం, ప్రజాస్వామ్య విలువలకు పట్టాభిషేకం చేద్దాం.

## బాలు నాయక్ తండ వాసులకు దాహం తీర్చిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి...



రాయపర్తి మార్చి1( వుదయం ప్రతినిధి) :పాలకుర్తి నియోజకవర్గం రాయపర్తి మండలం బాలునాయక్ తండ కు మంచినీళ్లకు ఇబ్బంది అవుతుందని ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లాగా తక్షణమే స్పందించి 25 వేల రూపాయలు ఖర్చుపెట్టి బోరింగ్ వేయించి స్థానికతండ వాసులకు మంచినీళ్ల సౌకర్యం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి కల్పించిన నందుకు స్థానిక మహిళలు మాట్లాడుతూ అడిగిన వెంటనే బోరింగ్ సౌకర్యం కల్పించిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోరింగ్ ను ప్రారంభించిన ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల రంగారెడ్డి ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి గజవెల్లి ప్రసాద్ మాజీ సర్పంచ్ బానోతు జగన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన అఖండ హరినామ సప్తాహం

కామారెడ్డి జిల్లా పెద్ద కొడప్గల్ మండలంలోని కాటేపల్లి గ్రామంలో గత శనివారం ప్రారంభించిన అఖండ హరినామ 17వ సప్తహ కార్యక్రమంశనివారం తో ముగిసింది బాజా భజంత్రీలతో మహిళలు నిండు కలుషాలతో వెంట రాగా విటలేషుని పల్లకి సేవ శోభ యాత్ర గ్రామంలోని ప్రధాన వీధుల గుండా కొనసాగింది. అడుగడుగున భక్తులు పల్లకి సేవకు భక్తి ప్రపక్తులతో నిండుకడువ నీళ్ళు,వసువు,కుంకుమ అగరవత్తులు,టెంకాయలు,మంగళ హారతులతో పూజలు చేశారు.అనంతరం వెంకట్ రావ్ దేశాయ్ మహారాజ్ (దేగుల్వాడి) కాల కీర్తన చేశారు.శ్రీ కృష్ణుడి లీలలు వివరించారు.ఆధ్యాత్మిక బోధనలు చేశారు.కీర్తన ముగిసిన తరువాత శ్రీ కృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో కీర్తన మహారాజ్ కు నూతన వస్త్రాలు అందించారు.

కాలకీర్తన ప్రసాదాన్ని ధనిక, పేద,మహిళలు,పురుషులు అని భేదభావంలు లేకుండా ఒకరికొకరు ఇచ్చుకొని పాదాభివందనాలు చేసుకున్నారు.అఖండ హరినామ సప్తాహా





నిర్వాహకులు కీర్తన కారులు,గాయకులు,తబలా మాస్టర్ లు,సంగీత వాయిద్యకారులు,భజన మండలి సభ్యులకు సత్కరించి కానుకలు అందించారు.ఈ కార్యక్రమానికి చుట్టు పక్కల గ్రామాల ప్రజలు,భక్తులు,భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.అనంతరం అందరికీ అన్న ప్రసాదం అందించారు.

# నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటాం...

### – ఐజేయు జిల్లా అధ్యక్షుడు శ్రీరాం రామచంద్రయ్య.



రాయపర్తి,మార్చ్ 1(వుదయం ప్రతినిధి):నిరుపేద కుటుంబాలకు ఐజెయు అండగా ఉంటుందని టియుడబ్ల్యూజే(ఐజేయు) వరంగల్ జిల్లా అధ్యక్షుడు శ్రీరాం రామచంద్రయ్య అన్నారు.శనివారం మండల కేంద్రంలోని కొత్త రాయపర్తి కాలనీకి చెందిన దుబ్బరి రాజు మూడేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు.భార్య రేణుక కూడా ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మరణించింది .తల్లిదండ్రుల మృతితో అనాధగా మిగిలిన చిన్నారి రచన ను శనివారం ప్రెస్ క్లబ్ నాయకులు ఐజేయు జిల్లా అధ్యక్షుడు శ్రీరామ్ రామ్ చందర్ ఐజేయు మండల అధ్యక్షుడు గిరుక సురేష్ పరామర్శించి ఓదార్చారు చిన్నారికి 7,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఐజేయు అండగా ఉంటుందనిఅన్నారు.భవిష్యత్ లో చిన్నారి రచన కు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.ఆర్థిక సహాయం అందజేసిన జర్నలిస్ట్ నాయకులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఎండీ అఫ్సర్ పాషా,కొండపల్లి ప్రసాద్ రావు,మాచర్ల పరమేశ్,బిర్రు నాగరాజు, గారే సందీప్,మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ అమరుల త్యాగాల ఫలితమే వర్గీకరణ.

### ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కోళ్ళ శివ మాదిగ



నాగర్ కర్నూల్ మార్చి 01(వుదయం ప్రతినిధి) 30 సంవత్సరాలు వర్గీకరణ పోరాటంలో అంతిమ విజయం అమరుల త్యాగాల ఫలితమైన అని ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కోళ్ల శివ మాదిగ అన్నారు. శనివారము మార్చి 1 న మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలను ఎమ్మార్పీఎస్ ఎం ఈ ఎఫ్ ఎం ఎస్ పి ఎం జె ఎఫ్ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఎం ఈ ఎఫ్)జిల్లా అధ్యక్షుడు దేవరపాగ ప్రభాకర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక న్యాయమైన ఎస్సీ వర్గీకరణ పోరాటాన్ని పాలకవర్గాలు నిర్లక్ష్యం వహించడం మూలంగా మాదిగ జాతి అమరులు తమ విలువైన ప్రాణాలను కోల్పోయారని వారి త్యాగాలు మూలంగానే నేటి వర్గీకరణ సాధించడం అనే విషయం గుర్తు చేశారు. ఆగస్టు 1న సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం తక్షణమే వర్గీకరణ అమలు చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించడం మూలంగా మాదిగ సమాజం విద్యా,ఉద్యోగ రంగాలకు దూరమయ్యే అవకాశం ఉందని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం అమలు చేయాలని చూస్తున్న వర్గీకరణలో సూక్ష్మమైన లోపాలు ఉన్నాయని వాటిని సరిదిద్దాలని ఈ సందర్భంగా వక్తలు గుర్తు చేశారు.వర్గీకరణ అమలులో లోపాలను సరిదిద్దకుండా అమలు చేస్తే సమస్య దీర్ఘ కాలికంగా కొనసాగే అవకాశం ఉందని ఎస్సీలో బలమైన ఉపకులాలు మళ్లీ నిరాదరణకు గురి అవుతాయని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాం.జస్టిస్ షమీఆక్తర్ నివేదికలోని లోపాలను సరిదిద్దాలని అలాగే మాదిగ అమరులకు హైదరాబాదులో స్మారక స్థలం కేటాయించాలని అమరులను ప్రభుత్వం ఆదుకోవాలని వర్గీకరణ ఉద్యమంలో మాదిగల మీద నమోదు చేసిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు దేవరపాగ,ప్రభాకర్ డిజిటల్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కాళ్ళ ప్రసాద్,ఎల్ల పోగు లక్ష్మయ్య,ఆది సురేందర్,కరెంటు లక్ష్మయ్య,సేరి బాలస్వామి,బాల లక్ష్మయ్య డొక్క కురుమయ్య,నాగభూషణం భగవంతు,వెంకటేష్ రమేష్ రామకృష్ణ,బాలస్వామి,పాండు వెంకటయ్య,కాశన్న,శ్రీను, వరంపురాం,శంకర్,మనోజ్, బంగారయ్య,కురుమూర్తి, నాగయ్య,భాస్కర్,మాదిగ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.వెంకటేష్,నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు పరశురాం,జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రకాష్ నాగర్ కర్నూల్ జిల్లా మాదిగ జర్నలిస్టుల ఫోరం సీనియర్ జర్నలిస్టు గద్దం బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.


# మాదిగ అమరవీరులకు ఘనమైన నివాళులు



వర్ధన్నపేట మార్చి 1 (వుదయం ప్రతినిధి): మాదిగ అమరవీరుల దినోత్సవం ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ,అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ మండల శాఖ అధ్యక్షులు ఎర్ర సంతోష్ మాదిగ అధ్యక్షతన నిర్వహింపబడ్డ ముఖ్య అతిథులుగా జాతీయ నేత దళిత రత్న మంద కుమార్ మాదిగ, ఎంఎస్పీ జాతీయ నాయకులు వేల్పుల సూరన్న మున్నూరు కాపు ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు బొడ్డు దయాకర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ వరంగల్ జిల్లా ఇన్చార్జి బిర్రు మహేందర్ మాదిగ, మాస్ రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు మాదిగలు హాజరై మాట్లాడుతూ మహా జన నేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఉద్యమంలో 30 సంవత్సరాల సుదీర్ఘ పోరులో అమరులైన అమరవీరులకు వర్గీకరణను అంకితం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమరుల సాక్షిగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణలో సవరణ చేసి న్యాయ బద్ధంగా శాస్త్రీయంగా ఎబిసిడి లుగా నాలుగు కేటగిరీలు గా చేసి ఎస్సీ లలో ఉండే 59 ఉపకులాలకు వారి జనాభా తామాషా ప్రకారం ఎవరి వాటా వారికి కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు కందికట్ల విజయ్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శాతల రమేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ మాదిగ ఉద్యోగుల జిల్లా నాయకులు కోలి కొమురయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు గోలి సుధాకర్ మాదిగ ఎంఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా ధర్మయ్య మాదిగ ఎంఎస్పీ జిల్లా కార్యదర్శి తౌట రాజు మాదిగ వర్దపాక కుమార్ మాదిగ సినేపల్లి రమేష్ మాదిగ కందికట్ల శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మరిపట్ల అంజయ్య మాదిగ ఎంఎస్పీ మండల అధ్యక్షులు ముత్యాల మల్లేష్ మాదిగ అధికార ప్రతినిధి బిక్షపతి మాదిగ ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి శీనపల్లి రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు దాడ కరుణాకర్ మాదిగ యువసేన మండల అధికార ప్రతినిధి డాన్ మాదిగ రాజు మాదిగ తుమ్మల కుమార్ మాదిగ కుమారస్వామి మాదిగ బిర్రు సుదర్శన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

# డాక్టరేట్ అందుకున్న పూజ శ్రీ స్వామి శాంతానంద పురోహిత్ శక్తి పీఠం సేవలకు అంతర్జాతీయ గుర్తింపు





నారాయణపేట టౌన్01 మార్చి (వుదయం ప్రతినిధి) నారాయణపేట శక్తిపీఠం వ్యవస్థాపకులు పూజ శ్రీ స్వామి శాంతానంద పురోహిత్ డాక్టరేట్ ను అందుకున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో శనివారం జరిగిన కార్యక్రమంలో అమెరికన్ మేనేజ్మెంట్ యూనివర్సిటీ వారు ఈగౌరవ డాక్టరేట్ పట్టాను ప్రధానం చేశారు.శక్తి పీఠం స్వామీజీ చేసిన ఆధ్యాత్మిక ధార్మిక సామాజిక సేవల కు అంతర్జాతీయ గుర్తింపు లభించినట్లు అయ్యింది. ఈ సందర్భంగా శక్తి పీఠం స్వామీజీ మాట్లాడుతూ ఈ గౌరవం తనకు కాదని ఈ ప్రాంతానికి ప్రాంత వాసులందరికీ చెందినదని అభిప్రాయపడ్డారు. పట్టాను అందుకున్నందుకు గాను శక్తిపీఠం ట్రస్ట్ సభ్యులు వివిధ కమిటీ సభ్యులందరికీ ఈ సందర్భంగా శక్తిపీఠం స్వామీజీ అభినందనలు తెలిపారు. గౌరవ డాక్టరేట్ పట్టా అందుకునే సందర్భంలో ఢిల్లీలో జరిగిన ఈ కార్యక్రమంలో శక్తిపీఠం స్వామీజీతో పాటు ట్రస్టు సభ్యులు రుద్ర సముద్రం రాములు, నడిమింటి మురళీధర్, యాదగిరి నారాయణరెడ్డి, డాక్టర్ దేశాయి మదన్మోహన్ రెడ్డి లతోపాటు శక్తిపీఠం అన్నపూర్ణేశ్వరి దేవి నిత్యాన్నదాన సత్రం కమిటీ సభ్యులు దోమ సుధాకర్, నంది రాజశేఖర్లు ఉన్నారు.

# విజయవంతంగా ముగిసిన ఈ బాహా సే ఇండియా 2025 బగ్గీల ఫైనల్ పోటీలు




నర్సాపూర్ 23 ఫిబ్రవరి వుదయం : ఈ బాహా సే ఇండియా 2025 యొక్క నాల్గవ రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథి గా శ్రీ ప్రొఫెసర్ డాక్టర్ వి. బాలకిష్ట రెడ్డి, చైర్మన్, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి, హైదరాబాద్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ భారతదేశంలో మంచి యువ జనాభా ఉంది మరియు వారు ఎలక్ట్రిక్ ఆటోమోటివ్ %d% సెమీకండక్టర్ తయారీలో అవిష్కరణకు ఉన్నాయని యువ ప్రతిభకు భారతదేశంలో చాలా అవకాశాలు ఉన్నాయి అద్భుతమైన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలియపరిచారు ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఆచరణాత్మకంగా అందేలా చేయూతనిస్తాయని చెప్పారు.

గౌరవ అతిథి శ్రీ సుఖ్బల్ జైన్, డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ బాహ విప్లవాన్ని వివరించారు. గౌరవ అతిథి, మిస్టర్ సుఖ్బల్ జైన్ ప్రేక్షకులను ఉద్దేశించి మాట్లాడుతూ %ధీజా% మా అసోసియేషన్ ద్వారా తదుపరి తరం ఆవిష్కర్తలకు చేయూత నిస్తామని చెప్పారు

రవిచంద్రన్ రాజగోపాల్, వైస్ చైర్మన్, శ్రీవిష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ తమ కళాశాలల్లో ఇటువంటి పోటీలకు నాంది పలుకుతూ దక్షిణ భారత్ దేశంలో రెండో సారి నిర్వహించే అవకాశం మాకు దక్కినందుకు గర్వగా ఇటువంటివాటిని ఎల్లప్పుడు విద్యార్థులకు తరగతి గది అవతల పాట్యాంశాలను నేర్చుకోవడానికి వేదిక చేస్తామని చెప్పారు. బి వి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ టెక్నాలజీ లకు మరు పేరుగా ఇంజనీరింగ్ విద్యానందు ఎల్లపుడు ముందు ఉంటుందని చెప్పినారు.శ్రీ బాల్రాజ్ సుబ్రమణియం, ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్, బాహా సే ఇండియా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ బాహా ఎలా విద్యార్థులకు ఉపయోగపడుతున్నది చెప్పారు.శ్రీ రామనాథన్ %ా%, మేనేజింగ్ డైరెక్టర్, ఆటోమోటివ్ టెస్ట్ సిస్టమ్స్ వారు మాట్లాడుతూ టెక్నాలజీ అప్లికేషన్స్ గురించి చెప్పారు2007లో ప్రారంభమైనప్పటి నుండి, బాహా సే ఇండియా సింగిల్-సీటర్ ఈవెంట్ నుండి బహుళ-కేటగిరీకి పెరిగింది. ఈ బాహా సే ఇండియా యొక్క 10 అద్భుతమైన సంవత్సరాలు ఈ సంవత్సరం సాక్షిగా ప్రత్యేకమైనవి బాహా సే ఇండియా ఈవెంట్ చరిత్రలో జట్లు గరిష్ట భాగస్వామ్యం. థీమ్ "ఫ్యూజన్ 4 ఫ్యూచర్" సాంకేతికత, వైవిధ్యం, స్థిరత్వం మరియు కనెక్టివిటీ యొక్క ప్రధాన స్తంభాలపై నిలుస్తుంది. (ఇంజిన్), %వదీూజీూ% (ఎలక్ట్రిక్), మరియు ఈ బాజా (స్వయంప్రతిపత్తి). ఈ సీజన్ నిజంగా ఈ విలువలను ప్రతిబింబిస్తుంది, నాలుగు-రోజుల ఈవెంట్ ప్రదర్శనగా నిలిచింది.అన్ని జట్ల విద్యార్థులను, పూర్వ విద్యార్థుల కమిటీలను, సాంకేతిక బృందలను, న్యాయమూర్తులను కలసి ఈవెంట్ గురుంచి వాటి ప్రముఖతను ఉద్యోగ అవకాశాలు ప్రస్తుత ఆటోమోటివ్ ఈ ఎలక్ట్రికల్ వెహికల్స్ గురుంచి తన అనుభవాలను విద్యార్థులతో కలసి పంచుకొని అభినందనలు తెలిపారు. అనంతరం డైనమిక్ ఈవెంట్లను ప్రారంభించారు.85 జట్ల నమోదుతో ప్రారంభమైన ఈ బాహా సే ఇండియా 2025 యొక్క నాలుగు రోజుల ఉత్సాహభరితమైన, ఉత్తేజకరమైన ప్రయాణం చివరి రోజు ఆదివారంతో ముగిసింది. భారతదేశం యొక్క ఎలక్ట్రిక్ మొబిలిటీలో మరో మైలురాయిని గుర్తు చేస్తూ ఈరోజు ఉత్కంఠభరితమైన బగ్గీల పోటీలకు వేదికగా శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ కాలేజ్ అయినా బి వి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వేదికగా నిలిచిందిజట్లలో చాలా మంది ఎదురుచూస్తున్న ఎండ్యూరెన్స్ ఈవెంట్ ఈ రోజు యొక్క ముఖ్యాంశంగా, 51 బృందాలు సాంకేతిక తనిఖీని విజయవంతంగా క్లియర్ చేశాయి, వాటిలో 44 జట్లు మునుపటి కఠినమైన సవాళ్లను ఎదుర్కొని ఈవెంట్ యొక్క చివరి దశకు అర్హత సాధించాయి. పోటీలో 44 జట్లకు 4వ రోజున 4-గంటల ఎండ్యూరెన్స్ నిర్వహించారు. ద్రోణాచార్య అవార్డు అకాడమీ ఆఫ్ ఇంజనీరింగ్కు చెందిన భీమగౌడ్ పాటిల్, పూణేలోని కారు నంబర్ ఈ 47 దక్కినది.

# 3వ, రోజు కొనసాగిన ఈ బాహా కార్యక్రమం



నర్సాపూర్ ఫిబ్రవరి 22 వుదయం ప్రతినిధి : ఈ బాహా సే ఇండియా 2025 యొక్క మూడవ రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథి గా శ్రీ సి వి రామన్ "మారుతీ సుజుకీ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ మరియు బాహా సే ఇండియా ప్రెసిడెంట్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ అన్ని జట్ల విద్యార్థులను, పూర్వ విద్యార్థుల కమిటీలను, సాంకేతిక బృందలను, న్యాయమూర్తులను కలసి ఈవెంట్ గురుంచి వాటి ప్రముఖతను ఉద్యోగ అవకాశాలు ప్రస్తుత ఆటోమోటివ్ ఈ ఎలక్ట్రికల్ వెహికల్స్ గురుంచి తన అనుభవాలను విద్యార్థులతో కలసి పంచుకొని అభినందనలు తెలిపారు. అనంతరం డైనమిక్ ఈవెంట్లను ప్రారంభించారు.

మూడవ రోజు బగ్గీల తయారీ విధానం,డిజైన్ సిస్టం ఎలా కంప్యూటర్ ద్వారా డిజైన్ చేయబడినది గురించి, కంప్యూటర్ ఎయిడెడ్ ఇంజనీరింగ్(%జాజూ%) పరీక్షలు,, రెయిన్స్టామ్ పరీక్షలు, వర్షపు నీటిలో, నీటి గుంటలలో బగ్గీలను నడిపినప్పుడు సర్క్యూట్ సిస్టం, బ్యాటరీ సిస్టం దెబ్బతినకుండా సురక్షితంగా వుందా లేదా నీటి లో కూడా నడపగల శక్తి ఈ బగ్గీలకు వుందా లేదా అని పరీక్షలు నిర్వహించబడినాయి. అంతే కాకుండా స్థిరత్వం వైపు పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడానికి ప్రపంచం పచ్చటి ప్రత్యామ్నాయాల వైపు మళ్లుతున్నందున స్థిరత్వం మరియు ఇ-బగ్గీలు (ఎలక్ట్రిక్ బగ్గీలు) పరస్పరం అనుసంధానించబడటానికి కృషి మరియు విద్యార్థులచే వివిధ నూతన ఆధునిక తెలివైన ఆవిష్కరణల ప్రోత్సాహానికి కొలమానాలు మరియు పరీక్షలు పెట్టబడం ఇందులోని ముఖ్యా ఉద్దేశాలు.

అంతే కాకుండా చివరగా చివరగా డైనమిక్ ఈవెంట్లలో మోటార్స్పోర్ట్ పోటీలలో ప్రధాన భాగం,

ఈ బాహా పోటీలలో పాల్గొనే వారి విద్యార్థి బృందానికి అసాధారణమైన మార్గదర్శకత్వం ప్రదర్శించిన అధ్యాపక సలహాదారుకి ఈ బాహా సందర్భంలో ద్రోణాచార్య అవార్డు అందజేస్తారు. ఎలక్ట్రిక్ వాహనాల రూపకల్పన మరియు తయారీ రంగంలో విద్యార్థులలో ఆవిష్కరణ, జట్టుకృషి మరియు శ్రేష్ఠతను పెంపొందించడంలో ఫ్యాకల్టీ సలహాదారుల యొక్క ముఖ్యమైన పాత్రను ఈ అవార్డు గుర్తిస్తుంది. ద్రోణాచార్య మూల్యాంకనం అధ్యాపక సలహాదారుల కోసం సమూహ కమిటీ సభ్యులచే చర్చలు ప్రారంభమైనవి, ఇక్కడ ఏడు అధ్యాపకులను ఇంటర్వ్యూలకు షార్ట్ లిస్ట్ చేయబడ్డారు. బాహా సే ఇండియా లను ప్రతిబింబించే మహిళల మినీ ఎండ్యూరెన్స్ రేస్ రోజు. వైవిధ్యం పట్ల నిబద్ధత. ఫీల్డ్ లో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి, ఈ ప్రత్యేక రేసు ప్రదర్శించబడింది. జట్లలోని మహిళా డ్రైవర్లు తమ భద్రతా పరిశీలనను పూర్తి చేసి, వారి వాహనాలలో పోటీ పడుతున్నారు. ఈ రోజు ముగింపు, రెనాల్ట్ నిస్సాన్ టెక్నాలజీ సెంటర్ ఇండియా స్పాన్సర్ చేసిన ఈ కార్యక్రమం ముగిసింది. పోటీలలో విజేతగా నిలిచిన మహిళా డ్రైవర్ కి మహిళ ఉత్తమ డ్రైవర్ అవార్డు ఇవ్వబోతున్నారు.

# ఉపాధ్యాయ పట్టభద్రుల ఎన్నికల ఓటు శాతం పెరగడం పట్ల హర్షం వ్యక్తం



నల్గొండ మార్చి 01(వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రం లో జరిగిన ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికలలో అత్యధిక శాతం ఓటింగ్ నమోదు కావడం పట్ల ఓటు హక్కు వినియోగించుకున్న ఓటర్లకు సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మన్ డా. బొమ్మగ బోయిన కేశవులు ముదిరాజ్ కృతజ్ఞతలు తెలిపారు. శనివారం నల్గొండ లోని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం జరిగిన ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గాల్లో ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెరిగినందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో మా యొక్క విజ్ఞప్తిని మన్నించి ఎక్కువ ఓటింగ్ శాతం నమోదు అయ్యేలా ఓటు వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ని కోరిన వెంటనే అనుమతి ఇచ్చినందుకు సహాయ సహకారాలు అందించిన రిటర్నింగ్ ఆఫీసర్లకు, పోలీసు శాఖాధిపతులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంస్థ సెక్రెటరీ జనరల్ రిటైర్డ్ ఐపిఎస్ అధికారి డా.పి ధర్మరాజు కి తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కన్నెబోయిన ఉషారాణి మరియు కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

# మాదిగ అమరవీరులకు ఎమ్మార్పీఎస్ ఘన నివాళి.!

## - ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ



హనుమకొండ, మార్చి 01(వుదయం జిల్లా ప్రతినిధి) : పరకాల పట్టణ కేంద్రంలోని అమరధామంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సిలువేరు ప్రవీణ్ మాదిగ ఆధ్వర్యంలో ఏకుశంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ముఖ్య అతిథిగా విచ్చేసి మాదిగ అమరవీరులకునివాళి అర్పించారు. మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల ఉద్యమ ప్రస్థానంలో ఆగస్టు ఒకటిన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మాదిగలకు అనుకూలంగా ఇచ్చిన వెంటనే ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు ఈ ఘనత మాదిగ అమర వీరులకే అంకితం చేస్తున్నారని తెలిపారు. ప్రతి సంవత్సరం మార్చి ఒకటిన మాదిగ అమరవీరుల దినోత్సవంగా పరిగణిస్తా రాష్ట్రవ్యాప్తంగా గ్రామ గ్రామాన మాదిగ అమరవీరుల సంస్కరణ సభను జరపాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏక శంకర్ మాదిగ పిలుపునిచ్చారు ఈ యొక్క కార్యక్రమంలో పరకాల మండల ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు మరియు పెయింటర్స్ అసోసియేషన్ నాయకులు ఎండి రబ్బాని బుస మొగిలి మంద రవి వెల్దండ రాజు వక్కేలికుమార్ కోకిల రమేష్ మాదిగ అల్లూరి బాబు నర్సింగం రాంబాబు వెల్దండ కిషన్ బుస్సా భద్రయ్య బొచ్చు శేఖర్ నాగరాజు వర్షం సదానందం కోకిల సదానందం బొచ్చు నాగరాజు బబ్లు బొమ్మ కంటి మల్లేష్ మాదిగలు పాల్గొని మాదిగ అమరవీరులకు నివాళి అర్పించారు.

# మాదిగ అమరవీరుల త్యాగాలను వృధా కానివ్వం

## ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి మిడతపల్లి యాకయ్య మాదిగ



కొత్తగూడ మార్చి 01(వుదయం ప్రతినిధి ): ఏబిసిడి వర్గీకరణ పోరులో అసలు బాసిన మాదిగ అమరవీరుల త్యాగాలను వృధా కానివ్వబోమని ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి మిడతపల్లి యాకయ్య మాదిగ అన్నారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ పిలుపులో భాగంగా శనివారం మండలంలోని రాంపురం గ్రామంలో మాదిగ అమరవీరుల సంస్కరణ సభ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చింత అనిల్ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల సంస్కరణ సభ నిర్వహించారు. ఈ యొక్క సమావేశానికి మానుకోట ఎమ్మార్పి ఎస్,ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి మిడతపల్లి యాకయ్య మాదిగ హాజరై ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ పోరాటంలో అమరులైన మాదిగ అమరవీరులకు పూలమాలతో నివాళులర్పించి మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మూడు శతాబ్దాలకు పైగా రాజిలేని పోరాటాలు నిర్వహిస్తున్నామని ఈ పోరాట ప్రయాణంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకుల యొక్క హింస వల్ల కొంతమంది మాదిగ బిడ్డలు హత్యకు గురై అమరులైనారని అన్నారు. పాలకులు ఎస్సీల వర్గీకరణ మీద అనుసరించిన వైనపూరితమైన విధానాలను తిప్పికొట్టే యుద్ధములో విరోచితంగా పోరాడి మరికొంతమంది మాదిగ బిడ్డలు అమరులైనారని అమరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ జాతి కోసం తృణప్రాయంగా ప్రాణాలను అర్పించిన వారి స్ఫూర్తిని తలుచుకుంటూ వారి చరిత్రను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత మన మీద ఉన్నది వారి ప్రాణత్యాగాలే ఉద్యమాన్ని నిర్దిష్టంగా మనల్ని లక్ష్యం వైపు నడిపించాయని అన్నారు. కొంతమంది మన జాతిలో ఉండ బడే స్వార్థపరులు గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ మీద చెడుప్రచారం చేస్తున్నారని ప్రచారం చేసే వ్యక్తులు 30 సంవత్సరాల ఉద్యమ నేపథ్యంలో మంద కృష్ణ మాదిగతో ఏ ఒక్కరు నడవలేదని కాబట్టి మంద కృష్ణ మాదిగను విమర్శించే స్థాయి వారికి లేదన్నారు. ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ మందకృష్ణ మాదిగ తోటే సాధ్యమని ఈ వర్గీకరణ సాధించి మాదిగ అమరులకు అంకితం ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లాఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గుగ్గిళ్ళ వెంకన్న మాదిగ మచ్చ సూరయ్య మాదిగ గ్రామ కమిటీ అధ్యక్షులు మచ్చ రవి మాదిగ గ్రామ పెద్ద మాదిగ మచ్చ జంపయ్య మచ్చ భరత్ కిషోరూ మహిళా నాయకురాలు చింత సాంబలక్ష్మి,మచ్చ సాంబలక్ష్మి కల సూరమ్మ సుశీల స్వర్ణ పుష్ప సౌజన్య భవాని పాల్గొన్నారు.

# హన్మంత్ రెడ్డి పార్థీవదేహానికి నివాళులర్పించిన టి ఎస్ ఎస్ సి సి డి మాజీ చైర్మెన్ వై.నరోత్తం





సంగారెడ్డి జిల్లా (మార్చ్1) వుదయం దినపత్రిక జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్ కల్ మండలం కాకిజనవాడ గ్రామ సీనియర్ నాయకులు హన్మంత్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసి టి ఎస్ ఎస్ సి సి డి మాజీ చెర్మెన్ వై.నరోత్తం గారు ఈ రోజు గ్రామానికి వెళ్లి పార్టీవాదేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు,ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ వీరారెడ్డి, నాయకులు మల్లయ్య స్వామి, గార్లపల్లి శివరాజ్,జనార్దన్ రెడ్డి, సంగారెడ్డి,మల్లికార్జున్,తదితరులు ఉన్నారు

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

ఆలేరు, మార్చి01(వుదయం ప్రతినిధి): అడ్డగూడూరు మండలం చౌళ్ళరామారం ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు అధికారులుగా, ఉపాధ్యాయులుగా వారి వారి పాత్రలను పోషించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై ఒక్కరోజు పాఠాలు బోధించి అందరిని ఆకర్షించారు. వీరిని పాఠశాల గెజిటెడ్ ఎచ్ఎం పద్మ, ఉపాధ్యాయులు ఆంజనేయులు, రాములు, యాదగిరిరెడ్డి, శంకర్ రెడ్డి, స్వప్న, జ్యోత్స్న, తిలక్ లు అభినందించారు.

# నేటి నుండి యాదాద్రి బ్రహ్మోత్సవాలు

భువనగిరి, మార్చి01(వుదయం ప్రతినిధి): యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం నుండి 11 రోజుల పాటు అంగరంగ వైభవంగా ఆలయ అధికారులు నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా నేడు మొదటి రోజు స్వస్తివాచనముతో రక్ష బంధనం విశ్వక్ కేసన ఆరాధన, వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభించారు. ఆలయ ఈఓ భాస్కర్ రావు ఆధ్వర్యంలో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. మార్చి 2న అగ్ని ప్రతిష్ట, ధ్వజారోహణము, బేరి పూజ, దేవత ఆహ్వానం నిర్వహించనున్నారు.

# రంగారెడ్డి జిల్లాలో అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి

## రాష్ట్ర ఎస్.సి.,ఎస్.టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లా యంత్రాంగానికి సూచించారు.





రంగారెడ్డి జిల్లా మార్చి01(వుదయం ప్రతినిధి): శనివారం జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశమందిరంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, డిసిపిలు శ్రీనివాస్, సునీతల ఆధ్వర్యంలో రాష్ట్ర ఎస్.సి.,ఎస్.టి కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య జిల్లా ఆధ్వర్యంలో పోలీసు, రెవెన్యూ అధికారులు, ఎస్.సి.,ఎస్.టిఅభివృద్ధి, సంక్షేమ శాఖల అధికారులు, కుల సంఘాల నాయకులతో ల్యాండ్ మరియుఅట్రాసిటీ కేసులలో పురోగతి, ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలపైసమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్లో ఉన్న ఎస్.సి.,ఎస్.టిఅట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు. అన్ని రకాల పెండింగ్ కేసులను నెల రోజుల్లో పరిష్కరించాలన్నారు. ఎస్సీ, ఎస్టీలు,ఇతర అణగారిన వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేసే గ్రామాభివృద్ధి కమిటీలనుఎంతమాత్రం ఉపేక్షించబోమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కమిషన్ చైర్మన్ వెంకటయ్య కలెక్టర్, సీ.పీలకు సూచించారు. పోలీస్ స్టేషన్లలోఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం పక్కాగా అమలు జరిగేలా చూడాలని, ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరిగేలా రెవెన్యూ, పోలీసు అధికారులు, సిబ్బంది పనిచేయాలని సూచించారు. అధికారులు ఎస్.సి.,ఎస్.టి గురుకుల పాఠశాలలను వసతిగృహాలను తరచు తనిఖీలు చేయాలని విద్యార్థులకు నాణ్యమైన భోజనం మెరుగైనవిద్యను అందించేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎస్.సి.,ఎస్.టిలకు వేధింపులకు గురిచేసే అధికారులపై కఠిన చర్యలు కమిషన్తరపున తీసుకున్నట్టు తెలిపారు. ఎక్కడైనా ఎస్సీ, ఎస్టీలకు సమస్యలు ఎదురైతేఅక్కడికి కమిషన్ వెళ్లి వారి సమస్యలు పరిష్కరించేలా చర్యలుతీసుకుంటున్నట్లు తెలిపారు. ఎస్.సి.,ఎస్.టిలకు సంబంధించిన అన్ని రకాల కేసులను మార్చి నెలాఖరులోగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ప్రతి నెల రోజులకు ఒకసారి ఎస్.సి.,ఎస్.టి సమస్యలపై అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్, ఎస్పీలకు, ఎస్సీ కమిషన్చైర్మన్ సూచించారు. జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ భూమి సమస్యలపై ఆర్డీవోలతో ఎంక్వయిరీ చేయించి ఎస్.సి.,ఎస్.టి లకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎస్.సి.,ఎస్.టిల సంక్షేమం కోసం జిల్లాలో చేపట్టిన కార్యక్రమాలు వసతి గృహాల సమస్యల కోసం పరిష్కారం కోసం చేపట్టిన కార్యక్రమాలను జిల్లా కలెక్టర్, ఎస్.సి.,ఎస్.టి కమిషన్ చైర్మన్ కు వివరించారు. జిల్లాలో ఉన్న సమస్యలు 31 మార్చి లోగా పూర్తి చేస్తామని తెలిపారు.

ఈ సమీక్షలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, లక్ష్మీనారాయణ, రేణిగుంట ప్రవీణ్, నీలాదేవి, జిల్లా శంకర్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రామరావ్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి రామావేశ్వరి దేవి, జిల్లా అధికారులు, ఆర్డీఓలు, తహసిల్దారులు, మున్సిపల్ కమిషనర్లు, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ లో ఆల్ ఇండియా మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు





సంగారెడ్డి జిల్లా ( మార్చ్ 1) వుదయం దినపత్రిక జహీరాబాద్ ఆల్ ఇండియా మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ 67వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జహీరాబాద్ లో మజ్లిస్ పార్టీ జహీరాబాద్ అధ్యక్షులు మొహమ్మద్ అత్తర్ అహ్మద్ అధ్యక్షతన జహీరాబాద్ లో గెస్ట్ హౌస్ ముందు జాతీయ రహదారి పక్కన పార్టీ జెండాను జహీరాబాద్ అధ్యక్షులు మొహమ్మద్ అత్తర్ అహ్మద్ ఎగురవేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావించిన అబ్దుల్ వాహెద్ ఒవైసీ ఆయన చాలా గొప్పవాడు కష్ట పడి పార్టీ స్థాపించి పేద ప్రజల గొంతుగా నిలిచారు ఆయన మరనించిన తరువాత సుల్తాన్ సలాఉద్దీన్ ఒవైసీ పార్టీ అధ్యక్షులు అయ్యారు ఆయన పేద ప్రజల మధ్య ఉండి వాళ్ళ కష్టాలు తీర్చారు ఒక సారి కార్పొరేటర్ గా గెలిచారు తరువాత 5 సార్లు శాసనసభ్యుడిగా మరియు 6 సార్లు పార్లమెంట్ సభ్యులుగా గెలిచారు ఆయనకు ముగ్గురు కొడుకులు పెద్దాయన అసద్ ఉద్దీన్ ఒవైసీ రెండో కొడుకు అక్బర్ ఉద్దీన్ ఒవైసీ మూడో కొడుకు బుర్హాన్ ఉద్దీన్ ఒవైసీ ఉమ్మడి రాష్ట్రంలో ఆయన పార్లమెంట్ సభ్యులుగా ఉన్నప్పుడు అసద్ ఉద్దీన్ ఒవైసీ కి 2 రెండు సార్లు శాసనసభ్యులు గా గెలిపించుకున్నారు ఆయన జీవితంలోనే అసద్ ఉద్దీన్ ఒవైసీ కి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేపించి గెలిపించుకున్నారు ప్రస్తుతం ఆయన 5 సారి పార్లమెంట్ సభ్యులుగా ఉన్నారు రెండో కొడుకు అక్బర్ ఉద్దీన్ ఒవైసీ కి శాసనసభ్యులు గా గెలిపించుకున్నారు ఉమ్మడి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ నుండి ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో పార్టీ ఫ్లోర్ లీడర్ గా ఉన్నారు ప్రస్తుతం ఆయన 6 సారి శాసనసభ్యులు గా ఉన్నారు మూడో కొడుకు బుర్హాన్ ఉద్దీన్ ఒవైసీ ప్రస్తుతం ఏతెమాద్ ఉర్దూ పత్రిక నడుపుతున్నారు అసద్ ఉద్దీన్ ఒవైసీ అధ్యక్షులు అయ్యాకా అన్ని కులాల వారికి కలుపుకొని నడుస్తున్నరు భారత దేశం లో బాబా సాహెబ్ అంబేద్కర్ నిర్మించిన రాజ్యాంగాన్ని రక్షకుడిగా పని చేస్తున్నారు వివిధ రాష్ట్రాల్లో మజ్లిస్ పార్టీ కౌన్సిలర్లు, కార్పోరేటర్లు, శాసనసభ్యులు గెలిపించుకొని మజ్లిస్ పార్టీ కి దేశం అంతటా బలపరిచారు ముస్లిమ్ సమస్యలే కాకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ సమస్యల పైన పార్లమెంట్ లో పోరాడుతున్నారు అత్తర్ అహ్మద్ మాట్లాడుతూ మజ్లిస్ పార్టీ అందరి కోసం పోరాడుతున్నదని మరియు మజ్లిస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొహియుద్దీన్ ఘౌరి మాజీ వైస్ చైర్మన్ అజ్మత్ పాషా ప్రధాన కార్యదర్శి షేక్ రఫీ సంయుక్త కార్యదర్శులు ఆమెర్ బిన్ అబ్దుల్లా, షేక్ ఇలియాజ్ వివిధ వార్డుల అధ్యక్షులు సయ్యద్ మోహ్సిన్, షేక్ సద్దం, అబ్దుల్ రహీమ్, షఫి,ముజీబ్, సయ్యద్ రాషెద్, సయ్యద్ హసేన్, అయ్యూబ్ పార్టీ నాయకులు మోహమ్మద్ షఫీ, మొహమ్మద్ షరీఫ్, ఖాసిం అలి, అలీమ్, అబ్దల్ నబి, షేక్ కరీమ్, ఇనాయత్ పటేల్, సమీర్, రిజ్వాన్, వలీ, అజిముద్దీన్, జుబైర్, ముదస్సిర్, అబ్బాస్, అబూ బకర్, షేక్ రఫీ, అహ్మద్ ఖాన్, సాకిబ్ మరియు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కు పోటీలో ఉన్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలు సహకరించాలి

## జిల్లా కలెక్టర్, వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎం ఎల్ సి ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి



నల్గొండ మార్చి 01(వుదయం ప్రతినిధి): వరంగల్- ఖమ్మం -నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు సవ్యంగా నిర్వహించేందుకు పోటీలో ఉన్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ,వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎం ఎల్ సి ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి కోరారు. శనివారం ఆమె ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీలో ఉన్న అభ్యర్థులతో తన చాంబర్లో సమావేశమై కౌంటింగ్ ప్రక్రియ, ఓట్ల లెక్కింపు విధానం, తదితర అంశాలపై తెలియజేశారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా ఏర్పాటు చేయనున్న టేబుళ్లు, చెల్లుబాటు అయ్యే ఓట్లు, కానీ ఓట్ల గుర్తింపు, తదితర అంశాలపై క్షుణ్ణంగా తెలియజేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల సాధారణ పరిశీలకుల సమక్షంలో ఓట్ల లెక్కింపును నిర్వహించడం జరుగుతుందని, ఓట్ల లెక్కింపు కార్యక్రమం సజావుగా జరిగేందుకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్, వరంగల్ -ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఏ ఆర్ ఓ జె. శ్రీనివాస్,అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చట్ట విరుద్ధం

ఆసిఫాబాద్, మార్చి01(వుదయం ప్రతినిధి): బాల్య వివాహాలు చట్ట విరుద్ధమని కమ్యూనిటీ మొబైలైజర్ అనురాధ అన్నారు. శనివారం ముధోల్లోని కస్తూర్బా పాఠశాలలో విజన్ సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. 18 ఏళ్లు నిండిన అమ్మాయికి, 21 ఏళ్లు ఉన్న అబ్బాయికి వివాహం చేయాలని, చిన్న వయసులో వివాహం చేయడం వల్ల అమ్మాయిలకు ఆరోగ్య సమస్యలు ఏర్పడుతాయని పుట్టే పిల్లలకు పౌష్టికాహార లోపంతో ఉంటారని తెలిపారు.

బాల్యవివహాలు చేస్తే 1098కు సమాచారం ఇవ్వాలని అన్నారు.

# ఇంటి పనులు చేస్తూ టైలరింగ్ నేర్చుకోవడం చాలా గొప్ప విషయం

## మహిళలు చదువుకుంటే అన్ని రంగాలలో లక్ష్యం సాధించొచ్చు

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

## జిల్లా కేంద్రంలోని దుర్గాబాయి మహిళా శిశువికాస కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ



నల్గొండ మార్చి 01(వుదయం ప్రతినిధి): మహిళలు చదువుకుంటే ఏదైనా సాధిస్తారని అన్ని రంగాలలో లక్ష్యం సాధించవచ్చు అని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. పురుషులతో సమానంగా మహిళలు చదువుకోవాలని, ఐకమత్యంగా ఉండాలని ఆమె అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా కేంద్రంలోని దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ టైలరింగ్ లో శిక్షణ పొందుతున్న మహిళలతో మాట్లాడారు. ఇంటి పనులు చేస్తూ టైలరింగ్ నేర్చుకోవడం చాలా గొప్ప విషయమని అన్నారు. కుటుంబంలో మహిళలు బాగా చదువుకుంటే కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని, వయసుతో చదువుకు సంబంధం లేదని, పెద్ద పెద్ద కంపెనీలు నిర్వహించేవారు సైతం 50 సంవత్సరాల తర్వాత చదువుకొని కంపెనీలను ప్రారంభించి సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్నవారు చాలా మంది ఉన్నారని, అలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని పైకి ఎదగాలని చెప్పారు. ఇది చదువుద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. ఇందుకు పుస్తకాలను బాగా చదవాలని, తాను సైతం తెలంగాణ ఉద్యమంపై అవగాహన కోసం అనేక పుస్తకాలు చదివానని తెలిపారు. కాగా దుర్గాభాయి మహిళా శిశు వికాస కేంద్రంలో మహిళలు కుట్టు మిషన్లు నేర్చుకునేందుకుగాను మిషన్లు లేవని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, 30 మందికి కుట్టు మిషన్లు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటానని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి, తదితరులుఉన్నారు.





# జుజల్పూర్ శివారులోని సయ్యద్ గట్టు మౌలాలి గంధాల ఉత్సవాలు

నారాయణఖేడ్, మార్చి01(వుదయం ప్రతినిధి): నారాయణఖేడ్ మండలం జుజాల్పూర్ గ్రామంలో శనివారం నుండి ఆదివారం వరకు ఉర్సు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు నిసర్ అహ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాత్రి గంధాలు మరియు ఖవ్వాలి కార్యక్రమం జరుగుతుందని అలాగే రేపు ఆదివారం జల్సా మరియు అన్నదాన కార్యక్రమము నిర్వహిస్తామన్నారు.

# విద్యార్థులు చదువుపై శ్రద్ధ చూపించాలి

ఆందోల్, మార్చి01(వుదయం ప్రతినిధి): నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని నాగూర్ కె ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు బడికి వచ్చి చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఆలూరే మహానంద అన్నారు. శనివారం నాగూర్ బి, నాగుర్ కే లోని ప్రాథమిక పాఠశాలలను ఆమె సందర్శించారు. శుభ్రత పట్ల విద్యార్థులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు ఎలాంటి భోజనం అందిస్తున్నారో వంట మనిషిని అడిగి తెలుసుకున్నారు.

# బాలికల రెసిడెన్షియల్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఆశయాలు కలిగిన వారిని ఆదర్శంగా తీసుకొని ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యసాధనకు కృషి చేయాలి**
**సమాజంలో ఉన్నతమైన స్థానంలో ఉన్న వారిని ఆదర్శంగా తీసుకుని కష్టపడి చదివి సమాజానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి**
**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



నల్గొండ మార్చి 01(వుదయం ప్రతినిధి): సమాజంలో ఉన్నతమైన స్థానంలో ఉన్న వారిని ఆదర్శంగా తీసుకుని కష్టపడి చదివి సమాజానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి విద్యార్థులకు సూచించారు. శనివారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న అల్పసంఖ్యాక వర్గాల బాలికల రెసిడెన్షియల్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదవ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థినులతో ముఖాముఖి మాట్లాడి వారి విషయ పరిజ్ఞానాన్ని పరీక్షించారు. డిస్కోర్స్ అంటే ఏంటి?అని ప్రశ్నించారు. ఇది గ్రామర్ లో ఒక భాగమని, డిస్కస్ అనే పదం ద్వారా డిస్కోర్స్ అనేది వచ్చిందని, అంశాల పై చర్చను డిస్కోర్స్ అంటారని తెలిపారు. విద్యార్థినులు మంచి పరిజ్ఞానాన్ని సంపాదించేందుకు పుస్తకాలను ,వార్తా పత్రికలను బాగా చదవాలని, ప్రత్యేకించి సంపాదకీయాలను చదవాలని ఆమె సూచించారు. అలాగే రోమిల్లా థాపర్, ఇందిరాగాంధీ వంటి మంచి ఉన్నతమైన వ్యక్తులు, ఆశయాలు కలిగిన వారిని ఆదర్శంగా తీసుకొని ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యసాధనకు కృషి చేయాలని అన్నారు. బాగా చదవడం ద్వారా తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని ,కుటుంబానికి చేయూతగా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా ఆమె



జర్నలిజం, క్రోమోజోమ్స్, తదితర అంశాల పై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. అనంతరం కళాశాల వంటగదిని, డైనింగ్, పరిసరాలను పరిశీలించి వంటగది ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, అపరిశుభ్రత కారణంగా ఏ ఒక్క విద్యార్థిని ఆసుపత్రి పాలు కాకుండా చూడాలని, బర్డ్ ఫ్లూ కారణంగా చికెన్ వాడవద్దని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. కాగా హాస్టల్ కు గ్యాస్ స్టవ్ లు కావాలని ప్రిన్సిపాల్ కోరగా అందుకు జిల్లా కలెక్టర్ అంగీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ షాహిన్ షేక్, ఉపాధ్యాయినిలు తదితరులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధిలో యువతదే కీలకపాత్ర: సీఐ మధు



మధిర మార్చి 1 (వుదయం ప్రతినిధి) మధిర పట్టణంలోని తేళ్ళ వసంతయ్య మెమోరియల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం ఉదయం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ముఖ్యఅతిథిగా మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ మధు హాజరై పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు చక్కగా వ్రాసి నూరు శాతం ఫలితాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిఐ మధు మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో మొదటి మెట్టైన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు విజయవంతంగా పూర్తి చేసన్తూ ముందుకు సాగుతూ, భావి భారత పౌరులుగా తమ బాధ్యతలు గుర్తెరిగి దేశాభివృద్ధిలో కీలకపాత్ర వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షులు పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి మాధవరపు నాగేశ్వరరావు గ్రామ పెద్దలు పుల్లఖండం చంద్రశేఖర్, మధిర సాంస్కృతిక కార్యక్రమాల రథసారథి బాబ్లా,సిపిఎస్ ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, మాటూరు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీహరి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కృష్ణవేణి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ కేంద్రం సందర్శించిన కలెక్టర్

కరీంనగర్,మార్చి01(వుదయం ప్రతినిధి) కరీంనగర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో గల ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శనివారం సందర్శించారు.కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లను పర్యవేక్షించారు. కౌంటింగ్ కోసం ప్రత్యేకంగా తయారు చేయించిన పిజియన్ బాక్స్ లను, సి సి కెమెరాలని పరిశీలించారు ఈ సందర్బంగా మాట్లాడుతూ ఈనెల 3 నుండి జరగబోయే కౌంటింగ్ కోసం మైక్రో అబ్జర్వర్లు, సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గ్రాడ్యుయేట్ ఓట్ల కోసం మొత్తం 21 టేబుళ్లు, టీచర్స్ 14 టేబుల్లు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి టేబుల్ వద్ద మైక్రో అబ్జర్వర్, సూపర్వైజర్, ఇద్దరు కౌంటింగ్ అసిస్టెంట్లు విధులు తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియకు సుదీర్ఘ సమయం పట్టే అవకాశం ఉన్నందున కౌంటింగ్ సిబ్బంది 3 షిఫ్ట్ లలో విధులు నిర్వహిస్తారని వెల్లడించారు. ఈ సందర్శనలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయి, లక్ష్మీ కిరణ్, ఆర్డీఓ మహేశ్వర్ పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.

ఖానాపురం మార్చి 1 వుదయం ప్రతినిధి. బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ఇటీవలే మృతి చెందిగా మృతుల కుటుంబ సభ్యులను శనివారం ఉదయం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని మాజీ మండల రైతుబంధు కన్వీనర్ కుంచారపు వెంకట్ రెడ్డి తండ్రి కుంచారపు రామ్ నర్సింహారెడ్డ, అలాగే బిఆర్ఎస్ పార్టీ నాయకుడు వేములపల్లి (కోళ్లఫారం) వెంకటేశ్వర్ రావు,బుధరావుపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త పులిగిల్లా యాదగిరి నానమ్మ పులిగిళ్ళ లచమ్మా ఇటీవలె



మృతిచెందగా మృతుల కుటుంబ సభ్యులను నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, సొసైటీ డైరెక్టర్ వేములపల్లి సునీత, మాజీ సర్పంచులు కాసా ప్రవీణ్ కుమార్, భాషబోయిన ఐలయ్య, మాజీ మండల కోఆప్షన్ సభ్యుడు ఎస్కే మస్తాన్, గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక అశోక్ గౌడ్, ఎస్ కే యాకూబ్ పాషా, నాయకులు వల్లెపు శ్రీను, బొప్పిడి పూర్ణచందర్ రావు, రెడ్డి నాగార్జునరెడ్డి, పసునూరి నరసయ్య, కోడి సోమలింగం తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని రక్షించండి.

**మార్చి - 23న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జయప్రదం చేయండి.**
**ఈసంపల్లి బాబు.**
**ఎస్ఎఫ్ఐ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు.**





మార్చి 1 భూపాలపల్లి వుదయం ప్రతినిధి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ ఎఫ్ ఐ ఏర్పడ్డ నుండి నేటి వరకు ఉమ్మడి వరంగల్ జిల్లా లో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐవిద్యార్థి ఉద్యమంలో పని చేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సన్నాహక సమావేశం ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు బొడ్డు స్మరన్ అధ్యక్షతన జరిగింది సమావేశం కి ముఖ్య అతిథిగా ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షులు ఈ సంపల్లి బాబు హాజరు మాట్లాడుతూ ఈ దేశం లో రాజ్యాంగాన్ని రక్షించాలి.అని వారు దేశం రోజు రోజు రజంగ్యం కి తూట్లు పొడుస్తున్నారు అని అన్నారు దేశం కి రక్షణ కవచంగా ఉన్న రాజాగ్యము ప్రమాదం లో ఉంది విద్యార్థులు యువకులు రాజాగ్యం కాపాడుకోవల్సిన అవసరం అందరి పై ఉంది అన్నారు, మార్చి - 23 తేదిన కాళోజీకళ శాస్రం లో ఉమ్మడి వరంగల్ జిల్లా 1970 నుండి నేటి వరకు ఎస్ ఎఫ్ ఐ లో పని చేసిన పర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జయప్రదం చేయాలని వారు సూచించారుఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు మాజీ నాయకు శ్రీకాంత్, అరవింద్ , పడియా భాస్కర్. రామ్ చరణ్.రాజు. ప్రశాంత్.సందీప్.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి పిల్లలకి స్ఫూర్తి కార్యక్రమం.

**ప్రధానోపాధ్యాయుడు పోడం కాంతారావు.**
**ముఖ్యఅతిథిగా ఎంపీఓ టి రామ్మోహన్.**



నర్సంపేట వుదయం ప్రతినిధి మార్చి 1.గౌరవ జిల్లా కలెక్టర్ వరంగల్ గారి ఆదేశానుసారంగా ఈ రోజునర్సంపేట పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల నందు ప్రధానోపాధ్యాయులు పోడెం కాంతారావు అధ్యక్షతన స్ఫూర్తి కార్యక్రమము లో బాగంగా రాబోయే పదవ తరగతి వార్షిక పరీక్షలకు ఎలాంటి ఆందోళనలు, ఒత్తిడి చెందకుండా మంచి వాతావరణం లో రాయాలని అందరూ ప్రత్యేక శ్రద్ధతో మంచి మార్కులు సాధించి తల్లి తండ్రులకు, పాఠశాలకు, సమాజానికి, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుక రావాలని ప్రత్యేక అధికారిగా హాజరైన టి. రామ్మోహన్ ఎంపీఓ నర్సంపేట విద్యార్థులకు సూచించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యశిస్తున్న విద్యార్థులందరు ఉత్తిర్ణులు కావాలనే సదుద్దేశంతో మన జిల్లా కలెక్టర్ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని ప్రత్యేక అధికారిగా హాజరైన రామ్మోహన్ తెలియజేసారు. ఈ కార్యక్రమానికి పదవ తరగతి ఉపాధ్యాయులు రాజేష్, మరియు శ్రీమతి. వాణి, రవి, జీవన నైపుణ్యాలు గురించి శ్రీమతి నిర్మల, పరీక్ష అంశాల గురించి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ సిద్ధబోయిన లక్ష్మన్న ఆశయాలను కొనసాగిద్దాం

**బూర్కా వెంకటయ్య**
**సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు**



గంగారం మార్చి 01(వుదయం ప్రతినిధి ):సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గంగారం గ్రామ సీనియర్ నాయకులు కామ్రేడ్ సిద్ధబోయిన లక్ష్మన్న సంతాప సభను ఇడంపాక శ్రీశైలం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడ సబ్ డివిజన్ కార్యదర్శి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. సంతాప సభ ప్రారంభంకు ముందు సిద్ధబోయిన లక్ష్మన్నకు రెండు నిమిషాలు మౌనం పాటించి విప్లవ జోహార్లు అర్పించడం జరిగింది.

ఈ యొక్క సంతాప సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కామ్రేడ్ బుర్కా వెంకటయ్య మాట్లాడుతూ కామ్రేడ్ సిద్ధబోయిన లక్ష్మన్న తను చిన్న వయసు నుంచే విప్లవోద్యమంలో ఏజెన్సీ ప్రాంతమైన గంగారం ఏరియా లో క్రియాశీలకంగా పనిచేసీ ఏజెన్సీ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి పార్టీ నిర్వహించిన ప్రజా ఉద్యమాలలో పాల్గొని ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపాడని వారు అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో పోడు భూముల సమస్య, తునికాకు కూలి రేట్ల పెంపుకై, మేకల పుల్లర, వడ్డీ నాగులకు వ్యతిరేకంగా పోరాడి అనేకమైన నిర్బంధాలను ఎదుర్కొని తను చివరి శ్వాస వరకు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ వైపు నిలిచి అమరత్వం చెందాడని వారు అన్నారు.

నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ఏజెన్సీ ఆదివాసి గిరిజన ప్రాంతాల్లో విప్లవ పోరాటాల ద్వారా సాధించుకున్న గిరిజన చట్టాలను నీరుగారుస్తూ తీరని నష్టం చేస్తున్నారని వారు అన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో పాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలతోపాటు ప్రజాస్వామిక హక్కులను పరిరక్షించే విధంగా తగు చర్యలు చేపట్టి ఆరు గ్యారెంటీల అమలుకు నోచుకోవాలని వారు అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బూర్జువ పాలకవర్గ పార్టీలపై కామ్రేడ్ సిద్ధబోయిన లక్ష్మన్న త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకొని తన ఆశయ సాధనకై ప్రజలంతా తుదికంట పోరాడాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

ఈ యొక్క సంతాప సభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు ముల్కూరు జగ్గన్న, పూనం ప్రభాకర్ లు పాల్గొని ప్రసంగించారు. ఈ యొక్క సంతాప సభ కార్యక్రమంలో సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు కార్యకర్తలు వజ్జ సమ్మక్క, పి ఓ డబ్ల్యు జిల్లా సహాయ కార్యదర్శి గంగారం మాజీ ఎంపిటిసి, ఈసం జగ్గారావు, జెజ్జరిఎర్ర వెంకటయ్య, జయక్క, సిద్ధబోయిన సమ్మయ్య, సిద్దబోయిన శ్రీను, నెంబర్ సమ్మయ్య, మొల్కం పోతక్క, ఎదలపల్లి భద్రయ్య, జెజ్జరి భూమయ్య పటేల్, తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో అమరవీరుల సంస్మరణ



సత్తుపల్లి మార్చ్ 1 (వుదయం ప్రతినిధి)ఎస్సీ వర్గీకరణ పోరాటంలో ప్రాణ త్యాగం చేసిన అమర వీరులను స్మరించుకుంటూ

శనివారం మాదిగ అమర వీరుల సంస్మరణ సభ ను సత్తుపల్లి పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ఘనంగా నిర్వహించారు.

వర్గీకరణ పోరులో తమ ప్రాణాలను లెక్క చేయకుండా మాదిగ జాతి భవిష్యత్ గురించి ప్రాణత్యాగం చేసిన మాదిగ అమర వీరులకు పూలుతో ఘనంగా నివాళులర్పించారు .రానున్న రోజుల్లో పద్మ మంద కృష్ణ మాదిగ పిలుపు జరిగే ప్రతి కార్యక్రమంను అందరం కలిసి కట్టుగా పని చేసి విజయవంతం చేయాలని మండల ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. ఎస్సీ వర్గీకరణ అమలులో భాగంగా మాదిగ మరియు ఇతర కులాల

వారి వారి జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని,మాదిగల జనాభా ప్రకారం 11% రిజర్వేషన్లు అమలు చేయాలని సత్తుపల్లి మండల ఎం ఆర్ పి ఎస్ నాయకులు,కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ సత్తుపల్లి మండల ఇంచార్జ్. గొల్లమందల ముత్తరావు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు, నల్లంటి అశోక్,ఉపాధ్యక్షుడు, రమేష్, ఎం ఈ ఎఫ్ నాయకులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు నల్లంటి నర్సయ్య ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు,తడికమల్ల దాసు, గోళ్ళముడి శ్రీనివాసరావు,సత్తుపల్లి మాజీ కౌన్సిలర్లు,అద్దంకి అనిల్,నడ్డి ఆనందరావు సాధు జానకిరావ్, సాధు అశోక్, గోళ్లముడి. మారేశ్వరావు,పరగడుపు. లక్ష్మణ్,గంధం. కిషోర్,సింగపోగు రాంబాబు,తడికమళ్ళ. ప్రసాద్ పాల్గొన్నారు.

## రైతాంగ సమస్యలపై రాజీలేని పోరాటాలు

నకిరేకల్, మార్చి01(వుదయం ప్రతినిధి): చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో శనివారం రైతు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంను రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొంతల చంద్రారెడ్డి ప్రారంభం చేసి రైతాంగ సమస్యల పై రాజీలేని పోరాటాలు చేస్తున్న తెలంగాణ రైతు సంఘంలో రైతులు సభ్యులుగా చేరాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో పాలక ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.

## వీధి రోడ్డు వేయించిన కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్

మిర్యాలగూడ, మార్చి01(వుదయం ప్రతినిధి): మిర్యాలగూడ పట్టణం ప్రకాష్ నగర్ 8వ వార్డు కాలువ కట్ట అవతలి పక్కన ప్రధాన వీధి రోడ్డు పూర్తిగా దెబ్బ తినడంతో అక్కడ ఉన్న స్థానికులకు రాకపోకలు ఇబ్బంది పడుతున్నాయని ఈ సమస్యను 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆంగోతు చక్రీ నాయక్ దృష్టికి తీసుకురాగానే వెంటనే స్పందించి శనివారం ఉదయం అక్కడ ఉన్న సమస్యను పరిష్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చక్రి యువసేన సభ్యులు, బీఎల్ఆర్ బ్రదర్స్, తదితరులు పాల్గొన్నారు.

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు న్యూస్ కవరేజ్ చేయడానికి అక్రిడేషన్ లేని దినపత్రికల విలేకరులకు అనుమతి లేదని ఏ పీ ఆర్ ఓ పేర్కొన్నారు**

## అక్రిడేషన్ లేని విలేకరులకు సీ ఎం మీటింగ్ కు న్యూస్ కవరేజ్ చేయడానికి అనుమతి లేదన్నారు.

వనపర్తి జిల్లా న్యూస్ మార్చి 1 ( వుదయం ప్రతినిధి): వనపర్తి జిల్లా కేంద్రంలో ఆదివారం నాడు రాజావారి పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు న్యూస్ కవరేజ్ చేయడానికి అక్రిడేషన్ లేని దినపత్రికల విలేకరులకు అనుమతి లేదని ఏ పీ ఆర్ ఓ పేర్కొన్నారు .ఈ సందర్భంగా నేటి ధాత్రి దినపత్రిక విలేకరి వనపర్తి జిల్లా ఏ పీ ఆర్ ఓ సెల్ నెంబర్ 8897758682 సంప్రదించగా అందుబాటులోకి రాలేదు .గతంలో బీ ఆర్ ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు మాజీ ముఖ్యమంత్రి కే సీ ఆ ర్ పాలిటెక్నిక్ కళాశాల మైదానం బహిరంగ సభ లో పాల్గొన్నారు .అప్పట్లో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అక్రిడేషన్ ఉన్న విలేకరులకు అక్రిడేషన్ లేని విలేకరులకు న్యూస్ కవరేజ్ చేయడానికి పాసులు ఇప్పించారు .రాజకీయం ఉద్యోగం శాశ్వతం కాదని వనపర్తి ప్రజలు అంటున్నారు . ఏది ఏమైనప్పటికీ వనపర్తి లో విలేకరులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభ న్యూస్ కవరేజ్ చేయడానికి విలేకరులను అనుమతించకపోవడంపై వనపర్తి లో మేధావులు అనుభవజ్ఞులు ప్రజలు అనేక రకాలుగా చర్చించుకుంటున్నట్లు తెలిసింది.

## ప్రభుత్వ శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలి

ముషీరాబాద్, మార్చి01(వుదయం ప్రతినిధి): పవిత్ర రంజాన్ మాసంలో మసీదుల వద్ద ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ప్రభుత్వ శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ సూచించారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే ముఠా గోపాల్ జలమండలి, జిహెచ్ఎంసి, విద్యుత్ శాఖ, ముషీరాబాద్ పోలీసులు, చిక్కడపల్లి ట్రాఫిక్ పోలీసులతో కలిసి ఎమ్మెల్యే బోలక్పూర్ డివిజన్లో ప్రసిద్ధిగాంచిన బడి మజీద్, బిలాల్ మసీద్ తదితర వాటిని సందర్శించి మసీదు పెద్దలతో మాట్లాడి తెలుసుకున్నారు.

## మహిళా దినోత్సవంపై మంత్రి సీతక్క సమీక్ష

నాంపల్లి, మార్చి01(వుదయం ప్రతినిధి): అంతర్జాతీయ మహిళా దినోత్సవ నిర్వహణపై మంత్రి సీతక్క శనివారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద, కార్పొరేషన్ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణి, పంచాయతీరాజ్ కార్యదర్శి లోకేష్ కుమార్, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్ పాల్గొన్నారు. ఇతర రాష్ట్రాల మహిళా సంక్షేమ విధానాల అధ్యయనం కోసం కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

# ఆర్థిక సహాయం అందజేత



శాయంపేట,01 (వుదయం ప్రతినిధి) శాయంపేటమండలంలోని హుస్సేన్ పల్లి గ్రామానికి చెందిన భూతాల వీరన్న ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించారు. ఆరే సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి 5, వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని శనివారం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గుజ్జుల రాజు మాట్లాడుతూ గ్రామంలో ఆరే సంక్షేమ సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. వివిధ కారణాలతో మరణించిన కుటుంబ సభ్యులను ఆదుకోవడానికి ముందుకు వస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే మరణించిన కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు.

కార్యక్రమంలో గుండెకారి రాజేందర్, గుజ్జుల రవీందర్, మారు జోడి నిరంజన్, తుమ్మరపల్లి గోపాల్ రావు, భాస్కర్, భూతాల రాజు, లడే శ్రీనివాస్, కుడుతాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు పిల్లల -జనరల్ హాస్పిటల్ ప్రారంభం



కొత్తగూడ మార్చి 01(వుదయం ప్రతినిధి ): మారుమూల ఏజెన్సీ ప్రాంతం అయిన కొత్తగూడ మండలం లో రాంపూరం గ్రామానికి చెందిన ఈక లక్ష్మయ్య-లక్ష్మి ల కుమారుడు ఈక మహేష్ చిన్నప్పటినుండి ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఆదివాసీ గిరిజన బడుగు బలహీన వర్గాల ప్రజల కష్టాలు చూస్తూ కష్ట పడి చదివి ఎంబి బి ఎస్ గాంధీ మెడికల్ కాలేజీ లో, ఎండీ పెడియ్రాట్రిషియన్ ఉస్మానియా లో పూర్తి చేసి ప్రస్తుతం ఎంజిఎమ్ హాస్పిటల్ వరంగల్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నాడు.అతని జీవిత భాగ్య స్వామి డ్రా . ఈక బిందు ఎం .బి .బి .ఎస్ ., ఎం .డి . పెడియ్రాట్రిషియన్ గా ఎంతో ఉన్నత స్థానం లో ఉండి తను పుట్టి పెరిగిన ఉమ్మడి కొత్తగూడ మండలానికి సేవ చేయాలనీ అత్యున్నత సాంకేతిక కలిగిన పరికరాలతో మన కొత్తగూడ మండల కేంద్రంలో కరెంట్ ఆఫీస్ ఎదురు గల్లీలో ఆదివారం 02. మార్చి .2025 ఉదయం 11:00 గంటలకు మహాదేవ్ హాస్పటల్ ( పిల్లల మరియు జనరల్ ) ప్రారంభోత్సవం ఉంది. కావున అందరూ హాజరు కావాలని పిలుపు నీచ్చారు

# ఎమ్మెల్యేలకు స్వాగతం పలికిన భాజపా నేతలు



వెల్దండ మార్చి 1 (వు దయం ప్రతినిధి) ఎస్ ఎల్ బీసీ లో చిక్కుకున్న బాధితులను పరామర్శించడానికి వెళ్తున్న తెలంగాణ బిజెపి ఎమ్మెల్యేలు .మహేశ్వర్ రెడ్డిహరీష్ బాబు రామ్ రావు పవర్ ,పాయల్ శంకర్ ,పైడి రాకేష్ రెడ్డి ,సూర్యనారాయణ లు శనివారం శ్రీశైలం వెళ్తున్న సందర్భంగా మార్గ మధ్యంలో ఉన్న వెల్దండ మండల బిజెపి పార్టీ నాయకులు స్వాగతం పలికారు సందర్భంగా శాలువాలు కప్పి సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల భాజపా అధ్యక్షులు కురుమిద్దె యాదగిరి , పిఎసిఎస్ వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి ,నెంట తంబాలు, రామస్వామి ,కృష్ణారెడ్డి పాండు ,జంగయ్య కొండల్, విష్ణు గౌడ్, శ్రీశైలం ,గెల్వెయ్య పెద్దయ్య ,పాండు ,యాదగిరి ,లక్ష్మయ్య, రవి వెంకటేశు, పాండు ,గణేష్, కుమార్ శ్రీశైలం ,సైదులు ,ఉడత ఆంజనేయులు, రామకృష్ణ ,రమేష్ ఆంజనేయులు ,గణేష్ తదితరులు ఉన్నారు

# సీఎం రేవంత్ రెడ్డి , ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి కి ధన్యవాదాలు

వనపర్తి నియోజకవర్గానికి

**కాశింనగర్ ఎత్తిపోతల పథకం మంజూరు**

హైదరాబాద్,మార్చి01(వుదయం ప్రతినిధి): 6 గ్రామాలు, 13 గిరిజన తాండాలలో 4 వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందిసీఎం రేవంత్ రెడ్డి , ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి కి ధన్యవాదాలురాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గంలోని ఆరు గ్రామాలు, 13 గిరిజన తాండాల్లోని దాదాపు నాలుగు వేల ఎకరాలకు సాగు నీరు అందించే కాశీంనగర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని, ఈ మేరకు శనివారం ప్రభుత్వం మెమో నంబర్ 1712/ ప్రాజెక్ట్స్ - II/A 2/ 2025, తేదీ 1-3-2025 ద్వారా జారీ చేసిందని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ శ్రీ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి తెలిపారు దీనితో ఆదివారం సర్వే పనులకు ముఖ్యమంత్రి శ్రీ ఏ రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారని చిన్నారెడ్డి అన్నారుఈ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద కాశిం నగర్, జయన్న తిరుమలాపురం, మున్ననూరు, అప్పాయిపల్లి, దత్తాయిపల్లి, అంజనగిరి గ్రామాలతోపాటు మరో 13 గిరిజన తాండాలకు నాలుగు వేల ఎకరాలకు సాగు నీరు అందించే లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు ఇచ్చిందని చిన్నారెడ్డి పేర్కొన్నారు

కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ సహా ఇతర ప్రతిపాదిత నీటి వనరులకు ఈ ప్రాంతం ఎత్తుగా ఉండటం వల్ల కాశిం నగర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంజూరు చేశారని చిన్నారెడ్డి తెలిపారు ఎన్నో ఏళ్లుగా చివరి ఆయకట్టుకు సాగు నీరు రాక ఇబ్బందులు పడుతున్న రైతులకు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త చెప్పిందని చిన్నారెడ్డి హర్షం వ్యక్తం చేశారు కాశిం నగర్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఇరిగేషన్ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, చిన్నారెడ్డి ధన్యవాదాలు తెలిపారు ఆదివారం వనపర్తిలో జరుగనున్న ముఖ్యమంత్రి బహిరంగ సభకు రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని చిన్నారెడ్డి కోరారు

# లయన్స్ క్లబ్ అఫ్ చిట్యాల ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకి ఎగ్జామ్స్ మెటీరియల్ పంపిణీ





చిట్యాల మార్చి 01(వుదయం ప్రతినిధి): లయన్స్ క్లబ్ అఫ్ చిట్యాల ఆధ్వర్యంలో క్లబ్ సెక్రటరీ రెగులగడ్డ నర్సింహా గౌడ్ ఆర్థిక సహకారం తో శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిన్నకాపర్తి లో పదవ తరగతి వార్షిక పరీక్షలకీ హాజరయ్యే విద్యార్థుల కీ ఎగ్జామ్ ప్యాడ్, జ్యామెట్రి బాక్స్, పెన్స్, పెన్సిల్స్ ఇతర స్టేషనరీ ఐటమ్స్ అందచేయడం జరిగింది. ఈ సందర్బంగా క్లబ్ సభ్యులు మాట్లాడుతూ విద్యార్థులు మంచి రిజల్ట్స్ తెచ్చుకొని ఉపాధ్యాయులకి తల్లి తండ్రులకీ మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ సైదా నాయక్ మాట్లాడుతూ విద్యార్థి విద్యార్థినీలు మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి తెచ్చి తమ లక్ష్యాన్ని నిరూపించుకోవాలని అన్నారు. ఉపాధ్యాయ బృందం నర్సింహా ని ఘనంగా సన్మానిస్తూ ధన్యవాదములు తెలియచేసారు. ఈ కార్యక్రమం లో కోశాధికారి శ్రీకాంత్, ఉపాధ్యక్షులు మాధవరెడ్డి, జాయింట్ సెక్రటరీ కరుణాకర్ గౌడ్, డైరెక్టర్ సైదులు గౌడ్ భాస్కర్ గౌడ్, నరేందర్ గౌడ్ మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సుపరిపాలన దినోత్సవం



యాదాద్రి భువనగిరి / మార్చి 01వుదయం పతినిధి :-మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం సూపర్ పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రాజకీయ నాయకులుగా ప్రజాప్రతినిధులుగా అధికారులుగా ఉపాధ్యాయులు పలు పాత్రలను నిర్వహించి ఆకట్టుకున్నారు. ముఖ్యమంత్రిగా మోత్కూర్ అమృత వర్షిని విద్యాశాఖ మంత్రిగా రోషన్ ఉప ముఖ్యమంత్రిగా కే సోను కలెక్టర్గా డి అర్చన తదితరులు తమ తమ పాత్రల్లో జీవించారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలుగా వ్యవహరించిన సాయిపూజిత శ్రీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తీపి రెడ్డి గోపాల్ రెడ్డి ఉపాధ్యాయులు అరవిందరాయుడు అంజయ్య రాంప్రసాద్ వెంకటయ్య వెంకటాచారి ప్రవీణ్ కుమార్ లలిత కుమారి జయశ్రీ స్వప్న కవిత సుధీర్ కుమార్ మంజుల లింగయ్య ఆర్ వెంకటాచారి రవీందర్ రెడ్డి వెంకటేశ్వర్లు ఉప్పలయ్య రవికుమార్ శంకర్ అశోక్ విమలమ్మ వెంకటరమణ శశి కుమార్ రేవతి శ్రావ్య తదితరులు పాల్గొన్నారు

# మినీ ట్యాంకు బండ్ పూర్తి అయ్యేనా ?

- అదుపు తప్పితే అంతే సంగతి... సూచిక బోర్డులు కరువు
- ప్రమాదకరంగా మల్లె చెరువు కట్ట మూలమలుపు
- ఫెన్సింగ్, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరుతున్న ప్రజలు







మెదక్, ( 2025 మార్చ్ 01 వుదయం ప్రతినిధి : రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో సిద్దిపేటకు వెళ్లే రహదారిలో సీతయ్య గుడి వద్ద ఉన్న మల్లెచెరువు కట్ట మూలమలుపు ప్రమాదకరంగా మారింది. నిత్యం వందలాది మంది వాహనాదారులు రాకపోకలు కొనసాగిస్తారు. మెదక్ - సిద్దిపేట కు వెళ్లే దారిలో మల్లె చెరువు కట్ట వద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. గతంలో అదుపుతప్పి ఒక ఆటో చెరువులో బోల్తా పడగా అదృష్టవశాత్తు ఆటోలోని ప్రయాణికులు చిన్న చిన్న గాయాలతో బయటపడ్డారు. పట్టణంలో నుంచి మెదక్ - సిద్దిపేట్ రోడ్డు పైకి వచ్చే వాహనాదారులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సీతయ్య గుడి వద్ద రోడ్డుకు రెండు వైపులా స్పీడ్ బ్రేకర్లు కూడా ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అనుకోని ప్రమాదం జరిగితే ఎవరైనా సరే చెరువులో పడి ప్రాణాలు కోల్పోయే అవకాశాలున్నాయి. కావున సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని ఫెన్సింగ్ లేదా ప్రహరీ గోడ నిర్మించి భవిష్యత్తులో వాహనదారుల ప్రాణాలు పోకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఫెన్సింగ్, ప్రహరీ లేకపోవడంతో గతంలో కొంతమంది మల్లెచెరువులో దూకి ఆత్మహత్యలు కూడా చేసుకున్న సంఘటనలు ఉన్నాయి. అదేవిధంగా పట్టణంలోని కొన్ని కాలనీలో నుంచి వచ్చే నీరు, చెత్త చెదారం కూడా చెరువులోనే కలుస్తున్నాయని అక్కడ వార్డ్ ప్రజలు అహారోపిస్తున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మల్లెచెరువు కట్టను మినీ ట్యాంక్ బండ్ చేస్తామని హామీ ఇచ్చి పనులు ప్రారంభించి అసంపూర్తిగా వదిలేశారు. రాత్రి సమయాల్లో మల్లె చెరువు కట్టపై అసాంఘిక కార్యకలాపాలు నియంత్రించేందుకు సీసీ కెమెరా నిఘా ఏర్పాటు చేయాలని వాకర్స్ కోరుతున్నారు. పనులు మొత్తం పూర్తి అయితే ఆహ్లాదరకంగా ఉండటంతో పాటు వాకింగ్ ట్రాక్ పూర్తి అయితే ఉదయం, సాయంత్రం వాకింగ్ చేసే వారికి ఎంతో అనుకూలంగా ఉంటుందని పలువురు పట్టణ ప్రజలు పేర్కొంటున్నారు. ముఖ్యంగా సీతయ్య గుడి పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజలు రాత్రి సమయాల్లో తరచూ రోడ్డు దాటుడుండడంతో డివైడర్ల మధ్య లైట్లు లేకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మల్లె చరువు కట్టపై కేవలం కంకర వేసి వదిలేయడంతో తరచూ పొలాలకు వెళ్లే బైకులు పంచర్ అవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బతుకమ్మ పండుగ వచ్చిందంటే చాలు ఆడపడుచులకు తిప్పలు తప్పవు.... బతుకమ్మ ఎత్తుకొని కంకర రోడ్డుపై నడవాలంటే మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటారు. అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు పూర్తి చేయడంతో పాటు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని వావాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

# సర్వం మేమే అంటున్న విద్యాధరి విద్యార్థులు

## సైన్స్ ఫెయిర్ సఫలం చేసిన సైన్సు బృందం



హనుమకొండ,మార్చి 01(వుదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండ జిల్లా గోపాలపురం ప్రాంతంలోని విద్యాధరి ఉన్నత పాఠశాలలో శనివారం సైన్స్ ఫెయిర్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. నేటి విద్యాదరి పాఠశాల బాల బాలికలే రేపటి శాస్త్రవేత్తలని వారి సృజనాత్మకతను చాటుకున్నారు.

ఈ కార్యక్రమంలో విద్యాధరి విద్యార్థులు పాఠశాల సైన్స్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల సహాయ సహకారాలతో పిల్లల్లో మెలకువలు వివిధ రకాల ఎగ్జిబిట్ల ద్వారా ప్రదర్శించారు . ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అపర్ణ మాట్లాడుతూ... విద్యార్థుల్లో అంతర్గతంగా దాగి ఉన్న విజ్ఞానము ఆయా ఎగ్జిట్ ల తయారీలో ఉపయోగించారని అన్నారు. పాఠశాల కరస్పాండెంట్ వైవి రావు మాట్లాడుతూ... పిల్లల్లోని సృజనాత్మకతను పెంపొందించే విధంగా సలహాలు అందించిన సంబంధిత టీచర్లని అభినందించారు.

ఈ ఈవెంట్ లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు యాజమాన్యం సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ముగిసిన "ఉమామహేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు"... దండ యాదగిరి రెడ్డి



తుంగతుర్తి/ శాలిగౌరారం, మార్చి 1,(వుదయం ప్రతినిధి): ఫిబ్రవరి 25న శాలిగౌరారం మండలం, భైరవుని బండ గ్రామంలో ప్రారంభమైన "శ్రీ గంగా భవాని సమేత ఉమామహేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు" మార్చి 1వ తేదీతో ముగిసాయని ఆలయ ఇంచార్జ్ దండ యాదగిరి రెడ్డి తెలిపారు. బ్రహ్మోత్సవాలు ముగింపు రోజున వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరం రెడ్డి, వల్లాల మాజీ సర్పంచ్ షేక్ ఇంతియాజ్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దండ యాదగిరి రెడ్డి శాలువాతో వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరిగె నరసింహ, అయితగోని వెంకన్న తదితరు పాల్గొన్నారు.

# మీనాక్షి నటరాజన్ వ్యాఖ్యలపై హర్షం వ్యక్తం

**జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్**






చిట్యాల మార్చి 01(వుదయం ప్రతినిధి): తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ ఇచ్చిన దిశా నిర్దేశం మాలో కొత్త ఉత్తేజాన్ని నింపింది అని జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్ అన్నారు. నిన్న గాంధీభవన్లో జరిగిన సమావేశం గురించి ఆయన శనివారం నాడు విలేకరులతో మాట్లాడుతూ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో గాంధీభవన్లో నిర్వహించిన సమావేశంలో తెలంగాణ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కార్యకర్తలు లేకుంటే పార్టీ మనుగడ లేదని పార్టీ కోసం కష్టపడిన పార్టీ జెండాను భుజాలపై మోసిన కార్యకర్తల తగిన న్యాయం జరగాలని గడిచిన పది సంవత్సరాలు పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు బిఆర్ఎస్ ప్రభుత్వంపై పోరాడిన ప్రతి కార్యకర్తకు తగిన ప్రాధాన్యత దక్కాలని నామినేటెడ్ పదవులు ఇవ్వాలని 40 సంవత్సరాలుగా పార్టీ కోసం పనిచేస్తున్న మాలాంటి వారిలో మీనాక్షి నటరాజన్ చేసిన వ్యాఖ్యలు మాలో ఎంతో ఉతేజాన్ని ఇచ్చిందని అన్నారు.

పార్టీ కోసం నిరంతరం కుటుంబాన్ని వ్యక్తిగత జీవనాన్ని వదులుకొని పనిచేస్తున్న పార్టీ నాయకులకు తగిన గుర్తింపు ఇవ్వాలని అన్నారు పార్టీ కోసం కష్టపడే కార్యకర్త గురించి ఆలోచించి మాలో కొత్త ఉత్సాహాన్ని నింపిన ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ సీఎం రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# అమరులకు ఘనంగా నివాళులు



యాదాద్రి భువనగిరి / మార్చ్ 01 మోత్కూర్ మండలం న్యూస్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ కోసం అమరులైన అమరవీరులకు ఘనంగా నివాళు లర్పించారు మండల ఎం ఆర్ పి ఎస్ అధ్యక్షులు కూరెళ్ళ శ్రీరాములు మాదిగ గజ్జెల్లి వినోద్ మాదిగ మోత్కూర్ టౌన్ అధ్యక్షుడు ఎం ఆర్ పి ఎస్ మాట్లాడుతూ 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో జాతి కోసం వర్గీకరణ లక్ష్యం కోసం ప్రాణాలు అర్పించినటువంటి అమరులను ప్రతి సంవత్సరం మార్చి ఒకటో తారీకున అమరులైన అమరులను గుర్తు చేసుకుంటూ భావి తరాలు కూడ స్మరించుకోవాలి గుర్తు చేశారు నాయకులు వడ్డేపల్లి జగన్ శంకు శాల యాదగిరి వస్తూపుల వినోద్ డప్పు సాయికుమార్ తదితరు పాల్గొన్నారు

# ఘనంగా ఎంఐఎం ఆవిర్భావ దినోత్సవం

జహీరాబాద్, మార్చి01(వుదయం ప్రతినిధి): సంగారెడ్డి జిల్లాలో శాసనసభ నియోజకవర్గ కేంద్రమైన జహీరాబాద్ పట్టణంలో గల రోడ్లు భవనాల విశ్రాంతి గృహం ఆవరణలో శనివారం ఉదయం ఎంఐఎం ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు, ఎంఐఎం అద్యక్షులు అత్తర్ అహ్మద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎంఐఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు వైద్యం అందని ద్రాక్షేనా.....

**-విధులకు హాజరు కాని వైద్యుడు.**

**-సొంత పనుల మీద ఉన్న శ్రద్ధ,, వైద్యం మీద లేదని ఆరోపణలు.**






బయ్యారం(పుదయం ప్రతినిధి)మార్చి 1.బయ్యారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగుల వైద్యం అందని ద్రాక్షగా మారింది.ఆరోగ్య కేంద్రంలోని డాక్టర్ ఎప్పుడు వస్తాడో ఎప్పుడు వెళ్తాడో తెలియడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. 24 గంటలు పని చేయవలసిన బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టరు విధులకు సరిగా హాజరు కాకపోవడంతో రోగులు అటువైపు కూడా కన్నెత్తి చూడటం లేదని తెలుస్తుంది.

గతంలో రోగులతో కలకలలాడిన ఆరోగ్య కేంద్రం నేడు డాక్టర్ విధులకు సరిగా హాజరు కాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెలవెలబోతుంది.వివరాల్లోకి వెళ్తే శనివారం వచ్చిందంటే వారు మూడు గంటలకే డాక్టర్ తలుపులు వేసుకుని ఇంటి బాట పడుతున్నాడు.గతంలో నిత్యం ఉదయం 10:30 నుంచి ఒంటిగంట వరకు రోగులకు ఓపి సేవలు సుమారుగా 60 నుంచి 150 మంది వరకు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యం అందించే వారు. డెలివరీ ల విషయంలో బయ్యారం ఆసుపత్రి లో సేవలు రికార్డు స్థాయిలో అందించేవారు .కానీ నేడు రోగులకు వైద్యం చేసే నాథుడు లేక డాక్టర్ సరిగా ఆసుపత్రికి రాక రోజు 20 నుండి 30 మంది ఓపి పేషెంట్లు వస్తే మహా గగనమే అవుతుంది.గర్భిణీ మహిళలకు డెలివరీ ల కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యం అందుబాటులో ఉన్న వైద్యుడు నిర్లక్ష్యం వల్ల గర్భిణీలు ప్రయివేటు ఆసుపత్రిలో వైద్యం కోసం వెలుతున్నారు.డాక్టర్ తమ సొంత పనులకు ఇచ్చిన ప్రాధాన్యత ఆసుపత్రిలో తన విధుల పట్ల ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆరోపణలు ఉన్నాయి.శనివారం మధ్యాహ్నం సమయం లో డాక్టర్ భోజనము విరామం తరువాత తమ విధులకు హాజరు కాలేదు.దీనిపై ఆసుపత్రి సిబ్బందిని డాక్టర్ విధుల పట్ల ఆరా తీయగా ఉదయం వచ్చారని,మధ్యాహ్నం జిల్లా కేంద్రంలో డిఎమ్ హెచ్ ఓ కార్యాలయంలో మీటింగ్ కు వెళ్లారని బదులిచ్చారు.దీనిపై జిల్లా హెల్త్ ప్రోగ్రాం వైద్యులు డాక్టర్ విజయకుమార్ ను వివరణ కోరగా శనివారం జిల్లా డిఎమ్ హెచ్ ఓ కార్యాలయంలో ప్రాథమిక ఆరోగ్య వైద్యులు ఎవరికి మీటింగ్ లేదని తెలిపారు.దీనిపై జిల్లా డిఎమ్ హెచ్ ఓ మురళీధర్ ను వివరణ కోరగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో డాక్టర్స్ కు మా కార్యాలయంలో ఎటువంటి మీటింగ్ జరుగ లేదు.బయ్యారం ఆరోగ్య కేంద్రంలో 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండాలని లేని ఎడల చర్యలు తీసుకుంటామన్నారు.

# రంజాన్ మాసంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**





జయశంకర్ భూపాలపల్లి మార్చి 01(పుదయం ప్రతినిధి) రంజాన్ మాసంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.మార్చి 2వ తేదీ నుండి ప్రారంభం కానున్న రంజాన్ మాసం ఏర్పాట్లపై శనివారం ఐడిఓసి కార్యాలయంలో మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ, పోలీస్, పంచాయతి రాజ్, మున్సిపల్, విద్యుత్, ముస్లిం మత పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎటువంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని మసీదుల వద్ద పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేయాలని మున్సిపల్, పంచాయతి అధికారులను ఆదేశించారు. సురక్షిత మంచినీటిని సరఫరా చేయాలని తెలిపారు. రంజాన్ మాసంలో నిర్వహించే ప్రత్యేక ప్రార్ధనా సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా అయ్యేలా చర్యలు చేపట్టాలని విద్యుత్తు అధికారులకు సూచించారు. ఏదేని విద్యుత్తు సమస్య వచ్చినా తక్షణమే స్పందించేందుకు మసీదు పెద్దలకు ఆ ప్రాంతం యొక్క లైన్ మెన్ ఫోన్ నెంబర్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. భూపాలపల్లి, కాటారం, మహాదేవపూర్ మండలాల్లో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలని పోలీస్ అధికారులకు సూచించారు. ప్రార్ధనా మందిరాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు ఉండాలని తెలిపారు. రంజాన్ మాసంలో ముస్లింలు ఉపవాస ప్రార్థనలు చేస్తారని వారికి ఎలాంటి ఆటంకాలు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో సంతోషంగా రంజాన్ పండుగను ప్రజలందరూ జరుపుకోవాలని కలెక్టర్ అకాక్షించారు ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు తెలియజేసిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, మైనార్టీ సంక్షేమ అధికారి శైలజ, డిఎస్పి సంపత్ రావు, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్చూర్ నాయక్, డిపిఓ నారాయణ రావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# వామ్మో.. కోతులు

**ఇబ్బందులు పడుతున్న ప్రజలు**

**సమస్యను పరిష్కారించాలని అధికారులకు వేడుకోలు**



బెల్లంపల్లి, మార్చి1 (పుదయం ప్రతినిధి) అడవుల్లో ఉండాల్సిన కోతులు గ్రామాలకు చేరడంతో జనాలు ఇబ్బందులు నానా పడుతున్నారు. తాండూరు మండలం మాదరంలో కొన్ని ఏళ్లుగా కోతులు ఇళ్ళు, రోడ్ల వెంబడి విచ్చలవిడిగా తిరుగుతూ వృద్ధులను, పిల్లలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా, తమ ఇళ్లపై ఏవైనా ఆరబెడితే క్షణాల్లో మాయం చేస్తున్నాయని, మూకుమ్మడిగా ఇళ్లలో దుకాణసముదాయంలో చొరబడి దాడి చేస్తూ భయంకరమైన వాతావరణం సృష్టిస్తూ చిందరవందరగా చేస్తున్నాయని వాపోతున్నారు. ఆయా కాలనీల్లో గుంపులుగా సంచరిస్తున్నాయని, మండల, సింగరేణి అధికారులు స్పందించి కోతుల బెడద నుంచి కాపాడాలని కార్మికులు, ప్రజలు కోరుతున్నారు.

# పశువుల దొంగ అరెస్టు



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( పుదయం ప్రతినిధి) డోర్నకల్ మండలం బురుగుపాడు, గ్రామాన్ని చెందిన రైతు షేక్ సైదులు సంబంధించిన రెండు గేదెలను ఒక ఆవును రాత్రి సమయంలో దుబ్బతండ గ్రామానికి చెందిన, భూక్యా మహేష్, బూరుగుపాడు గ్రామానికి చెందిన వీరబాబు ,దొంగతనం చేసి జనగాం జిల్లా నవాబ్ పేట పశువుల సంతలో విక్రయాలు చేస్తున్నంగా రైతు సైదులు దొంగలను పట్టుకొని డోర్నకల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా.. పోలీసులు భూక్యా మహేష్, వీరబాబు ను అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేసి నిందితులు మహేష్, వీరబాబును రిమాండ్ కు తరలించారు..ఈ సందర్భంగా ఎస్సై ఉమా మాట్లాడుతూ... రైతు జమాల్ ఫిర్యాదు మేరకు..

పశువుల దొంగతనాలకు పాల్పడుతున్న భూక్యా మహేష్, వీరబాబు పై, దర్యాప్తు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు.. గతంలో రైతుల ఫిర్యాదు మేరకే విచారణ కొనసాగుతుందని ఎస్ఐ ఉమా తెలిపారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్, సైదులు తదితరులు పాల్గొన్నారు

## టీ.వీ.ఎం పాఠశాల విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నులు పంపిణీ చేసిన పుల్ల ఖండం చంద్రశేఖర్.





మధిర మార్చి 1 (పుదయం ప్రతినిధి) ఈ నెలలో పరీక్షలు వ్రాయబోతున్న టి.వి.ఎం.పాఠశాల 52 మంది 10వ తరగతి విద్యార్థులకు, పరీక్ష అట్టలు, పెన్, పెన్సిల్, స్కేల్ పుల్లఖండం చంద్రశేఖర్ ఈరోజు అందచేసి పరీక్షలు బాగా వ్రాయాలని విద్యార్థులను కోరారు . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సి.ఐ. మధు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పూర్వ విద్యార్థి సంఘ బాధ్యులు పది సంవత్సరాలుగా విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నులు అందచేస్తున్న పుల్లఖండం చంద్రశేఖర్ సేవా ఔన్నత్యాన్ని కొనియాడారు.

# రైతులకు పంటల బీమా పథకాన్ని అమలు చేయండి.

**తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కిషన్ రావు.**



పరకాల మార్చి 1 (పుదయం ప్రతినిధి): రాష్ట్ర సర్కారు పంటల బీమా పథకాన్ని వెంటనే అమలు చేయాలని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు కోరారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఆర్డిఓ కు వినతిపత్రం సమర్పించారు. పంట బీమా ఆవశ్యకతను అందులో ప్రస్తావించారు రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది ఎకరాలలో వరి పంట సాగులో ఉన్నదని, యాసంగి వరి పంటకు దోమ పోటు, అగ్గి తెగులు, వడగండ్ల వానలతో కోలుకోలేని విధంగా గతంలో రైతులకు పెద్ద ఎత్తున నష్టం జరిగిందని గుర్తు చేశారు. మామిడి పంట కూడా చాల సందర్భాలలో పంట కోసే ముందు పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉన్నదని వెల్లడించారు. పంటల భీమా పథకం అమలులో ఉంటే, రైతు.. ప్రభుత్వం దయాదాక్షిణ్యముల పైన ఆధారపడాల్సిన అవసరం ఉండదని హక్కుగా పూర్తి స్థాయిలో నష్ట పరిహారం పొందే వీలుంటుందని చెప్పారు. లేనిచో ప్రభుత్వం ఇచ్చే అతి తక్కువ పరిహారంతో సరి పెట్టుకొని అప్పుల పాలై పెద్ద ఎత్తున వడ్డీ సంవత్సర కాలం కడుతూ నష్టపోవలిసి ఉంటుందని వివరించారు. ఇప్పటికే పంటలు ఎండుతున్నట్టు, రైతు ఆత్మహత్యలు అక్కడక్కడ జరుగుతున్నట్టు వార్తలు వస్తున్నవని, రాష్ట్రములో రుణ మాఫీ పూర్తి స్థాయి లో అమలు కాక, రైతు భరోసా కొరకు ఇంకెన్నాళ్లు ఎదురు చూడాలో తెలువని పరిస్థితి లో రైతులు దిగులుతో ఉన్నారని స్పష్టం చేశారు.

ఇలాంటి పరిస్థితిలో ప్రకృతి వికటించి పెద్ద ఎత్తున నష్టం జరిగినచో రైతు తట్టుకోలేడని ఆవేదనతో తెలిపారు. ప్రస్తుతానికి ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన అమలు చేసే అవకాశం లేనందున.. భవిష్యత్తు లో పంట నష్టం పెద్ద ఎత్తున జరిగే అవకాశం ఉన్న వరి, మిరప మొక్కజొన్న మామిడి పంటల రైతులకు అండగా ఉండడానికి రాష్ట్ర ప్రభుత్వం పూనుకొని పంటల భీమా పథకం అమలు పరిచే కంపెనీల తో చర్చలు జరిపి, వారిని ఒప్పించి అతి తక్కువ ప్రీమియం తొ ఇప్పటినుంచి పంటలు చేతి కి వచ్చే వరకు పంటల భీమా పథకం అమలు చెయ్య వలిసినదిగా విజ్ఞప్తి చేశారు. రైతును పూర్తి స్థాయిలో ఆదుకొనే చర్యలు వెంటనె చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు నాయకులు బాపూరావు సతీష్ కోడెం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ అమరవీరులకు ఘన నివాళులు...బోడ సునీల్ మాదిగ



తుంగతుర్తి/ శాలిగౌరారం, మార్చి 1, (పుదయం ప్రతినిధి): మందకృష్ణ మాదిగ పోరాటం,అమరుల త్యాగ ఫలితమే నేడు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కళ సాకారం అయ్యిందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఉమ్మడి నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ బోడ సునీల్ మాదిగ అన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన కోసం అమరులైన వారి చిత్రపటానికి శాలిగౌరారం మండల కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ దినోత్సవన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కారుపాటి అంబేద్కర్, బట్ట సైదులు, బట్ట శ్రీను, బాకీ వెంకటయ్య, గద్దపాటి అరవింద్, కళా మండలి అధ్యక్షులు వేముల నాగరాజు, బట్ట లక్ష్మణ్, పనికెర రమేష్, వేముల వెంకన్న, ఆకారం గ్రామ అధ్యక్షులు బొడ్డు నాగరాజు, అడ్లూర్ గ్రామ అధ్యక్షులు మాచర్ల ప్రతాప్, సాయి, అజయ్, నాగరాజు, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# జక్కల కొమురయ్య కుటుంబాన్ని పరామర్శ...

రాయపర్తి మార్చి 1(పుదయం ప్రతినిధి ): మండలం మైలారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కుల కొమురయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ఉల్లెంగల నర్సయ్య 50 కేజీ ల బియ్యం, అందజేశారు.

స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎల్లారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్ర శ్రీధర్, యాకయ్య ,వెంకన్న, రాములు తదితరులు పాల్గొన్నారు.

# సర్వే వివరాలను ఆన్లైన్ లో పక్కాగా నమోదు చేయాలి

జనగామ, మార్చి01(పుదయం ప్రతినిధి): జనగామ జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన రెండవ విడత సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే వివరాలను ఆన్లైన్ లో పక్కాగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ (స్థానిక సంస లు) పింకేష్ కుమార్ తో కలిసి ఎంపీడీఓలతో డేటా ఎంట్రీ ప్రక్రియపై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.

# మాదిగ అమరవీరులకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘన నివాళి.

**ఏకు శంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి.**



పరకాల మర్చి 1 (పుదయం ప్రతినిధి): పరకాల పట్టణ కేంద్రంలోని అమరధామంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సిలువేరు ప్రవీణ్ మాదిగ ఆధ్వర్యంలో ఏకుశంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ముఖ్య అతిథిగా విచ్చేసి మాదిగ అమరవీరులకు నివాళి అర్పించారు. మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల ఉద్యమ ప్రస్థానంలో ఆగస్టు ఒకటిన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మాదిగలకు అనుకూలంగా ఇచ్చిన వెంటనే ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమర వీరులకు ఈ ఘనత మాదిగ అమరవీరులకే అంకితం చేస్తున్నారని తెలిపారు. ప్రతి సంవత్సరం మార్చి ఒకటిన మాదిగ అమరవీరుల దినోత్సవంగా పరిగణిస్తూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామ గ్రామాన మాదిగ అమరవీరుల సంస్కరణ సభను జరపాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏక శంకర్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో పరకాల మండల ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు మరియు పెయింటర్స్ అసోసియేషన్ నాయకులు ఎండి రబ్బాని బుస మొగిలి మంద రవి వెల్దండ రాజు వక్కెలికుమార్ కోకిల రమేష్ మాదిగ అల్లూరి బాబు నర్సింగం రాంబాబు వెల్దండ కిషన్ బుస్సా భద్రయ్య బొచ్చు శేఖర్ నాగరాజు వర్షం సదానందం కోకిల సదానందం బొచ్చు నాగరాజు బబ్లు బొమ్మ కంటి మల్లేష్ మాదిగలు పాల్గొని మాదిగ అమరవీరులకు నివాళి అర్పించారు.

# డబల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించిన కోదాడ మండల కాంగ్రెస్ నాయకులు

కోదాడ రూరల్ మార్చి 1(పుదయం) మండల పరిధిలోని భీక్యాతండా గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్రూం నివాసాలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గత బి ఆర్ యస్ ప్రభుత్వ హయాంలో నాణ్యత లేకుండా ఇల్లు నిర్మించారని, కనీసం డ్రైనేజీలు విద్యుత్ సౌకర్యం ప్రజలకు కల్పించలేదని దానివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నిత్యం పాములు, తేళ్లు కాటుకు గురవుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించాలనే ఆలోచనతో ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి నాయకత్వం లో కోదాడ నియోజకవర్గం దినదినాభివృద్ధి చెందుతుందన్నారు.త్వరలోనే భీక్య తండా గ్రామ కాలనీ వాసులకు విద్యుత్ డ్రైనేజీ నిర్మాణాలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఇర్లా సీతారామి రెడ్డి, తొగర్రాయి వేణుగోపాలస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ అమరణాయిని వెంకటేశ్వరరావు, ఎర్రం పిఏసిఎస్ వైస్ చైర్మన్ కొప్పుల సుభాష్ రెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నాన్ రాజ్, మాజీ సర్పంచ్ బానోతు అంబేద్కర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులను తక్షణమే పూర్తి చేయాలి.

**ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు.**



పరకాల మార్చి 1(పుదయం ప్రతినిధి) :కమీషనర్ పంచాయతీ రాజ్ గారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి హనుమకొండ గారు టెలికాన్ఫరెన్స్ తీసుకుని ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులను పూర్తి చేయడానికి ప్రతి రోజూ 50 మంది కూలీలు తగ్గకుండా పనికి వచ్చేలా చూడాలని ఆదేశాలు జారీ చేసినందున మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు శనివారం రోజున పరకాల మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు మరియు ఇ.జి.ఎస్ సిబ్బందితో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి అన్ని గ్రామాలలో సోమవారం నుంచి కూలీల సంఖ్యను పెంచాలని నర్సరీలలో రోజు రెండుసార్లు వాటరింగ్ చేయాలని, ప్రైమరీ బెడ్లలో విత్తనాలు వేసి ఉంచాలని చెప్పారు.అలాగే ప్లాంటేషన్ కు సంబంధించి గత మూడు సంవత్సరాలుగా పెట్టిన మొక్కలన్నింటికీ రెగ్యులర్ గా నీళ్లు పట్టాలని, ఎక్కడైనా మొక్కలు చనిపోతే వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటించాలని ట్యాంకర్ పేమెంట్లు రెగ్యులర్గా చేయించాలని ఆదేశించారు ఇంకా ఎవరికైనా ఉపాధి హామీ పనులు మంజూరీ అవసరం ఉన్నట్లయితే అట్టి పనులన్నీ కూడా రెండు రోజులలో ఎస్టిమేషన్ పూర్తి చేసి శాంక్షన్ కి పంపించ వలసిందిగా ఆదేశించారు. ప్రతి గ్రామంలో కూడా దండోర వేయించి ఉపాధి హామీ కూలీలకు పనులు ప్రారంభిస్తున్నట్లుగా సమాచారం ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించడం జరిగింది.

అనంతరం గ్రామాలలో నీటి ఎద్దడి రాకుండా నివారణ చర్యలు తీసుకోవాలని ఏదైనా ఇబ్బంది ఉంటే ముందుగానే పై అధికారుల దృష్టికి తీసుకు రావాలని సూచించారు అలాగే ఈనెల 15 వరకు గ్రామాలలో వంద శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని ప్రతి రోజూ సానిటేషన్ పనులను పర్యవేక్షించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఏ.పీ.ఓ ఇందిర ఈసీ రజనీకాంత్ టెక్నికల్ అసిస్టెంట్లు నాగరాజు,సుమలత పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు మేట్లు తదితరులు పాల్గొన్నారు



# బిజినెస్



## వరంగల్ వాసులకు గుడ్‌న్యూస్ చెప్పిన కేంద్ర సర్కార్..

ప్రాంతీయ అనుసంధానానికి మార్గం సుగమం చేసిన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలంగాణ విమానయాన రంగంలో చారిత్రాత్మక ప్రోత్సాహాన్ని అందించారు. దీంతో వరంగల్ విమానాశ్రయంతో ప్రాంతీయ అభివృద్ధికి మార్గం సుగమమైంది. దీంతో మామునూరు విమానాశ్రయం పునరుద్ధరణకు సిద్ధమైంది. ప్రాంతీయ అనుసంధానాన్ని మెరుగు పరచడంతో పాటు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కృషితో వరంగల్‌లో విమానాశ్రయం పునరుద్ధరణకు సిద్ధమైంది. ప్రాంతీయ అనుసంధానాన్ని బలోపేతం చేసేందుకే మైలురాయిగా నిలువనుంది. ఈ మేరకు పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు వరంగల్‌లోని మామునూరు విమానాశ్రయ అభివృద్ధికి పచ్చజెండా ఊపారు. ఈ దశలో జీఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ ద్వారా నిర్వహించనున్నారు. ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న వరంగల్ ఎయిర్ పోర్టుకు లైన్ క్లియర్ చేసింది. ఈ ఆమోదం రాష్ట్రానికి కీలకమైన మైలురాయిని సూచిస్తుంది. ఆర్థిక వృద్ధిని పెంచి, మౌలిక సదుపాయాలను వేగవంతం చేయడంలో ఎన్డీఏ ప్రభుత్వ చిత్తశుద్ధిని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు గుర్తు చేశారు. వరంగల్‌కు ప్రధాన ప్రాంతీయ కేంద్రంగా మారేందుకు అపారమైన అవకాశాలు ఉన్నాయని.. వాణిజ్యం, పర్యాటకం, స్థానిక ఉపాధికి కొత్త అవకాశాలను తీసుకురావడానికి, వేగవంతంగా పనులు చేపట్టేందుకు నిర్ధారించడానికి కట్టుబడి ఉన్నామని తెలియజేశారు.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2024 నవంబర్ 5న పౌర విమానయాన శాఖ మంత్రికి రాసిన లేఖలో.. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సహకారంతో ఉడాన్ పథకం కింద విమానాశ్రయ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర మద్దతును పునరుద్ఘాటించారు. రాష్ట్రం ఇప్పటికే భూసేకరణ ప్రారంభించడంతో పాటు.. 280.30 ఎకరాల స్థలానికి గాను రూ.205 కోట్లు కేటాయించింది. విమానాశ్రయం పూర్తయితే.. ఈ విమానాశ్రయం ఎయిర్‌బస్ 320, బోయింగ్ 737 కేటగిరీ విమానాలను నిర్వహించగలదని భరోసా ఇచ్చింది. వరంగల్ విమానాశ్రయం పనులు వేగవంతంపై రాష్ట్ర అభ్యర్థనకు ప్రతిస్పందిస్తూ.. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు జీఎంఆర్ హైదరాబాద్ విమానాశ్రయం నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ (ఎన్‌ఓసీ) మంజూరు చేయించారు. రాయితీ ఒప్పందంలోని క్లాజ్ 5.2 ప్రకారం 150 కిలోమీటర్ల ప్రత్యేకత పరిమితిని రద్దు చేసినట్లు నిర్ధారించారు. అయితే ఈ సడలింపు కేవలం మామునూరు విమానాశ్రయానికి మాత్రమే వర్తిస్తుంది. ప్రత్యేక జోన్‌లోని భవిష్యత్తు ప్రాజెక్టులపై ప్రభావం చూపదు.



కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ ఆదేశాల మేరకు అవసరమైన రెగ్యులేటరీ క్లియరెన్స్‌లను స్వీకరించిన అనంతరం కొనసాగడానికి గ్రీన్ సిగ్నల్‌తో ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా మౌలిక సదుపాయాల ప్రణాళికను ప్రారంభించింది. వరంగల్ విమానాశ్రయం కార్యాచరణ తెలంగాణ అభివృద్ధిలో కీలకంగా మారుతుందని, ప్రాంతీయ అభివృద్ధి, పర్యాటకం, వాణిజ్య అవకాశాలను పెంపొందించవచ్చని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు భారత విమానయాన రంగాన్ని అభివృద్ధి చేయడంలో తన అంకితభావాన్ని పునరుద్ఘాటించారు. ఈ విమానాశ్రయం కేవలం మౌలిక సదుపాయాల కంటే.. వరంగల్, పరిసర ప్రాంతాల అభివృద్ధికి మార్గం కానుంది. రామ్మోహన్ నాయుడు చురుకైన నాయకత్వం, రాష్ట్ర %-% కేంద్ర అధికారుల సమన్వయ ప్రయత్నాలతో, వరంగల్ విమానాశ్రయం భారతదేశ ప్రాంతీయ అనుసంధానంలో కీలకంగా మారనుంది. తెలంగాణకు ఉజ్వలమైన, మరింత అనుసంధానించబడిన భవిష్యత్తును వాగ్దానం చేస్తుంది.

## 28 ఏళ్లలో అతిపెద్ద పతనం..

### 5నెలల్లో రూ.91.13 లక్షల కోట్లు ఆవిరి..!



భారత స్టాక్ మార్కెట్ పతనం కారణంగా దేశ పెట్టుబడిదారులే కాదు, ప్రపంచ పెట్టుబడిదారులు కూడా ఆందోళన చెందుతున్నారు. నిజానికి, అక్టోబర్ నుండి మార్కెట్ కఠినమైన పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఈ దూకుడుకు కట్టడి సంకేతాలు కనిపించడం లేదు. ఫిబ్రవరి నెల కేవలం 28 రోజులు మాత్రమే అయినప్పటికీ, ఈ 28 రోజుల్లో పెట్టుబడిదారులు స్టాక్ మార్కెట్ నుండి దాదాపు రూ.41 లక్షల కోట్లు కోల్పోయారు. ఫిబ్రవరి చివరి ట్రేడింగ్ రోజు అంటే శుక్రవారం(ఫిబ్రవరి 28), భారత స్టాక్ మార్కెట్‌లో భారీ అమ్మకాలు కనిపించాయి. ఉదయం ట్రేడింగ్‌లోనే నిఫ్టీ, సెన్సెక్స్ తీవ్ర క్షీణతను నమోదు చేశాయి. నిఫ్టీ 50 పాయింట్లు పడిపోయి 22,433 వద్ద దిగువన ప్రారంభమైంది. ఆపై 400 పాయింట్లకు పైగా పడిపోయి, ఇంట్రాడే కనిష్ట స్థాయి 22,120ని తాకింది. అదే సమయంలో, సెన్సెక్స్ 74,201 స్థాయిలో ప్రారంభమైంది. తరువాత ఇంట్రాడేలో కనిష్ట స్థాయి 73,173 ను తాకింది. చివరికి 1,400 పాయింట్లకు పైగా క్షీణతను నమోదు చేసింది. బ్యాంక్ నిఫ్టీ కూడా 48,437 వద్ద దిగువన ప్రారంభమైంది. ఆపై ఇంట్రాడేలో 48,078 కనిష్ట స్థాయిని తాకి 1.30 శాతం పడిపోయింది. భారత స్టాక్ మార్కెట్ పతనం గురించి ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. భారత స్టాక్ మార్కెట్ 28 సంవత్సరాలలో అతిపెద్ద పతనాన్ని చూస్తోంది. పంచక్ 5 రోజులు అయినప్పటికీ, స్టాక్ మార్కెట్ గత 5 నెలలుగా ఈ పంచక్‌ను ఎదుర్కొంటోంది. స్టాక్ మార్కెట్లో ఈ గందరగోళం గత ఏడాది అక్టోబర్ నెల నుండి కొనసాగుతున్నప్పటికీ, ఫిబ్రవరి నెల స్టాక్ మార్కెట్‌కు మృత్యుఘోషగా మారింది. ఫిబ్రవరి నెలలోనే దాదాపు రూ.41 లక్షల కోట్ల నష్టం వాటిల్లింది. జనవరి 31న బిఎస్ఇ మార్కెట్ క్యాప్ రూ.4,24,02,091.54 లక్షల కోట్లు. ఫిబ్రవరి నెల 28 రోజుల్లో మధ్యాహ్నం 1.15 గంటల వరకు రూ.40,80,682.02 కోట్ల నష్టం వాటిల్లింది. గణాంకాలను పరిశీలిస్తే, జనవరి నెలలో రూ.17,93,014.9 లక్షల కోట్ల నష్టం సంభవించింది. డిసెంబర్‌లో పెట్టుబడిదారులు రూ.4,73,543.92 లక్షల కోట్లు నష్టపోయారు. నవంబర్ గురించి మాట్లాడుకుంటే, పెట్టుబడిదారులు దాదాపు రూ.1,97,220.44 లక్షల కోట్ల లాభం ఆర్జించిన ఏకైక నెల ఇదే. ఫిబ్రవరి తర్వాత అత్యంత దారుణమైన నెల అక్టోబర్. అక్టోబర్‌లో బిఎస్ఇ మార్కెట్ క్యాప్ రూ.29,63,707.23 లక్షల కోట్లు తగ్గింది. 1996 తర్వాత వరుసగా 5 నెలలు మార్కెట్ క్షీణతను చూడటం ఇదే మొదటిసారి. గతంలో, 1996 సంవత్సరంలో మార్కెట్‌లో ఇటువంటి పరిస్థితి కనిపించింది. అక్టోబర్ నెల నుండి స్టాక్ మార్కెట్ నిరంతర క్షీణతను చూస్తోంది. డేటా ప్రకారం, సెన్సెక్స్ 4,910.72 పాయింట్లు, అంటే 5.82 శాతం క్షీణించింది. నిఫ్టీ 1,605.5 అంటే 6.22 క్షీణించింది. నవంబర్ నెలలో సెన్సెక్స్ 0.52 శాతం అంటే 413.73 పాయింట్లు పెరిగింది. మరోవైపు, నిఫ్టీ 0.31 శాతం అంటే 74.25 పాయింట్లు క్షీణించింది. డిసెంబర్ నెలలో సెన్సెక్స్ 1,663.78 పాయింట్లు లేదా 2.08 శాతం పడిపోయింది. నిఫ్టీ 486.3 పాయింట్లు అంటే 2.01 శాతం క్షీణించింది. జనవరి నెలలో క్షీణత కాలం కనిపించింది. సెన్సెక్స్ 638.44 పాయింట్లు (0.82 శాతం) క్షీణించగా, నిఫ్టీ 136.4 పాయింట్లు (0.58 శాతం) క్షీణించింది.



## యూపీఐ లావాదేవీల్లో ఎన్నడూ లేనంత జోరు..

భారతదేశంలో 2016లో చేసిన నోట్ల రద్దు తర్వాత తీసుకొచ్చిన యూపీఐ పేమెంట్లు రోజురోజుకూ ప్రజాదరణ పొందుతున్నాయి. భౌతిక డబ్బు వినియోగాన్ని పరిమితం చేసేలా ఆర్‌బీఐ తీసుకున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తుంది. ప్రతి రోజూ వేలల్లో యూపీఐ ట్రాన్స్‌యాక్షన్లు జరుగుతున్నాయంటే వీటి వృద్ధి అర్థం చేసుకోవచ్చు. అయితే గత నెల అంటే జనవరి 2025లో యూపీఐ లావాదేవీలు భారీగా పెరిగాయి. జనవరిలో యూపీఐ లావాదేవీలు 16.99 బిలియన్లను అధిగమించాయని, వీటి విలువ రూ.23.48 లక్షల కోట్లను అధిగమించిందని ఇటీవల ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. గతంలో కంటే భిన్నంగా జనవరి 2025లో లావాదేవీలు నమోదయ్యాయని పేర్కొంది. 2023-24 సంవత్సరం యూపీఐ లావాదేవీలు నెలనెలకూ మెరుగుపడుతున్నాయని వివరించింది. భారతదేశ డిజిటల్ చెల్లింపు వ్యవస్థకు యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) మూలస్తంభంగా ఉంది. దేశవ్యాప్తంగా 80 శాతం రిటైల్ చెల్లింపులు యూపీఐ ద్వారా జరుగుతున్నాయంటే యూపీఐ క్రేజ్‌ను అర్థం చేసుకోవచ్చు. 2023-24 సంవత్సరానికి మొత్తం యూపీఐ లావాదేవీల పరిమాణం 131 బిలియన్లను దాటింది. అలాగే వీటి విలువ రూ.200 లక్షల కోట్లను దాటింది. యూపీఐ వాడుకలో సౌలభ్యం, భాగస్వామ్య బ్యాంకులు, ఫిన్‌టెక్ ప్లాట్‌ఫారమ్‌ల పెరుగుతున్న నెట్‌వర్క్‌తో కలిపి దేశవ్యాప్తంగా మిలియన్ల మంది వినియోగదారులు యూపీఐను రియల్-టైమ్ చెల్లింపులకు సంబంధించిన ప్రాధాన్యత మోడ్‌గా మార్చిందని నిపుణులు చెబుతున్నారు. జనవరి 2025 నాటికి 80కి పైగా యూపీఐ యాప్‌లు, 641 బ్యాంకుల ద్వారా ఈ స్థాయి యూపీఐ లావాదేవీలు సాధ్యమయ్యాయని వివరిస్తున్నారు. 2025 జనవరి వరకు మొత్తం యూపీఐ లావాదేవీల్లో పీపుల్ టు మర్చంట్ (పీ2ఎం) లావాదేవీలు 62.35 శాతం ఉన్నాయి. అలాగే పీ2పీ లావాదేవీలు 37.65 శాతం ఉన్నాయని ఆర్థిక శాఖ తెలిపింది. 2025 జనవరిలో పీ2ఎం లావాదేవీల సంఖ్య 62.35 శాతానికి చేరుకుంటే ఈ లావాదేవీల్లో 86 శాతం రూ. 500 కంటే చిన్న మొత్తాలే ఉన్నాయని తెలిపింది. తక్కువ విలువ చెల్లింపులకు కూడా యూపీఐ పని చేస్తుందనే నమ్మకం ప్రజల్లో కలగడం వల్లే ఈ లావాదేవీలు పెరిగాయని

## ఎగుమతుల్లో ఆ పరిశ్రమ రికార్డులు.. ఐదేళ్లల్లో 40 శాతం వృద్ధి



చిన్నపిల్లలకు ఆడుకునే బొమ్మలు అంటే ఓ ఎమోషన్. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల ఇష్టాన్ని కాదు అనలేక వెరైటీ బొమ్మలను కొనుగోలు చేస్తూ ఉంటారు. గతంలో మన దేశంలో దొరికే చాలా వరకు బొమ్మలు ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకున్నవే. అయితే క్రమేపి దేశంలో బొమ్మల తయారీ రంగం బాగా విస్తరించింది. దిగుమతి చేసుకునే స్థితి నుంచి ఎగుమతులు చేసే స్థాయికు వెళ్లింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఇటీవల విడుదల చేసిన నివేదిక ప్రకారం భారతదేశ బొమ్మల పరిశ్రమ బలమైన వృద్ధి సాధిస్తుందని పేర్కొంది. త్వరలో భారత్ ప్రపంచ బొమ్మల మార్కెట్‌లో ఎక్కువ వాటాను స్వాధీనం చేసుకునే అవకాశం ఉంది. 2032 నాటికి 179.4 బిలియన్ల డాలర్లకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. భారతదేశంలోని బొమ్మల పరిశ్రమలో పెరిన నైపుణ్యాభివృద్ధి, సాంకేతిక పరిజ్ఞానం కారణంగా నాణ్యమైన బొమ్మల తయారీలో భారత్ తన మార్క్ వేస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. 2023లో దాదాపు 1.5 బిలియన్ల డాలర్ల విలువైన భారతీయ బొమ్మల మార్కెట్ ప్రభుత్వం నుంచి గణనీయమైన విధాన మద్దతును పొందింది. 2025-26 కేంద్ర బడ్జెట్ బొమ్మల కోసం జాతీయ కార్యాచరణ ప్రణాళికను ప్రకటించడం ద్వారా ఈ రంగం వృద్ధికి భారతదేశ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను అర్థం చేసుకోవాలని నిపుణులు వివరిస్తున్నారు.

బొమ్మల తయారీ రంగంలో క్లస్టర్ అభివృద్ధిని పెంచడం, నైపుణ్యాలను పెంపొందించడం, బలమైన తయారీ పర్యావరణ వ్యవస్థను సృష్టించడం లక్ష్యంగా పెట్టుకుని కేంద్రం బొమ్మల పరిశ్రమకు ప్రత్యేక రాయితీలను ఇస్తుంది. 'మేడ్ ఇన్ ఇండియా' బ్రాండ్ కింద అధిక-నాణ్యత, వినూత్నమైన, స్థిరమైన బొమ్మలను ఉత్పత్తి చేయడంపై దృష్టి కేంద్రీకరించేలా కేంద్రం చర్యలు తీసుకుంటుందని నిపుణులు చెబుతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ విధానాల కారణంగా దేశీయంగా బొమ్మల తయారీని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించాయని నిపుణులు పేర్కొంటున్నారు. 2020లో క్వాలిటీ కంట్రోల్ ఆర్డర్ (క్యూసీఓ) అమలు బొమ్మలకు కఠినమైన నాణ్యతా ప్రమాణాలను నిర్ధారించింది. ఫిబ్రవరి 2020లో దిగుమతి సుంకాలను 20 శాతం నుంచి 60 శాతానికి, మార్చి 2023లో 70 శాతానికి పెంచింది. ఈ చర్యలు దేశీయ ఉత్పత్తిని పెంచడంతో పాటు బొమ్మల దిగుమతులను గణనీయంగా తగ్గించాయి. 2018-19 ఆర్థిక సంవత్సరంలో 304 మిలియన్ల డాలర్ల నుంచి2023-24 ఆర్థిక సంవత్సరానికి కేవలం 65 మిలియన్ల డాలర్లకు తగ్గాయి. అంటే 79 శాతం తగ్గుదలను నమోదైంది. ఇక ఎగుమతులు 40 శాతం పెరిగి 109 మిలియన్ల డాలర్ల నుంచి నుండి 152 మిలియన్ల డాలర్లకు పెరిగాయి.

## చివరి త్రైమాసికంలో భారత జిడిపి వృద్ధిరేటు 6.2 శాతం




2024- 25 సంవత్సరం చివరి త్రైమాసికం (అక్టోబర్ - డిసెంబర్)లో భారత వాస్తవ జిడిపి వృద్ధిరేటు 6.2 శాతం మేర నమోదైందని శుక్రవారం స్టాటిస్టిక్స్ అండ్ ప్రొగామ్ ఇంప్లిమెంటేషన్ మంత్రిత్వశాఖ అధికారిక డేటా తెలిపింది. జులై - సెప్టెంబర్ త్రైమాసికం కంటే చివరి త్రైమాసికం (అక్టోబర్ - డిసెంబర్)లోనే ఎక్కువ జిడిపి వృద్ధిరేటు నమోదైంది. రెండో త్రైమాసికంలో 5.6 శాతం వృద్ధిరేటు నమోదైతే.. చివరి త్రైమాసికంలో 6.2 శాతం మేర నమోదైంది. అయితే ఆర్‌బిఐ ఈ త్రైమాసికంలో 6.8 శాతం మేర జిడిపి వృద్ధి రేటు నమోదు కావొచ్చని అంచనా వేసింది. ఆర్‌బిఐ అంచనా కంటే తక్కువగానే జిడిపి నమోదైంది. ఇక 2024-25 సంవత్సరానికి వాస్తవ జిడిపి వృద్ధిరేటు 6.6 శాతం మేర నమోదు కావొచ్చని ఆర్‌బిఐ అంచనా వేసింది. జనవరి - మార్చి త్రైమాసికంలో 7.2 శాతం జిడిపి వృద్ధి చెందుతుందని ఆర్‌బిఐ అంచనా వేసింది.

# జాతీయం – అంతర్జాతీయం

## 90 శాతం భారతీయులకు విచక్షణాధికార వ్యయ శక్తి లేదు



న్యూఢిల్లీ : భారత్‌లో టాప్ పది శాతం మంది 1990లో జాతీయాదాయంలో 34 శాతాన్ని నియంత్రించారు. ఆ సంఖ్య 2025 నాటికి ఆ సంఖ్య 57.7 శాతానికి పెరిగింది. దేశ జనాభాలో 90 శాతం అంటే సుమారు వంద కోట్ల మంది భారతీయులకు సరకుల కొనుగోలుకు లేదా సేవలకు విచక్షణాధికార వ్యయ శక్తి లేదని వెంచ్ క్యాపిటల్ సంస్థ బ్లూమ్ వెంచర్స్ అధ్యయనాన్ని ఉటంకిటస్తూ మీడియా వార్తలు వెల్లడించాయి. బ్లూమ్ వెంచర్స్ రూపొందించిన 'ఇండస్ వ్యాలీ వార్షిక నివేదిక 2025'లో ప్రధానంగా ప్రస్తావించినట్లుగా భారత జనాభాలో టాప్ 10 శాతం వినియోగం, ఆర్థిక వృద్ధి పరంగా ప్రాథమిక కారకులుగా కొనసాగుతున్నారు. వారు మెక్సికో మొత్తం జనాభా సుమారు 1314 కోట్లకు సమానం. ఆ నివేదికకు సంబంధించిన బిబిసి విశ్లేషణ ప్రకారం, ఆసియాలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ భారత్‌లోని ఆ 'వినియోగ వర్గం' పరిమాణంలో విస్తరించడం లేదు గానీ మరింత సంపన్నులుగా మారుతున్నారు. అంటే ధనవంతులు మరింతగా ధనవంతులు అవుతున్నారన్న మాట. మొత్తంగా ధనికుల సంఖ్య స్తంభన స్థితిలో కొనసాగుతోంది. అదనంగా మరి 30 కోట్ల మంది వ్యక్తులను 'వర్ధమాన' లేదా 'ఆకాంక్షపూరిత' వినియోగదారులుగా వర్గీకరించారు. ఆ వ్యక్తులు ఇటీవల మరింతగా ఖర్చు చేస్తున్నారు కానీ తమ ఖర్చుల విషయంలో జాగ్రత్తగా ఉంటున్నారు. తాజా వినియోగ క్షీణత తీవ్రతరమైందని, అందుకు కొనుగోలు శక్తి పతనం మాత్రమే కాకుండా ఆర్థిక పొదుపు మొత్తాలు బాగా తగ్గడం, భారీ స్థాయిలో రుణభారం పెరుగుదల కూడా దోహదం చేశాయని ఆ నివేదిక పేర్కొన్నది. ఆ వినియోగ ధోరణులు భారత మార్కెట్ వ్యూహాన్ని తీర్చిదిద్దాయి. సామూహిత మార్కెట్ ఉత్పత్తులపై కాకుండా 'అధిక ధరల ఉత్పత్తుల'పై బ్రాండ్‌లు అంతకంతకు దృష్టి కేంద్రీకరిస్తున్నాయి. స్థిరాస్తి రంగంలో మార్పును కూడా నివేదిక ఎత్తిచూపింది. ఆ రంగంలో అందుబాటు ధరల్లో గృహాల నిర్మాణం మార్కెట్‌లో కేవలం 18 శాతంగా ఉంటున్నది. ఐదు సంవత్సరాల క్రితం అది 40 శాతంగా ఉండేది. ఇది ఇలా ఉండగా, ఈమధ్య కాలంలో కోల్డ్‌ప్లే, ఎడ్ షీరన్ నిర్వహించిన భారీ స్థాయి, టిక్కెట్లు పూర్తిగా అమ్ముడుపోయిన గాన కచేరీలను భారత్‌లో వృద్ధి చెందుతున్న 'అనుభవ ఆర్థిక వ్యవస్థ'కు తార్కాణంగా సూచిస్తున్నారు. ఈ నెలారంభంలో సమర్పించిన కేంద్ర బడ్జెట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మధ్య తరగతి వారి ఖర్చు శక్తిని పెంచేందుకు రూ. 12 లక్షల వరకు ఆర్జించే వ్యక్తులకు ఆదాయాపు పన్ను రాయితీని ప్రకటించారు. ఆ రిబేటు పన్ను చెల్లింపు పరిధిలో నుంచి సుమారు 92 శాతం మంది వేతన జీవులను మినహాయించినట్లయింది.



## విషమంగా పోప్ ఫ్రాన్సిస్ ఆరోగ్య పరిస్థితి

వాటికన్ సిటీ: పోప్ ఫ్రాన్సిస్ ఆరోగ్య పరిస్థితి చాలా విషమంగా ఉందని వాటికన్ తెలిపింది. పోప్‌ను యాంత్రిక వెంటిలేషన్‌లో చేర్చినట్లు వాటికన్ తెలిపింది. శ్వాసకోశ పరిస్థితి అకస్మాత్తుగా క్షీణించడంతో, ఆయనను యాంత్రిక వెంటిలేషన్‌లో చేర్చినట్లు వాటికన్ తెలిపింది. ప్రస్తుతం ఆయన కృత్రిమ శ్వాసలో ఉన్నారని వాటికన్ తెలిపింది. కానీ పోప్ ఆరోగ్య పరిస్థితి గురించి వాటికన్ మరిన్ని వివరాలను విడుదల చేయలేదు. పోప్ ఆరోగ్యం ఇతర రోజు మెరుగుపడిందని, ఆయన మంచం మీద నుండి లేచి కుర్చీలో కూర్చున్నారని నివేదించబడింది.

ఫిబ్రవరి 14న ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ కారణంగా పోప్ రోమ్‌లోని ఒక ఆసుపత్రిలో చేరారు. అప్పుడు పోప్ మూత్రపిండాల పనితీరు దెబ్బతింది. ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ మరియు చికిత్స కారణంగా కిడ్నీ ప్రభావితమైంది.

## పన్ను వేస్తే తక్షణ ప్రతిఘటన

ఒట్టావా: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మంగళవారం నుండి మెక్సికో, కెనడా నుండి దిగుమతులపై 25 శాతం సుంకం విధిస్తారు. ఈ దేశాలతో సహా అమెరికా ఉత్పత్తులపై ప్రతీకార సుంకాలు ఏప్రిల్ 2 నుండి అమల్లోకి వస్తాయి. సోషల్ మీడియా ద్వారా ఈ ప్రకటన చేశారు. అదే సమయంలో కెనడాపై అన్యాయమైన పన్నులు విధిస్తే దెబ్బకు దెబ్బ తీస్తామని ప్రధాన మంత్రి జస్టిన్ ట్రూడో హెచ్చరించారు. అదనపు సుంకాలు విధించకుండా ఉండటానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని కూడా ట్రూడో చెప్పారు. అమెరికాలోకి చట్టవిరుద్ధంగా దిగుమతి చేసుకునే ఫెంటానిల్ డ్రగ్‌లో ఒక శాతం మాత్రమే కెనడా నుండి వస్తుంది. అక్రమ మాదకద్రవ్యాల అక్రమ రవాణాను నిరోధించడానికి సరిహద్దు నియంత్రణలను కఠినతరం చేశారు. అయితే, అమెరికా ఎదుర్కొంటున్న అన్ని సమస్యలకు కెనడా బాధ్యత వహించదని ఆయన అన్నారు. అమెరికాకు మాదకద్రవ్యాలు, వలసదారుల అక్రమ రాకపోకలను నిరోధించే పేరుతో ట్రంప్ సరిహద్దు దేశాలపై భారీ పన్ను భారాన్ని విధిస్తున్నారని ఆయన అన్నారు.

## ఇయు కమిషన్ చీఫ్‌తో మోడీ భేటీ

యూరోపియన్ యూనియన్ కమిషన్ చీఫ్ ఉర్సులా వాన్ డెర్ లేయన్‌తో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పెండింగ్‌లో ఉన్న ద్వైపాక్షిక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని (ఎఫ్‌టిఎ)ను ఈ ఏడాది చివరి నాటికి ముగించే దిశగా చర్చలు జరిపామని మోడీ తెలిపారు. అలాగే నూతన వ్యూహాత్మక భద్రత, రక్షణ భాగస్వామ్య ఒప్పందంపై కూడా చర్చించినట్లు చెప్పారు. భారత్-ఇయుల మధ్య సంబంధం సహజమైనది, సేంద్రీయమైనదని మోడీ ఈ సందర్భంగా అభివర్ణించారు. ప్రజాస్వామ్య విలువులు, ఉమ్మడి నమ్మకంపై ఈ బంధం ఆధారపడి ఉంటుందని చెప్పారు. ఉర్సులా వాన్ డెర్ లేయన్ మాట్లాడుతూ ఆర్థిక సమస్యలు, సాంకేతిక సహకారం, భద్రత, రక్షణ వంటి అంశాలపై చర్చించినట్లు తెలిపారు. ప్రస్తుతం నెలకున్న భౌగోళిక, రాజకీయ సందర్భం నేపథ్యంలో భారత్‌తో నిర్ణయాత్మక చర్యను కోరుకుంటున్నట్లు చెప్పారు.

21 మంది కమిషనర్లతో కూడిన యూరోపియన్ యూనియన్ ప్రతినిధి బృందంతో కలిసి ఉర్సులా వాన్ డెర్ లేయన్ ప్రస్తుతం భారత్‌లో పర్యటిస్తున్నారు. ఒక దేశంలో ఇంత భారీ బృందంతో ఇయు కమిషన్ చీఫ్ పర్యటన జరపడం ఇదే మొదటిసారి. ఈ పర్యటన భారత్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉన్న ఇయు మధ్య సంబంధాలకు కొత్త ఊపును తీసుకొస్తుందని భావిస్తున్నారు. శుక్రవారం సమావేశంలో రష్యాపై ఆంక్షలపై ఎటువంటి చర్చలు జరగలేదని కేంద్ర విదేశాంగ శాఖ అధికారులు తెలిపారు. అయితే ఈ



భేటీ ఉక్రెయిన్ వివాదంపై విస్తృతమైన చర్చలు జరిగినట్లు ఇయు అధికారి ఒకరు చెప్పారు.

స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టిఎ)పై భారత్-ఇయు మధ్య 2007లో తొలిసారిగా చర్చలు జరిగాయి. 2022లో పున:ప్రారంభమయ్యాయి. అయినా ఇప్పటి వరకూ ఎలాంటి పురోగతి లేదు.

## బంగ్లా పాఠ్యాంశాల్లో మార్పులు.. ఇందిర ఫోటో తొలగింపు ..

బంగ్లాదేశ్ నేషనల్ కరికులమ్ అండ్ టెక్ట్ బుక్ బోర్డు రానున్న విద్యా సంవత్సరానికి సంబంధించి పాఠశాల విద్య పాఠ్యాంశాల్లో కీలక మార్పులు చేసింది. పాఠ్య పుస్తకాల్లోంచి మాజీ ప్రధాని షేక్ హసీనా అనే పేరును పూర్తిగా తొలగించింది. దీంతోపాటు బంగబంధు షేక్ ముజిబుర్ రెహమాన్, భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చిత్రాలను కూడా తొలగించింది. బంగ్లా స్వాతంత్ర్య ఉద్యమంలో భారత్ పాత్రను తగ్గిస్తూ కొత్త పుస్తకాల్లో మార్పులు చేసింది. 1972 ఫిబ్రవరి 6న కోల్‌కతా ర్యాలీలో అప్పటి భారత ప్రధాని ఇందిరాగాంధీ , ముజిబుర్ రెహమాన్ పాల్గొని ప్రసంగించారు. ఆ తర్వాత అదే ఏడాది మార్చిలో ఇందిరాగాంధీ ఢాకాలో పర్యటించారు. ఈ రెండు సంఘటనలకు సంబంధించిన ఫోటోలు ఇప్పటివరకు చరిత్ర పుస్తకాల్లో ఉండగా, సవరించిన పాఠ్యాంశాల్లో వీటిని తొలగించారు. అయితే 1971 నాటి యుద్ధంలో భారత ఆర్మీ ముక్తివాహిని పాల్గొన్న అంశాలు, ఆ ఏడాది డిసెంబర్ 16న పాక్‌సైన్యం లొంగిపోయిన దృశ్యాలను కొత్త సిలబస్‌లో కొనసాగించారు. ఇక బంగ్లాదేశ్‌కు స్వాతంత్ర్యం రావడానికి భారత్ కారణమంటూ గతంలో దేశ చరిత్రలో పేర్కొన్నారు. తాజా సవరణలో ఈ అంశాన్ని మార్చారు. తొలుత భూటాన్ తమకు సాయం చేసిందని పేర్కొన్నారు. అంతకు ముందు అన్ని పాఠ్య పుస్తకాల వెనుక పేజీలో మాజీ ప్రధాని షేక్ హసీనా సందేశం ఉండగా, కొత్త పుస్తకాల్లో దాన్ని తొలగించారు. ఆమె తండ్రి రెహమాన్ నాయకత్వాన్ని కీర్తిస్తూ రాసిన అంశాలను కూడా తగ్గించారు.దాని స్థానంలో స్వాతంత్ర్య



ఉద్యమంలో పాల్గొన్న ఇతర రాజకీయ నేతల ప్రస్తావనను తాజా సవరణలతో ప్రైమరీ, సెకండరీ. ఉన్నత విద్యకు సంబంధించిన 441 పుస్తకాల్లో మార్పులు చేయాల్సివస్తోంది. 2025 విద్యా సంవత్సరానికి గాను 40 కోట్లకు పైగా కొత్త పుస్తకాలను ముద్రించ నున్నట్టు తాత్కాలిక ప్రభుత్వం లోని విద్యాశాఖ అధికారులు వెల్లడించారు. దీనిపై ఎన్‌సిటిబీ ఛైర్‌పర్సన్ రీజుల్ హసన్ మాట్లాడుతూ 2012 కరికులమ్ ఫ్రేమ్‌వర్క్‌కు అనుగుణంగా సవరణలు చేసినట్టు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని మార్పులు తీసుకురానున్నట్టు పేర్కొన్నారు.

## పూణే అత్యాచార సంఘటన.. 75 గంటలు గాలించాక నిందితుని అరెస్ట్



పుణె: స్వర్గేట్ బస్‌స్టాండ్ వద్ద ఆగిఉన్న ఆర్టీసీ బస్సులో 26 ఏళ్ల యువతిపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడు 37 ఏళ్ల దత్తాత్రే రామ్‌దాస్ గాడేను 75 గంటల పాటు గాలించి గురువారం రాత్రి పోలీస్‌లు పట్టుకోగలిగారు. మంగళవారం తెల్లవారు జామున 5.30 గంటల ప్రాంతంలో నేరం జరిగినప్పటి నుంచి నిందితుడు పరారీలో ఉన్నాడు. గుణత్ గ్రామానికి చెందిన రామ్‌దాస్‌ను పట్టుకోడానికి పోలీసులు 13 బృందాలు ఏర్పాటు చేశారు. అతడి జాడ కనుక్కోడానికి పూణే లోని శ్రీరూర్ తాలూకాలో డ్రోన్లు, జాగిలాల సాయంతో గాలించారు. నిందితుడి స్వగ్రామం గుణత్ లోని చెరకు తోడల్లో దాక్కుని ఉండవచ్చని సోదాలు చేశారు. దాదాపు 100 మంది పోలీస్‌సిబ్బంది ఇందులో పాల్గొన్నారు.నిందితుని ఆచూకీ ఇచ్చిన వారికి రూ. లక్ష బహుమతి కూడా ప్రకటించారు. నిందితుడి ఫోటో కూడా విడుదల చేశారు. ఈ క్రమంలో గురువారం అర్ధరాత్రి నిందితుడికి ఆకలేసి ఒక ఇంటికి వెళ్లాడు. ఆ ఇంట్లోని వ్యక్తి నిందితుడిని గుర్తు పట్టి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అరెస్ట్ జరిగింది. నిందితుడు రామ్‌దాస్ నేర చరిత్ర బయటపడింది. 2019లో ఓ టాక్సీ కొనుగోలు చేసిన దగ్గర నుంచి పుణె అహల్యనగర్ మార్గంలో టాక్సీ తిప్పుతున్నట్టు విచారణలో తేలింది. అయితే అప్పటి నుంచి అతడు నగలతో కనిపించిన పలువురు వృద్ధులను తన ట్యాక్సీలో ఎక్కించుకుని నిర్జన ప్రదేశానికి తీసుకెళ్లి బెదిరించి, దోపిడీలకు పాల్పడేవాడని పోలీసులు తెలిపారు. నిందితుడిపై దొంగతనం, దోపిడీ, చైన్‌స్నాచింగ్, మొదలైన పలు కేసులు ఉన్నట్టు గుర్తించామన్నారు.

2019 లో ఓ నేరం కేసులో జైలు శిక్ష అనుభవించి ప్రస్తుతం బెయిలుపై బయట ఉన్నట్టు పోలీసులు చెప్పారు. తరచుగా స్వర్‌గేటు బస్టాండ్ వద్ద తిరుగుతూ , అక్కడికి వచ్చిన ప్రయాణికులకు తనకు తానుగా పోలీస్‌గా పరిచయం చేసుకునే వాడని అన్నారు. యువతిపై అత్యాచారానికి ముందు కూడా తనను పోలీస్‌గా పరిచయం చేసుకొని అక్క అని సంబోధిస్తూ నమ్మించాడని పేర్కొన్నారు.

## ఉత్తరాఖండ్ సిఎం ఏరియల్ సర్వే

చమోలీ: శుక్రవారం ఉత్తరాఖండ్‌లో చమోలి జిల్లాలో సరిహద్దు గ్రామం మానా సమీపంలో భారీ హిమపాతం కురిసింది. దీనివల్ల రహదారి నిర్మాణ పనుల్లో ఉన్న 55 మంది కార్మికులు మంచులో చిక్కుకుపోయారు. వీరిలో 47 మందిని రెస్క్యూ సిబ్బంది రక్షించారు. మరో ఎనిమిది మంది కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. శనివారం కూడా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. నేడు హిమపాత ప్రాంతాలను ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి ఏరియాల్ సర్వే నిర్వహించారు. అలాగే ఈరోజు ఉదయం ఆయన జోష్‌మఠ్‌కి చేరుకున్నారు. గాయపడిన బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్



(బిఆర్‌వో) కార్మికులను ఆయన కలుసుకున్నారు. వారిని చికిత్స కోసం జోష్‌మఠ్ మిలటరీ ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేశారు. కాగా, శుక్రవారం మంచులో చిక్కుకున్న ఎనిమిది కార్మికులను రక్షించేందుకు కేంద్రం సహాయంతో నాలుగు ఆర్మీ హెలికాప్టర్లు వచ్చాయని, సహాయక చర్యలు ప్రారంభించాయని చమోలి జిల్లా మెజిస్ట్రేట్ సందీప్ తివారి శనివారం వెల్లడించారు.

## ఈశా ఫౌండేషన్‌కు సుప్రీంలో ఉపశమనం

న్యూఢిల్లీ : వెల్లియన్‌గిరి కొండ దిగువన సరైన పర్యావరణ అనుమతి లేకుండా భవనాల నిర్మాణంపై జగ్గీ వాసుదేవ్ సారథ్యంలోని ఈశా ఫౌండేషన్‌కు తమిళనాడు కాలుష్య నివారణ బోర్డు (టిఎన్‌పిసిబి) జారీ చేసిన నోటీసులను రద్దు చేసిన మద్రాసు హైకోర్టు ఉత్తర్వులపై జోక్యానికి సుప్రీం కోర్టు శుక్రవారం నిరాకరించింది. కోయంబత్తూరు వెల్లియన్‌గిరి కొండలో నిర్మించిన ఈశా ఫౌండేషన యోగా, ధ్యాన కేంద్రంపై నిర్బంధ చర్య ఏదీ ఉండరాదని సుప్రీం కోర్టు న్యాయమూర్తులు సూర్య కాంత్‌బీ ఎన్ కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం ఆదేశించింది. కాలుష్య నియంత్రణ బోర్డు జారీ చేసిన పర్యావరణ నిబంధనలు, ఆదేశాలు అన్నిటినీ యోగ, ధ్యాన కేంద్రం పాటిస్తుందని బెంచ్ తెలియజేసింది. యోగ, ధ్యాన కేంద్రాన్ని విస్తరించే పక్షంలో సముచిత ప్రాధికార సంస్థ ముందస్తు అనుమతి తీసుకోనున్నట్లు బెంచ్ తెలిపింది. అయితే, ఈ ఉత్తర్వు అక్రమ నిర్మాణం క్రమబద్ధీకరణకు ఆనవాయితీని సృష్టించబోదని, కేసు విలక్షణ వాస్తవాలు, పరిస్థితుల దృష్ట్యా ఈ ఉత్తర్వు జారీ చేయడమైందని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. కోయంబత్తూరులో ఈశా ఫౌండేషన్ ఏర్పాటు చేసినవి విద్య కేటగరీ కిందనకు వస్తాయని పేర్కొంటూ హైకోర్టు 2022 డిసెంబర్ 14న టిఎన్‌పిసిబి నోటీసును కొట్టివేసింది. 2021 నవంబర్ 19న బోర్డు జారీ చేసిన నోటీసును హైకోర్టు కొట్టివేసి, ఈశా ఫౌండేషన్ పిటిషన్‌ను అనుమతించింది. ముందస్తు పర్యావరణ అనుమతి లేకుండా వెల్లియన్‌గిరి కొండ దిగువన భవనాల నిర్మాణంపై బోర్డు సంజాయిషీ నోటీస్ జారీ చేసింది.

## అవసరమైన అన్ని ప్రతిఘటనా చర్యలు తీసుకుంటాం

బీజింగ్ : అమెరికా తాజాగా విధించే టారిఫ్‌లపై అవసరమైన అన్ని ప్రతిఘటనా చర్యలు తీసుకుంటామని చైనా స్పష్టం చేసింది. ఈ మేరకు చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ శుక్రవారం ఒక ప్రకటన జారీ చేసింది. చైనా దిగుమతులపై అదనంగా 10శాతం టారిఫ్‌లు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడింది. కెనడా, మెక్సికో దిగుమతులపై 25శాతం టారిఫ్‌లతో పాటు చైనా దిగుమతులపై అదనంగా 10శాతం టారిఫ్‌లు విధిస్తామని ట్రంప్ చెప్పారు. అమెరికా ఇలాంటి బెదిరింపులకు దిగడాన్ని చైనా తీవ్రంగా వ్యతిరేకిస్తోందని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి లిన్ జియాన్ శుక్రవారం చెప్పారు. ఫెంటనిల్ అంశాన్ని సాకుగా చూపిస్తూ అదనంగా పది శాతం సుంకాలకు దిగుతోందని ఆయన విమర్శించారు. చైనాను బ్లాక్‌మెయిల్ చేయడానికి, ఒత్తిడి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని, కానీ చైనా ఇదంతా చూస్తూ వూరుకోదని, చట్టబద్ధమైన తన ప్రయోజనాలను పరిరక్షించుకోవడానికి అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటామని చెప్పారు. అయితే ఇటువంటి వాణిజ్య టారిఫ్‌ల యుద్ధంలో విజేత అంటూ ఎవరూ వుండరని చైనా పదే పదే చెబుతున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అమెరికా ఏకపక్షంగా విధించే ఈ టారిఫ్‌లు ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనలను తీవ్రంగా ఉల్లంఘిస్తున్నాయన్నారు. ఇరు దేశాల ప్రజల ప్రయోజనాలతో పాటూ మొత్తంగా ప్రపంచ ప్రయోజనాలను కూడా ఇవి దెబ్బతీస్తాయన్నారు. ఫెంటనిల్ అనేది అమెరికా సొంత సమస్య అని ఆయన వ్యాఖ్యానించారు. అయినా కూడా ఫెంటనిల్ సమస్యపై అమెరికా స్పందనకు మానవతా దృక్పథంతో చైనా మద్దతునిచ్చిందన్నారు. ఒత్తిడి తీసుకురావడం, బలవంతపెట్టడం, బెదిరింపులకు దిగడం వంటి చర్యలు చైనాతో వ్యవహారానికి సరైన మార్గం కాదని అన్నారు. పరస్పర గౌరవం అన్న మౌలికాంశాన్ని వదిలిపెట్టి ఇటువంటి చర్యలకు దిగడాన్ని ఆయన ఖండించారు.

## అమెరికా-యుకెల మధ్య

### సుంకాలు లేని వాణిజ్య ఒప్పందం



బ్రిటన్ ప్రధాన మంత్రి కీర్ స్టార్మర్ తో సమావేశంలో అమెరికా-యుకె 'నిజమైన వాణిజ్య ఒప్పందం'కు డోనాల్డ్ ట్రంప్ తలుపులు తెరిచారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ ఈరోజు సాయంత్రం డొనాల్డ్ ట్రంప్‌తో సమావేశమవడానికి ముందు సర్ కీర్ స్టార్మర్ వైట్ హౌస్ పర్యటన జరిగింది. ప్రధాన మంత్రి సర్ కీర్ స్టార్మర్‌తో సమావేశం తర్వాత డోనాల్డ్ ట్రంప్ సుంకాలు లేకుండా US-UK వాణిజ్య ఒప్పందానికి తలుపులు తెరిచారు. సోమవారం ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ సొంత పర్యటన తర్వాత, ఉక్రెయిన్‌లో శాశ్వత శాంతిని నిర్ధారించడానికి ప్రారంభించిన యూరోపియన్ ఆకర్షణ దాడిలో భాగంగా, సర్ కీర్ నిన్న వైట్ హౌస్‌లో అమెరికా అధ్యక్షుడిని కలిశారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ నేడు వాషింగ్టన్‌కు స్వయంగా వెళ్లనున్న నేపథ్యంలో ఇది జరిగింది. వాషింగ్టన్‌లో "స్టార్మర్ ది చార్మర్"తో జరిగిన కీలక సమావేశం తర్వాత, చాలా కాలంగా ఎదురుచూస్తున్న UK-US వాణిజ్య ఒప్పందం యొక్క అవకాశాన్ని డొనాల్డ్ ట్రంప్ తిరిగి టేబుల్‌పైకి తెచ్చారు. సుంకాలు లేని "నిజమైన ఒప్పందం"కి "చాలా మంచి అవకాశం" ఉందని అమెరికా అధ్యక్షుడు అన్నారు.ఇది అతను ఇతర దేశాలపై విధించినది. కానీ టోరీల క్రింద అటువంటి ఒప్పందాన్ని కుదుర్చుకోవడానికి గతంలో చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. ఆహార ప్రమాణాలు మరియు NHS వంటి కీలకమైన చర్చించారు.

# చక్కని ఆరోగ్యం

## థైరాయిడ్ ఫంక్షన్స్ మెరుగుదలను మందులకన్నా ఎక్కువగా ప్రోత్సహించే అద్భుతమైన సహజసిద్ధ మూలికలు

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): మెడ వెనుక భాగంలో ఉండే ఎండోక్రైన్ గ్రంధిని థైరాయిడ్ గ్రంధి అని కూడా అంటారు. దీని ముఖ్య పని శరీరానికి అవసరమైన మోతాదులో థైరాయిడ్ హార్మోన్లను తయారుచేసి రక్తంలోకి స్రవించడం. క్రమంగా శరీరంలోని ప్రతి కణజాలంతోనూ కలుస్తుంది. థైరాయిడ్ హార్మోన్లు శరీరం, శక్తిని ఉపయోగించుకోడానికి, శరీరం వెచ్చగా ఉండడానికి, మెదడు, గుండె, మరియు ఇతర అంతర్గత మరియు బాహ్య అవయవాలను సరిగ్గా పనిచేసేలా చేయడంలో పనితీరుని ప్రదర్శిస్తాయి.

థైరాయిడ్ గ్రంధి అసమతుల్యానికి లోనైపుడు, ఈ గ్రంధి, అతి తక్కువగా లేదా అధికంగా థైరాయిడ్ హార్మోన్లను ఉత్పత్తి చేస్తుంది. క్రమంగా బరువు తగ్గడం లేదా బరువు పెరుగుట, అలసట మరియు విశ్రాంతి లేకపోవడం వంటి అనేకములైన సమస్యలకు దారితీస్తుంది. ఈ థైరాయిడ్ సమస్య పిల్లలు కలుగకపోవడానికి గల కారణాల్లో ఒకటిగా కూడా ఉంది.ప్రధానంగా రెండు థైరాయిడ్ లోపాలు ఉంటాయి. అవి వరుసగా హైపో థైరాయిడిజం మరియు హైపర్ థైరాయిడిజం. థైరాయిడ్ గ్రంధి శరీరంలోని జీవక్రియలు నిర్వహించడంలో తగినంత థైరాయిడ్ హార్మోన్ ఉత్పత్తి చేయలేనప్పుడు హైపోథైరాయిడిజం వస్తుంది. క్రమంగా శరీరం పనితీరు నెమ్మది%శీ%చటానికి కారణమవుతుంది, జీవక్రియలతో సహా. థైరాయిడ్ గ్రంధి అధిక మోతాదులో థైరాయిడ్ హార్మోన్ ఉత్పత్తి చేసినప్పుడు, హైపర్ థైరాయిడిజం వస్తుంది. ఇది శరీరం పనితీరును వేగవంతం చేయడానికి కారణమవుతుంది, జీవక్రియ మరియు హృదయ స్పందనల రేటుతో సహా.థైరాయిడ్ రుగ్మత యొక్క సంకేతాలు మరియు లక్షణాలు తరచూ మారుతూ ఉంటాయి. కానీ అవి సాధారణంగా అలసట, ఆకలి మార్పులు, అధిక కొలెస్ట్రాల్ స్థాయిలు, జుట్టు నష్టం, శరీర ఉష్ణోగ్రతల అసమతౌల్యం, నిద్రలేమి, మెడలో అసాధారణ అమరికలు, గొంతు మారడం మొదలైనవి ఉంటాయి. మీరు థైరాయిడ్ స్థితిలో బాధపడుతున్నారని మీకు అనుమానం వస్తే, తక్షణం వైద్యుని సంప్రదించడం మంచిది. పరీక్షల ప్రకారం, అవసరాన్ని ఉద్దేశించి మందులను సిఫార్సు చేయడం జరుగుతుంది. వీటితో పాటు కొన్ని గృహ చిట్కాలను అవలంబించడం ద్వారా, త్వరలోనే మీ థైరాయిడ్ స్థాయిలలో సమతుల్యత ఏర్పడడం గమనించవచ్చు. థైరాయిడ్ ఉన్నవారు కనీసం 3-6 నెలలకు ఒకసారైనా థైరాయిడ్ స్థాయిల పర్యవేక్షణకోసం రక్తపరీక్షలు చేయించుకోవలసిన అవసరం ఉంటుంది.థైరాయిడ్ ఫంక్షన్స్ మెరుగుదలను మందులకన్నా ఎక్కువగా ప్రోత్సహించే అద్భుతమైన సహజసిద్ధ మూలికలు:థైరాయిడ్ ఫంక్షన్స్ మెరుగుదలను మందులకన్నా ఎక్కువగా ప్రోత్సహించే అద్భుతమైన సహజసిద్ధ మూలికలు 1. బ్లాడర్‌ర్యాక్ఈ హెర్బ్ ఒక హాస్యాస్పద పేరును కలిగి ఉండడం మాత్రమే కాకుండా, థైరాయిడ్ హార్మోనుల లోపంతో భాదపడుతున్న వారికి సరైన మోతాదులో అయోడిన్ అందివ్వడం ద్వారా, అద్భుతమైన ప్రయోజనాలను అందివ్వగలదని చెప్పబడింది. అయోడిన్ అనేది థైరాయిడ్ గ్రంధి ఉత్తమంగా పనిచేసేలా చేయగలిగే అత్యంత ముఖ్యమైన పోషకాలలో ఒకటి. బ్లాడర్‌ర్యాక్ వినియోగం, శరీరం యొక్క జీవక్రియలను పునర్నిర్వహించుటకు, మరియు



థైరాయిడ్ గ్రంధిని చైతన్యవర్చడానికి సహాయపడుతుంది. 2. ఫ్లాక్స్ సీడ్స్(అవిసెగింజలు)అవిసె గింజలు జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి, మరియు జీవక్రియలు సక్రమంగా పని చేయడానికి ప్రసిద్ధి చెందింది. కానీ థైరాయిడ్ గ్రంధి నిర్వహణలో కూడా ఒక గొప్ప మూలికగా ఉంది

. ముఖ్యంగా నిస్తేజమైపోయిన థైరాయిడ్ గ్రంధిని తిరిగి ఉత్తేజపరచుటకు, క్రమంగా థైరాయిడ్ హార్మోనుల విడుదలను క్రమబద్దీకరించేందుకు అద్భుతంగా పని చేయగలదు. రోజులో ఒక టేబుల్ స్పూన్ అవిసె గింజలు తీస్కోవడం ద్వారా ఉత్తమ ఫలితాలు పొందగలరని చెప్పబడినది. 3. లికోరైస్ఒక క్రియారహిత థైరాయిడ్ గ్రంధి ఎల్లప్పుడూ శరీరానికి అలసటను కలిగించవచ్చు. కావున థైరాయిడ్ తిరిగి పనిచేసే క్రమంలో లికోరైస్ సహాయపడగలదని చెప్పబడింది. శరీరంలో శక్తిని పెంచడంతో పాటు, థైరాయిడ్ హార్మోన్ నియంత్రణను ప్రోత్సహించడానికి కూడా లికోరైస్ సహాయపడుతుంది.

కొన్ని రకాల థైరాయిడ్ క్యాన్సర్ల పెరుగుదలను అడ్డుకునే సామర్థ్యాన్ని కలిగి ఉన్న సమ్మేళనంగా కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి – లైకోరైస్, గ్లిసర్హెటినిక్ యాసిడ్ కలిగి ఉంటుంది..4. ఈవెనింగ్ ప్రిమ్రోస్ఈ మూలిక ఒక నిస్తేజానికి లోనవుతున్న థైరాయిడ్ యొక్క లక్షణాలను నిర్వహించడానికి సహాయపడుతుంది. ఇది జుట్టు నష్టం తగ్గించడానికి మరియు బహిష్టు ఉధృతిని తగ్గించడానికి సహాయపడుతుంది. ఒక టీ రూపంలో ఈ మూలికను తీసుకోవడం ద్వారా అత్యంత ప్రయోజనకరమైనదిగా భావించబడుతుంది 5. ఎచినాసియాఈ మూలిక శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచే లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. థైరాయిడ్ ఆరోగ్యాన్ని ప్రోత్సహించడానికి ఎంతగానో దోహదపడుతుంది. ముఖ్యంగా హైపర్ థైరాయిడిజం ఉన్నవారు ఈ మూలిక వేర్లను ఉపయోగించడంద్వారా మంచి ఫలితాలను పొందగలరని చెప్పబడింది. దీని వేర్లను మరిగించి "టీ" గా తీసుకోవడం మంచిది.

6. లెమన్-బామ్ (నిమ్మజాతి కాదు)లెమన్-బాం మింట్ జాతికి చెందిన మూలికగా చెప్పబడింది. మరియు ఇది శరీరానికి ఉపశమనం ఇవ్వగలిగే మంచి మూలికగా పరిగణించబడుతుంది. థైరాయిడ్ గ్రంధి మీద నేరుగా పనిచేసే స్వభావాన్ని కలిగి ఉన్నందున, శరీరంలోని థైరాయిడ్ హార్మోన్ క్రమబద్ధీకరించడంలో చక్కగా పనిచేస్తుంది. ముఖ్యంగా ఎక్కువగా విడుదల అవుతున్న థైరాయిడ్ హార్మోన్ నియంత్రించడంలో సహాయపడగలదు. అనగా హైపర్ థైరాయిడిజం ఉన్నవారికి సూచించదగిన మూలికగా చెప్పబడింది. క్రమంగా థైరాయిడ్ గ్రంధి యొక్క పనితీరును సాధారణీకరించడానికి సహాయపడుతుంది. 7. నేటిల్‌దీనిలోని అధిక అయోడిన్ నిక్షేపాలు, మొత్తం థైరాయిడ్ ఆరోగ్యానికి సహాయపడగలదు. ఇది అయోడిన్ లోపాన్ని తగ్గిస్తుంది. దీనిని టీ రూపంలో తీసుకోవడం ఉత్తమంగా సూచించబడింది. 8. అల్లంఅల్లంలో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి, మరియు థైరాయిడ్ గ్రంధి ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం, దీని ప్రభావాల్లో ఒకటి. అల్లం, జింక్, మెగ్నీషియం మరియు పొటాషియం వంటి పోషకాలలో అధికంగా ఉంటుంది – ఇవి థైరాయిడ్ గ్రంధి చక్కగా పనిచేసేందుకు దోహదపడే పోషకాలుగా ఉన్నాయి. కొద్దిపాటి సేంద్రీయ ముడి తేనెతో కలిపి అల్లం టీ తీసుకోవడం ద్వారా, మంచి ప్రయోజనాలను పొందగలరు.ఈ వ్యాసం మీకు నచ్చినట్లయితే మీ ప్రియమైన వారితో పంచుకోండి. ఇటువంటి అనేక ఆసక్తికర, ఆహార, ఆరోగ్య, జీవన శైలి, ఆధ్యాత్మిక, వ్యాయామ, లైంగిక తదితర సంబంధిత విషయాల కోసం బోల్డ్స్కై పేజీని తరచూ సందర్శించండి. ఈ వ్యాసంపై మీ అభిప్రాయాలను, వ్యాఖ్యలను క్రింద వ్యాఖ్యల విభాగంలో తెలియజేయండి.

## మధుమేహ నియంత్రణ నుండి శరీరాన్ని డిటాక్స్ చేయడం వరకు అద్భుతప్రయోజనాలను కలిగి ఉన్నపనస పండు విశిష్టతలు.




హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): శ్రీలంక మరియు బంగ్లాదేశ్ యొక్క జాతీయ పండుగా, కేరళ మరియు తమిళనాడు రాష్ట్రాలకు రాష్ట్రీయ పండుగా, ఉన్న పనస పండు యొక్క శాస్త్రీయ నామం ఆర్టుకార్పస్ హెటొరోఫిల్లస్. జాక్ ఫ్రూట్ అని ఆంగ్లనామం ఉన్న ఈ పండును, జాక్ ఫ్రూట్, జాక్, జాక్ ట్రీ లేదా ఫెన్నే అని పిలుస్తుంటారు. ఇది ఎక్కువగా ఉష్ణమండల ప్రాంతమైన భారతదేశంలో ఎక్కువగా పండుతుంది. ఇది మోరేసియే కుటుంబానికి చెందిన ఆంజియోపెర్మ్ రకానికి చెందింది. ఇది అత్తి, మల్బరీ, బ్రెడ్ఫ్రూట్, మొదలైన వాటిని తన కుటుంబంలో కలిగి ఉంటుంది.ఇది 80 నుండి 90 సెంటీమీటర్ల పొడవు మరియు 40 నుండి 50 సెంటీమీటర్ల వ్యాసం కలిగి, అత్యధికంగా 50 కిలోల బరువును కలిగివున్న భారీ వృక్ష సంపదగా పేరెన్నిక గలదిగా ఉంది.ఇక్కడ ఈ పనస పండు సంబంధించిన కొన్ని ఇతర ఔషధ విలువల గురించి పొందుపరచడం జరిగినది:మధుమేహ నియంత్రణ నుండి శరీరాన్ని డిటాక్స్ చేయడం వరకు అద్భుతప్రయోజనాలను కలిగి ఉన్న ''పనస పండు '' విశిష్టతలు. 1. రక్తపోటును నియంత్రిస్తుంది:ఎలక్ట్రోలైట్లతో ఫ్లూయిడ్స్ స్థాయిలని నిర్వహించడానికి శరీరానికి పొటాషియం అత్యవసరమైన మూలకంగా ఉంటుంది. పనసపండు సోడియం స్థాయిలని నియంత్రించే పొటాషియం యొక్క నిల్వలను సమృద్ధిగా కలిగి ఉంటుంది. అందువల్ల రక్తపోటు స్థాయిలను క్రమబద్దీకరించగలదు. 2. క్యాన్సర్ నిరోధిస్తుంది:శరీరంలోని స్వేచ్ఛా రాశులు (ఫ్రీ రాడికల్స్) ఆక్సీకరణ ఒత్తిడి కారణంగా ఉత్పత్తి చేయబడతాయి మరియు %ణచీూ% దెబ్బతినటం వల్ల కాన్సర్ సెల్స్ ఉత్పత్తికి సరైన పర్యావరణాన్ని అందిస్తుంది. పనసపండులో అనామ్లజనకాలు, ఫ్లేవనాయిడ్స్, మరియు ఫైటో న్యూట్రియంట్స్ వంటివి కలిగి ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని నివారించడం ద్వారా క్యాన్సర్ రాకుండా అడ్డుకోగలదు.

మధుమేహ నియంత్రణ నుండి శరీరాన్ని డిటాక్స్ చేయడం వరకు అద్భుతప్రయోజనాలను కలిగి ఉన్న "పనస పండు " విశిష్టతలు. 3. బోన్ హెల్త్ మెరుగుపరుస్తుంది:పనసపండు పాల కన్నా అధిక మోతాదులో కాల్షియం స్థాయిలను కలిగి ఉంటుంది. ఇది మూత్రపిండాల ద్వారా కాల్షియం నష్టాన్ని నిరోధిస్తుంది కూడా. దీనికి కారణం పనసపండులో పొటాషియంనిల్వలు. ఇది విటమిన్-సి ను కలిగి ఉంటుంది, ఇది కాల్షియంను సంగ్రహించటానికి సహాయపడుతుంది. క్రమంగా, ఎముక సాంద్రత పెరుగుతుంది. 4. నాడీ వ్యవస్థకు మంచిది:అరటి మరియు మామిడి కంటే నియాసిన్ మరియు థయామిన్ల అధిక నిల్వలు, పనసపండులో ఉంటాయి. క్రమంగా అథ్లెట్లకు ఒక శక్తి ఆహారంగా పనిచేస్తుంది, మరియు దాని వినియోగం కండరాల బలహీనతను, శారీరక మరియు మానసిక అస్వస్థత మరియు ఒత్తిడిని నిరోధిస్తుంది. ఎందుకంటే నరాల కణజాలానికి మరియు కండరాల పటిష్టతకు అవసరమైన పోషకాల నిల్వలు ఉంటాయి కాబట్టి.5. మధుమేహం నివారణిగా:డయాబెటీస్ శరీరంలో హైపోగ్లైసెమిక్ ప్రభావాలను కలిగి ఉంటుంది. రోగులలో గ్లూకోస్ టాలరెన్స్ పెరుగుదలను పెంచే సామర్థ్యాన్ని కలిగిఉన్నందున, మధుమేహం నివారించడానికి సహాయపడే ఔషధాన్ని తయారు చేయడంలో దీనిని వినియోగిస్తారని చెప్పబడింది. 6. కడుపు నొప్పి నివారిణిగా:పనసపండు వ్యతిరేక వ్రణోత్పత్తి లక్షణాలను కలిగి ఉంటుంది. యాంటిసెప్టిక్స్, మరియు వాపు నిరోధక%శీ%గా పనిచేయడం ద్వారా జీర్ణ సమస్యలను నివారించటానికి అద్భుత లక్షణాలు ఉన్న పండుగా చెప్పబడుతుంది. 7. వృద్ధాప్య చాయలను తొలగించడం, చర్మాన్ని మెరుగుపరచడంలో:పనసపండు మెలనిన్ ఉత్పత్తిని నిరోధించే లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది ఎటువంటి చర్మ సమస్యలైనా తగ్గించగలిగే లక్షణాలను కలిగి ఉంటుంది. ప్రధానంగా గాయాలు, హైపర్ పిగ్మెంటేషన్, మొదలైనవి నయం చేయడానికి సహాయపడుతుంది. దీని విత్తనాల పొడికూడా మచ్చలేని చర్మాన్ని పొందేందుకు బాహ్యంగా చర్మంపై వర్తించబడుతుంది. ఈ పండులో ఉండే అనామ్లజనకాలు, ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడం ద్వారా వృద్ధాప్య చాయలు రాకుండా నిరోధించగలదని చెప్పబడింది. 8. కోల్డ్ మరియు ఇతర అంటువ్యాధులను నిరోధిస్తుంది:పనసపండు విటమిన్ సి యొక్క నిల్వలను కలిగి ఉంటుంది, ఇది కోల్డ్ మరియు ఇతర చిన్న చిన్న అంటురోగాలను సైతం నిరోధించగలదు. దీనిలోని అనామ్లజనకాలు మంచి రోగనిరోధక వ్యవస్థను నిర్వహించడానికి సహాయపడతాయి. 9. రక్తంలోని చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది:రక్తంలో అసమతుల్యతలకు గురైన చక్కెర స్థాయిలు శరీరానికి హానికరం. పనసపండులో మాంగనీస్ ఉంటుంది. ఇది స్థిరమైన మరియు ఆరోగ్యకరమైన చక్కెర స్థాయిలను రక్తంలో ఉండేలా ప్రోత్సహిస్తుంది. 10. రక్తహీనత నిరోధిస్తుంది:ఇనుమును గ్రహించడానికి శరీర సామర్థ్యాన్ని పెంచడం ద్వారా రక్తహీనత నిరోధించడానికి పనసపండు సహాయపడుతుంది. దీనికి అదనంగా, మెగ్నీషియం, మాంగనీస్, ఫోలేట్, రాగి, పాంతోతేనిక్ ఆమ్లం, విటమిన్ బి6, నియాసిన్, విటమిన్స్ ఎ,సి,ఇ మరియు కె కూడా శరీరంలో రక్తాన్ని పెంచడంలో సహాయం చేస్తాయి.11. హృదయ సంబంధిత సమస్యలు తగ్గుతాయి :పనసపండు విటమిన్ బి6 కలిగి ఉంటుంది. ఈ విటమిన్ బి6 హొమోసిస్టీన్ స్థాయిలను తగ్గిస్తుంది. ఇది ఎండోథెలియల్ కణ నష్టాలను సైతం నివారిస్తుంది. ఇది రక్తనాళాల వాపుకు కారణమవుతుంది. హొమోసిస్టీన్, అధిక స్థాయిలో గుండె వ్యాధులు కలగజేయడానికి కారణమవుతుంది. ఈ స్థాయిలను తగ్గించడం ద్వారా పనసపండు, హృదయ సంబంధిత ప్రమాదాలను తగ్గిస్తుంది. 12. థైరాయిడ్ ఆరోగ్యానికి:పనస పండు, థైరాయిడ్ హార్మోన్ ప్రొడక్షన్స్ మరియు శోషణకు అవసరమైన రాగి నిల్వలను అవసరమైన మొత్తంలో కలిగి ఉంటుంది. అంతేకాకుండా శరీరంలో అనేక జీవక్రియలనునిర్వహించడానికి అనేక సూక్ష్మ పోషకాలను కలిగి ఉంటుంది. మధుమేహ నియంత్రణ నుండి శరీరాన్ని డిటాక్స్ చేయడం వరకు అద్భుతప్రయోజనాలను కలిగి ఉన్న "పనస పండు " విశిష్టతలు. 13. మెరుగైన కంటి చూపు:విటమిన్ ఎ కళ్ళ ఆరోగ్యానికి అత్యంత ముఖ్యమైనది. ఇది ఒక యాంటీఆక్సిడెంట్, మరియు ఫ్రీ రాడికల్స్ తొలగించి, క్రమంగా కంటిని రక్షిస్తుంది. పనసపండులో ఉండే బీటా-కెరోటిన్ మరియు లూటీన్ జియాక్సాన్థిన్ కూడా విటమిన్-ఎ గా మరి యాంటీఆక్సిడెంట్ స్థాయిలను పెంచుతాయి. మధుమేహ నియంత్రణ నుండి శరీరాన్ని డిటాక్స్ చేయడం వరకు అద్భుతప్రయోజనాలను కలిగి ఉన్న ''పనస పండు '' విశిష్టతలు. 14. జీర్ణ వ్యవస్థను క్రమబద్దీకరిస్తుంది:పనసపండు ఫైబర్ నిక్షేపాలలో అధికంగా ఉండే పండుగా ఉంది. ఇది జీర్ణ వ్యవస్థను క్రమబద్దీకరించడంలో, ప్రేగుల కదలికలను పెంచడంలో మరియు కేలరీలను ఖర్చుచేయడంలో సహాయపడుతుంది. కడుపుకు ఉపశమనం ఇస్తుంది. అదేవిధంగా మలబద్ధకం వంటి ఏ ఇతర జీర్ణ అపసవ్యలనైనా నివారించడంలో సహాయపడుతుంది.15. నిర్విషీకరణ:పనస పండు యొక్క ఆకులు మరియు విత్తనాలు శరీరాన్ని నిర్విషీకరణ చేయడంలో అద్భుత లక్షణాలను కలిగి ఉన్నాయి. వృద్ధాప్య చాయలను నిరోధించడానికి బాహ్య చర్మం మీద దరఖాస్తు చేయడం ద్వారా కూడా ప్రయోజనాలను పొందవచ్చు. ఇది శరీరాన్ని విషతుల్య రసాయనాల నుండి కాపాడి, దోషరహితం చేయడంతో పాటు, చర్మానికి ప్రకాశవంతమైన ఛాయను ఇవ్వడంలో సహాయం చేస్తుంది.

## ఛాతిమంట (గుండెమంట) ను పోగొట్టే 10 ఇంటి నివారణ చిట్కాలు !

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): మీరు ఛాతిమంటతో బాధపడుతుననట్లైతే, అది ఎంత బాధకరమో మీకు బాగా తెలుసు. ఛాతిమంట అనేది మీరు అన్నం తిన్న తర్వాత (లేదా) రాత్రి నిద్ర పోయేటప్పుడు మీ ఛాతిలో మండుతున్నట్లుగా ఉన్న భావనను కలిగి ఉంటారు. మీరు తరచుగా కిందన పడుకున్నప్పుడు (లేదా) కిందకి వంగినప్పుడు మీ పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది. ఛాతిమంట నుంచి ఉపశమనం కలిగించే మందులను మీరు విస్తృతంగా ఉపయోగిస్తున్నప్పటికీ అవి ఎంత వరకు మేలు చేస్తాయో అన్నది ఇంకా ప్రశ్నగానే మిగిలింది.ఛాతిమంటకు కారణమైన ఆమ్లత్వాన్ని తగ్గించడానికి "ప్రోటాన్ పంప్ ఇంహిబిటర్ను" (%ూూ×%) అనబడే మందులను మనము తరచుగా ఉపయోగిస్తాము. ఇలాంటి మందులను మీరు తరచుగా వాడటం వల్ల మీ ఎముకలు సాంద్రతను కోల్పోవడమే కాక, %దీ%12 విటమిన్ లోపం కూడా ఏర్పడుతుందని పరిశోధకులు గుర్తించారు. ఈ %ూూ×ం% ని ఎవరైతే ఎక్కువగా వినియోగిస్తారో అలాంటి వారికి భవిష్యత్తులో గుండె %ద% కిడ్నీ సంబంధిత రుగ్మలతలు కలగవచ్చు.ఛాతిమంట కోసం వాడే మందులు కొన్ని సైడ్ ఎఫెక్ట్స్ను కలిగి ఉంటాయి, కాబట్టి వాటిని ఉపయోగించటానికి బదులు నేచురల్గా ఉండే నివారణ మార్గాలను ఎంచుకోవడం వల్ల మీరు మరింత సురక్షితంగా ఉంచేలా సమర్థవంతంగా పనిచేస్తుంది. మీరు మీ జీవనశైలిని మార్చుకోవడం వల్ల ఛాతిమంట తగ్గి, యాసిడ్ రిఫ్లెక్షన్కు మిమ్మల్ని దూరంగా ఉంచుతుంది.సహజసిద్ధమైన పద్ధతిలో ఛాతిమంటను ఎలా నివారించాలి ? 1. అరటిని తినాలి :-అరటిలో ఉండే యంటాసిడ్స్, యాసిడ్ రిఫ్లెక్షన్కు వ్యతిరేకిగా పనిచేస్తూ, ఉపశమనాన్ని కలిగిస్తుంది. మీరు రోజులో కనీసం ఒక్క అరటి పండును తినడం వల్ల యాసిడ్ రిఫ్లెక్షన్కు దూరంగా ఉండవచ్చు. అరటిలో ఉన్న క్షారత్వ గుణము, కడుపులో ఉన్న ఆమ్లత్వాన్ని నెమ్మదించటంలో సహాయపడుతుంది. 2. అల్లం టీ తాగండి :-సహజసిద్ధమైన అల్లము, గందరగోళంగా ఉన్న మీ కడుపుని ఉపశమనపరుస్తుంది. అల్లంతో చేసిన టీ, వికారాన్ని %ద% యాసిడ్ రిఫ్లెక్షన్ను సులభంగా నివారిస్తుంది. పావువంతు అల్లం ముక్కను తీసుకొని దానిని 3 భాగాలుగా కట్ చేయాలి. 2 కప్పుల నీటిని తీసుకొని బాగా మరగించి, అందులో ఈ అల్లం ముక్కలను వేసి 30 నిముషాల పాటు బాగా మరగనివ్వాలి. అలా తయారైన పానీయంలో అల్లం ముక్కలను వేరు చేసి, భోజనానికి 20 నిముషాల ముందు ఈ టీని తాగాలి. 3. ఆవాలను తినండి :-మీకు వినడానికి చాలా ఆశ్చర్యంగా ఉన్నా, ఆవాలలో మినరల్స్ పుష్కలంగా ఉన్నాయి. ఈ ఆల్కలీన్ పదార్థం మీ కడుపు %ద% గొంతులో ఉన్న ఆమ్లత్వాన్ని నెమ్మదించటంలో సహాయపడుతుంది. ఛాతిమంట మిమ్మల్ని ఎక్కువగా భాదిస్తే,1 స్పూను ఆవాలను తినండి.4. చమోమిలే-టీ తాగండి :-రాత్రి నిద్రపోవడానికి అరగంట ముందు ఈ



చమోమిలే-టీను తాగండి, ఇది మీ కడుపులో ఉన్న మంటకు తగ్గిస్తుంది. ఇది సహజసిద్ధముగానే యాసిడ్ రిఫ్లెక్షన్ పోగొట్టడంతో పాటు, ఒత్తిడిని కూడా తగ్గిస్తుంది. ఒక కప్పు నీటిని స్టౌవ్ మీద పెట్టి బాగా మరిగించాలి, అందులో చమోమిలే ఆకులను వేసి 45 సెకన్ల పాటు ఉంచాలి. చమోమిలే ఆకులలో ఉన్న గుణాలు ఆ నీటిలోకి బాగా ఇంకిపోయేలా నిర్ధారించుకున్న తర్వాత ఆ ఆకులను తీసివేసి, కాస్త చల్లార్చిన తర్వాత ఈ పానీయాన్ని తాగాలి. 5. బాదంపప్పును తినండి :-మన కడుపులో ఊరే జీర్ణరసాలను సమతుల్యం చెయ్యడంలో బాదం గొప్ప పాత్రను పోషిస్తాయి. ఇవి ఛాతిమంట నుండి మీకు ఉపశమనాన్ని కలగచెయ్యడమే కాక, దానిని నివారించడంలో కూడా మీకు బాగా సహాయపడుతాయి. భోజనం చేసిన తర్వాత 3-4 బాదం గింజలను తినండి. 6. బేకింగ్ సోడాను ఉపయోగించండి :-మీ కడుపులో ఉన్న ఆమ్లత్వాన్ని నివారించేందుకు బేకింగ్ సోడానే మూలపదార్థం. ఛాతిమంటను %ద% యాసిడ్ రిఫ్లెక్షన్ను తగ్గించడం ద్వారా శరీర %జూ౧% స్థాయిలను బ్యాలెన్స్ చేస్తుంది. 1/2 టీ స్పూను (లేదా) 1 టీ స్పూను బేకింగ్ సోడాను నీటిలో కలుపుకొని త్రాగడం వల్ల మీకు త్వరగా ఉపశమనం కలుగుతుంది. 7. కలబంద రసమును తాగండి :-కాలిన గాయాల నుండి ఉపశమనం పొందడానికి కలబంద ఉపయోగపడుతుందని మనందరికి బాగా తెలుసు. మీ కడుపులో ఏర్పడిన మంటను, ఇతర ఇబ్బందులను తొలగించడానికి ఒక గ్లాసు అలోవెరా జ్యూస్ను తాగటం వల్ల మీ కడుపులో ఏర్పడిన ఉద్రిక్తతలను నెమ్మదించేలా చేస్తుంది. 8. ఆపిల్ సైడర్ వెనిగర్ను తాగండి :-కడుపులోని ఆమ్లాలు తీవ్రమైనప్పుడు సాధారణంగా ఛాతిలో మంట ఏర్పడుతుందని మీరు అనుకోవచ్చు. కానీ చాలా కేసులలో, మీ కడుపులో సరిపోయినంత ఆమ్లాలను కలిగి ఉండకపోవడం వల్ల యాసిడ్ రిఫ్లెక్షన్కు దారితీస్తుంది. ఇలాంటప్పుడు మీరు 6-8 ఔన్స నీటిలో, 3 టీస్పూన్ల ఆపిల్ సైడర్ వెనిగర్ను కలిపి తాగాలి. ముఖ్యంగా, భోజనం చేసే ముందు %ద% పడుకునే ముందు ఇలా కలిపిన నీటిని తాగాలి.9. సిగరెట్లను %ద% ఆల్కహాల్ను మానేయండి :-మీరు యాసిడ్ రిఫ్లెక్షన్ / ఛాతిమంటతో బాధపడుతుననట్లైతే, మీరు తప్పకుండా సిగరెట్లు %ద% ఆల్కహాల్ వంటి అలవాట్లను మానివేయాలి. ఎందుకంటే, నికోటిన్ %ద% ఆల్కహాల్ ఈ రెండు కూడా, మీ కడుపులోనికి ఆహారాన్ని స్వాగతించే కండరాలను బలహీనపరుస్తాయి. అప్పుడు మీ కడుపులో ఉన్న యాసిడ్ తిరిగి ఆహారనాళం ద్వారా పైకి వెదజిమ్మేలా అవ్వడానికి దారితీస్తుంది. సిగరెట్ %ద% మద్యపానాన్ని నివారించడం ద్వారా యాసిడ్ రిఫ్లెక్షన్ను తగ్గించి, మీ ఆరోగ్యాన్ని మెరుగుపరిచేలా చేస్తుంది. 10. తల ఎత్తుగా ఉండేటట్లు పడుకోవాలి :-రాత్రి సమయంలో ఎదురయ్యే ఛాతిమంట చాలా అధ్వానంగా ఉంటుంది. మీరు కింద పడుకున్నప్పుడు, మీ కడుపులోని జీర్ణమవుతున్న పదార్థాలు తిరిగి అన్నవాహిక గుండా వెనుకకు రావడానికి ఆస్కారం ఉంటుంది. ఇలాంటప్పుడు, మీరు మంచానికి సమాంతరంగా పడుకునేటప్పుడు, మీ మొండెం నుండి తల భాగం వరకూ గల శరీరమంతటినీ 6 ఇంచుల వరకూ పైకి లేపడానికి ప్రయత్నించండి.



# సినిమా





## 'రజినీకాంత్ కూలీ మూవీ.. అందుకే సెట్‌కు వెళ్లానన్న హీరో'

టాలీవుడ్ హీరో సందీప్ కిషన్ తాజాగా మజాకా మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. నక్కిన త్రినాథరావు డైరెక్షన్‌లో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. ఈ సినిమాలో రీతూవర్మ హీరోయిన్‌గా నటించారు. మన్మథుడు హీరోయిన్ అన్షు కీలక పాత్రలో కనిపించారు. అయితే ఇటీవల తన మూవీ ప్రమోషన్లలో భాగంగా పలు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా తనకెదురైన ఓ ప్రశ్నకు సందీప్ సమాధానమిచ్చారు. రజినీకాంత్ కూలీ మీరు నటిస్తున్నారా? ??అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించారు. తనపై వస్తున్న వార్తలపై సందీప్ కిషన్ క్లారిటీ ఇచ్చారు. ఇంతకీ ఆయన ఏమన్నారో మనం ఓ లుక్కేద్దాం. రజినీకాంత్ మూవీ కూలీలో తాను నటించడం లేదని సందీప్ కిషన్ అన్నారు. డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ తన ఫ్రెండ్ కావడంతోనే కూలీ సెట్‌కు వెళ్లానని తెలిపారు. ఈ చిత్రంలో తన పాత్రపై వస్తున్న వార్తలు కేవలం ఊహాగానాలేనని వెల్లడించారు. నేను దాదాపు 45 నిమిషాల పాటు కూలీ సినిమాను వీక్షించానని సందీప్ వివరించారు. ఈ మూవీ కచ్చితంగా రూ.1000 కోట్ల మార్క్‌ను అధిగమిస్తుందని తెలిపారు. రజినీకాంత్ సార్ ఖాతాలో మరో బ్లాక్ బస్టర్ ఖాయమని మన యంగ్ హీరో తన అభిప్రాయం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో లోకేశ్ కనగరాజ్‌తో కలిసి పనిచేస్తానని పేర్కొన్నారు. కాగా.. కూలీ మూవీ సెట్స్ నుంచి లోకేష్ కనగరాజ్, సూపర్ స్టార్ రజనీకాంత్‌తో సందీప్ కిషన్ ఉన్న ఫోటో వైరల్ కావడంతో ఆయన నటిస్తున్నారంటూ వార్తలొచ్చాయి. సూపర్ స్టార్ రజనీకాంత్ నటిస్తోన్న కూలీ చిత్రంలో అక్కినేని నాగార్జున, ఉపేంద్ర, శృతి హాసన్, సత్యరాజ్ లాంటి అగ్రతారలు నటిస్తున్నారు. ఇదిలా ఉంటే పూజా హెగ్డే అధికారికంగా ఈ ప్రాజెక్ట్‌లో చేరింది. ఈ విషయాన్ని ఫిబ్రవరి 27 న మేకర్స్ వెల్లడించారు. సన్ పిక్చర్స్ నిర్మిస్తోన్న ఈ చిత్కరం బంగారం స్మగ్లింగ్ మాఫియా చుట్టూ తిరిగే యాక్షన్-ప్యాక్డ్ థ్రిల్లర్‌గా తెరకెక్కిస్తున్నరు. ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ సంగీతమందిస్తున్నారు.



## మనసు మార్చుకుంటున్న వీరమల్లు ?

ఫిబ్రవరి నెల అయిపోయింది. మార్చిలోకి అడుగుపెట్టబోతున్నాం. ముందు నుంచి చెబుతూ వచ్చిన ప్రకారమైతే హరిహర వీరమల్లు విడుదలకు ఇంకో 27 రోజులు మాత్రమే ఉంది. ఇంకొంత షూట్ బాలన్స్ ఉందని టాక్. పవన్ కళ్యాణ్ మరో నాలుగైదు రోజులు డేట్స్ ఇస్తే అయిపోతుందట. కానీ ఆరోగ్యం, అసెంబ్లీ సమావేశాలు తదితర కారణాలు స్పీడ్ బ్రేకర్స్ లా మారాయి. ఈ నేపథ్యంలో ఇచ్చిన మాట ప్రకారం వీరమల్లు రావడం అనుమానంగానే ఉంది. అందుకే మార్చ్ 28, 29 రావాలని ఫిక్సయిపోయిన నితిన్ రాబిన్ హుడ్, సితార సంస్థ మ్యాడ్ స్క్వేర్ రెండూ ప్రమోషన్ల వేగాన్ని అమాంతం పెంచే పనిలో పడ్డాయి. ఒకవేళ వీరమల్లు వాయిదా తప్పని పక్షంలో ఏప్రిల్ 11, 18 రెండు తేదీలను పరిశీలిస్తున్నట్టు సమాచారం. అనుష్క ఘాటీ కనక మూడో వారం నుంచి తప్పుకుంటే ఆ డేట్ సానుకూలంగా ఉంటుంది. కానీ ప్రస్తుతానికి యువి క్రియేషన్స్, దర్శకుడు క్రిష్ పోస్ట్ పోన్ గురించి ఎలాంటి సూచనలు ఇవ్వడం లేదు. నిర్ణయం మార్పు లేదనే తరహాలోనే సంకేతం ఇస్తున్నారు. ఒకవేళ పదకొండు అనుకుంటే కేవలం రెండు వారాల సమయం సరిపోతుందా అంటే ఠక్కున చెప్పలేని పరిస్థితి నెలకొంది. ఇప్పటిదాకా టీజర్, రెండు లిరికల్ వీడియోస్ మాత్రమే వచ్చాయి. అసలైన ట్రైలర్ ఎప్పుడు వస్తుందో క్లారిటీ లేదు. సో ఏదో ఒకటి నిర్మాత ఏఎం రత్నం టీమ్ నుంచి అఫీషియల్ నోట్ రావడం అవసరం. ఒకవేళ మార్చి 28 అనుకుంటే పబ్లిసిటీ ప్లాన్ మార్చుకోవాలి. లేదంటే మారిన సంగతిని ప్రకటించాలి. హైప్ విషయంలో ఇంకా వెనుకబడే ఉన్న హరిహర వీరమల్లు ఓపెనింగ్స్ పరంగా ఫ్యాన్స్, జనసేన వర్గాల నుంచి మద్దతు పుష్కలంగా ఉంటుంది.

'రజినీకాంత్ కూలీ మూవీ..
అందుకే సెట్‌కు వెళ్లానన్న హీరో'

టాలీవుడ్ హీరో సందీప్ కిషన్ తాజాగా మజాకా మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. నక్కిన త్రినాథరావు డైరెక్షన్‌లో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. ఈ సినిమాలో రీతూవర్మ హీరోయిన్‌గా నటించారు. మన్మథుడు హీరోయిన్ అన్షు కీలక పాత్రలో కనిపించారు. అయితే ఇటీవల తన మూవీ ప్రమోషన్లలో భాగంగా పలు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా తనకెదురైన ఓ ప్రశ్నకు సందీప్ సమాధానమిచ్చారు. రజినీకాంత్ కూలీ మీరు నటిస్తున్నారా? ??అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించారు. తనపై వస్తున్న వార్తలపై సందీప్ కిషన్ క్లారిటీ ఇచ్చారు. ఇంతకీ ఆయన ఏమన్నారో మనం ఓ లుక్కేద్దాం. రజినీకాంత్ మూవీ కూలీలో తాను నటించడం లేదని సందీప్ కిషన్ అన్నారు. డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ తన ఫ్రెండ్ కావడంతోనే కూలీ సెట్‌కు వెళ్లానని తెలిపారు. ఈ చిత్రంలో తన పాత్రపై వస్తున్న వార్తలు కేవలం ఊహాగానాలేనని వెల్లడించారు. నేను దాదాపు 45 నిమిషాల పాటు కూలీ సినిమాను వీక్షించానని సందీప్ వివరించారు. ఈ మూవీ కచ్చితంగా రూ.1000 కోట్ల మార్క్‌ను అధిగమిస్తుందని తెలిపారు. రజినీకాంత్ సార్ ఖాతాలో మరో బ్లాక్ బస్టర్ ఖాయమని మన యంగ్ హీరో తన అభిప్రాయం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో లోకేశ్ కనగరాజ్‌తో కలిసి పనిచేస్తానని పేర్కొన్నారు. కాగా.. కూలీ మూవీ సెట్స్ నుంచి లోకేష్ కనగరాజ్, సూపర్ స్టార్ రజనీకాంత్‌తో సందీప్ కిషన్ ఉన్న ఫోటో వైరల్ కావడంతో ఆయన నటిస్తున్నారంటూ వార్తలొచ్చాయి. సూపర్ స్టార్ రజనీకాంత్ నటిస్తోన్న కూలీ చిత్రంలో అక్కినేని నాగార్జున, ఉపేంద్ర, శృతి హాసన్, సత్యరాజ్ లాంటి అగ్రతారలు నటిస్తున్నారు. ఇదిలా ఉంటే పూజా హెగ్డే అధికారికంగా ఈ ప్రాజెక్ట్‌లో చేరింది. ఈ విషయాన్ని ఫిబ్రవరి 27 న మేకర్స్ వెల్లడించారు. సన్ పిక్చర్స్ నిర్మిస్తోన్న ఈ చిత్కరం బంగారం స్మగ్లింగ్ మాఫియా చుట్టూ తిరిగే యాక్షన్-ప్యాక్డ్ థ్రిల్లర్‌గా తెరకెక్కిస్తున్నరు. ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ సంగీతమందిస్తున్నారు.



## కళ్యాణ్ రామ్ 21 ఆలస్యానికి కారణమేంటి



నందమూరి కళ్యాణ్ రామ్ తెర మీద కనిపించి ఏడాది దాటేసింది. 2023 డిసెంబర్ లో డెవిల్ రిలీజయ్యాక మళ్ళీ దర్శనం లేదు. దీంతో పాటు అదే ఏడాది అమిగోస్ రూపంలో మొత్తం రెండు ఫ్లాపులు చవి చూసి కొంత బ్రేక్ తీసుకున్నాడు. అయితే తన ఇరవై ఒకటవ సినిమా మీద మంచి అంచనాలే నెలకొన్నాయి. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ సంవత్సరానికి పైగానే నిర్మాణంలో ఉంది. పలు టైటిల్స్ ప్రచారంలోకి వచ్చాయి. మెరుపు, రుద్ర అంటూ ఫిలిం నగర్ లో మాట్లాడుకున్నారు కానీ ఫైనల్ గా ఏది ఫిక్స్ చేస్తారనేది ఇంకా నిర్ణయం తీసుకోలేదు. షూట్ చివరి దశకు చేరుకుంది. మేజర్ ఫేమ్ సయీ మంజ్రేకర్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీలో మరో ప్రధాన ఆకర్షణ సీనియర్ హీరోయిన్ విజయశాంతి. సరిలేరు నీకెవ్వరు తర్వాత ఎట్టి పరిస్థితుల్లో నటించను అని చెప్పిన రాములమ్మ ఈ కళ్యాణ్ రామ్ కథ విపరీతంగా నచ్చడం వల్ల ఓకే చెప్పారు. పైగా కర్తవ్యం పోలీస్ ఆఫీసర్ వైజయంతి పాత్రని రీ క్రియేట్ చేయడంతో ప్రత్యేక అంచనాలు నెలకొన్నాయి. విరూపాక్ష, మంగళవారం ఫేమ్ అజనీష్ లోకనాథ్ సంగీతం సమకూర్చడం మరో అట్రాక్షన్. ఇన్ని ప్రత్యేకతలు ఉన్నప్పుడు సరైన రీతిలో ప్రమోషన్ చేసుకుంటే ఖచ్చితంగా అంచనాలు రేపొచ్చు. ఆలస్యానికి పలు కారణాలు వినిపిస్తున్నాయి. ఓటిటి డీల్ తో పాటు వేసవి మొత్తం పెద్ద సినిమాలతో రిలీజ్ డేట్లు లాకైపోవడంతో సరైన తేదీ కోసం చూస్తున్నారట. దేవరతో తమ్ముడు జూనియర్ ఎన్టీఆర్ బ్లాక్ బస్టర్ అందుకున్నాక అన్న కళ్యాణ్ రామ్ హిట్ కొట్టాలని ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు.

# మార్చి 15 కల్లా బీజేపీకి కొత్త అధ్యక్షుడు

**న్యూఢిల్లీ:** బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా వారసుని ఎన్నికపై కసరత్తు జరుగుతోంది. నూతన సారథి పేరును మార్చి 15వ తేదీలోగా పార్టీ అధిష్ఠానం ప్రకటించే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం. పార్టీ సంస్థాగత ఎన్నికలు 12 రాష్ట్రాల్లో పూర్తికాగా, మరో 6 రాష్ట్రాల్లో పార్టీ విభాగం చీఫ్‌లను ఎన్నుకోవాల్సి ఉంది.

బీజేపీ రాజ్యాంగం ప్రకారం జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకునే ప్రక్రియ ప్రారంభించడానికి ముందు సగం రాష్ట్ర యూనిట్లలో సంస్థాగత ఎన్నికలు పూర్తి కావాల్సి ఉంది. ఆ ప్రకారం జాతీయ అధ్యక్షుడి ఎన్నిక కోసం మరో 6 రాష్ట్రాల్లో యూనిట్ చీఫ్‌లను ఎన్నుకునేందుకు కసరత్తు జరుగుతోందని చెబుతున్నారు. ఇందులో భాగంగా వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉన్న తమిళనాడు, పశ్చిమబెంగాల్, అసోం, గుజరాత్ రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రణాళికలను పార్టీ చేపట్టినట్టు తెలుస్తోంది. బీహార్ అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాది చివర్లో జరగాల్సి ఉండటంతో ఎలాంటి మార్పులు ఉండకపోవచ్చని చెబుతున్నారు. కాగా, పార్టీ జాతీయ అధ్యక్షుడి పేరును సూచించాల్సిందిగా ఆయా రాష్ట్రాల ఇన్‌చార్జ్‌లను అధిష్ఠానం ఇప్పటికే కోరినట్టు తెలుస్తోంది. అయితే ఇటీవల కాలంలో బీజేపీ అనూహ్య నిర్ణయాలు తీసుకుంటున్నందున పార్టీ అధ్యక్ష పదవికి ఎవరికి దక్కుతుందనే విషయం చివరివరకూ ఉత్కంఠగా ఉండవచ్చని చెబుతున్నారు. కొత్త నాయకుడికి ఇటు పార్టీతోనూ, ఆర్ఎస్ఎస్‌తోనూ సత్సంబంధాలు ఉండటంతో పాటు కుల ప్రాతినిధ్యం, రీజనల్ డైనమిక్స్ వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉందని అంటున్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా జేపీ నడ్డా 2019లో పగ్గాలు చేపట్టగా, 2020లో లాంఛనంగా ఎన్నికయ్యారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఆయన పదవీకాలం 2024 జూలై వరకూ పొడిగించారు. నడ్డాను కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకుని ఆరోగ్యశాఖను అప్పగించినప్పటికీ అసెంబ్లీ ఎన్నికల



క్రమంలో ఆయన జాతీయ అధ్యక్షుడిగా కూడా కొనసాగుతూ వచ్చారు. పార్టీ రాజ్యాంగం ప్రకారం ఒకరికి ఒకే పదవి ఉండాలనే క్రమంలో కొత్త నాయకుడికి బాధ్యత అప్పగించేందుకు బేజీపీ అధిష్ఠానం తాజాగా కసరత్తు చేస్తోంది.


దక్షిణాదికి అవకాశం?

పార్టీ కొత్త అధ్యక్షుడిగా ఈసారి దక్షిణాది రాష్ట్రాలకు అవకాశం ఉండవచ్చనే ఒక ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో బీజేపీ బలం పెంచుకుంటూ ముందుకెళ్తుండగా, ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ ప్రభుత్వంతో కలిసి అధికారం పంచుకుంటోంది. ఈక్రమంలో దక్షిణాది రాష్ట్రాలకు చెందిన ఒకరికి పార్టీ అధ్యక్ష పగ్గాలు అప్పగించే అవకాశాలు ఉండవచ్చని అంటున్నారు. గతంలోనూ దక్షిణాదికి ప్రాధాన్యత కల్పించిన సందర్భాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు చెదిన బంగారు లక్ష్మణ్ 2000-2001 మధ్య పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారు. అనంతరం తమిళనాడుకు చెందిన జానా కృష్ణమూర్తి 2001-2002 మధ్య, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎం.వెంకయ్యనాయుడు 2002-2004 మధ్య పార్టీ అధ్యక్ష పగ్గాలు చేపట్టారు.

రేసులో ఎవరు?

దక్షిణాదికి బీజేపీ అధ్యక్ష పదవి ఇవ్వడం జరిగితే పలువురి పేర్లు పరిశీలించే అవకాశం ఉంది. వారిలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్, డాక్టర్ కె.లక్ష్మణ్ - ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, వనతి శ్రీనివాసన్- మహిళా మోర్చా జాతీయ అధ్యక్షురాలు ఉండవచ్చు. మహిళా నేతకు అధ్యక్ష పగ్గాలు అప్పగిస్తే మాత్రం ఒక మహిళకు బీజేపీ మొదటిసారి పార్టీ పగ్గాలు అప్పగించినట్టవుతుంది.

## మార్చి 15 నుంచి
## స్పేడెక్స్ ప్రయోగాలు తిరిగి ప్రారంభం..




భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మార్చి 15 నుంచి 'స్పాడెక్స్' మిషన్ కింద మళ్ళీ ప్రయోగాలు ప్రారంభించనుందని.. ఇస్రో చీఫ్ వి. నారాయణన్ వెల్లడించారు. గతనెల జనవరి 16, 2025న తొలిసారి నింగిలో ఉపగ్రహాలను ఇస్రో విజయవంతంగా అనుసంధానం చేయడంతో.. ఈ ఘనత సాధించిన నాలుగో దేశంగా భారత్ రికార్డు సృష్టించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఇస్రో మళ్లీ స్పేడెక్స్ కింద మార్చి 15 నుంచి ప్రయోగాలు మొదలుపెట్టనుంది. ఈ సారి భవిష్యత్ ప్రాజెక్టులను దృష్టిలో ఉంచుకుని సాంకేతిక పరిజ్ఞానాలను సమకూర్చుకునేందుకు.. చేజర్, టార్గెట్ అనే రెండు ఉపగ్రహాలను వేరు చేసి తిరిగి కలిపేందుకు ప్రయత్నించబోతోంది.

**అసలు ప్రయోగం మార్చి 15 నుంచి.. ఇస్రో చీఫ్..**

"ప్రస్తుతం ఇంటిగ్రేటెడ్ ఉపగ్రహం దీర్ఘవృత్తాకార కక్ష్యలో ఉంది. కాబట్టి, ప్రతి రెండు నెలలకు ఒకసారి మాకు ప్రయోగానికి 10-15 రోజులు అనుకూలిస్తాయి. ప్రస్తుతం ఉపగ్రహాలను వేరు చేయడానికి, రీడాక్ చేయడానికి 'సిమ్యులేషన్' ప్రయోగాలను నిర్వహిస్తున్నాము. ఇప్పటికే ఒక ప్రణాళిక సిద్ధం చేశాం. మార్చి 15 నుంచి 'స్పేడెక్స్' ఉపగ్రహాలపై ప్రయోగాలు చేపడతామని" ఇస్రో చైర్మన్ వి నారాయణన్ జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పేర్కొన్నారు. గతేడాది డిసెంబర్ 30న ఇస్రో 'స్పాడెక్స్' మిషన్‌ను ప్రారంభించింది. అంతరిక్షంలో రెండు ఉపగ్రహాలను డాక్ చేసే ప్రయోగాన్ని ప్రదర్శించడానికి ఇస్రో అప్పుడు 'స్పాడెక్స్01, 'స్పాడెక్స్02 అనే రెండు ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. అనేక ప్రయత్నాల తర్వాత ఇస్రో 2025 జనవరి 16న ఈ విజయాన్ని సాధించింది.

## ముంబై తీరంలో ఘోర ప్రమాదం



**ముంబై:** అరేబియా సముద్రంలో ఘోర ప్రమాదం తప్పింది. శుక్రవారం ఉదయం జాలర్లతో వెళ్లిన ఓ బోటు మంటల్లో చిక్కుకుంది. అయితే భారత సైన్యం సకాలంలో స్పందించడంతో అందులో ఉన్నవాళ్లంతా ప్రమాదం నుంచి క్షేమంగా బయటపడ్డారు. శుక్రవారం వేకువజామున రాయ్‌గఢ్ జిల్లా అక్షి అలీబాగ్ వద్ద సముద్రంలో ఈ ఘటన చోటు చేసుకుంది. మంటలు చెలరేగి బోటు నుంచి పొగ వస్తుండడం గమనించిన స్థానికులు అధికారులకు సమాచారం అందించారు. అప్రమత్తమైన ఇండియన్ కోస్ట్ గార్డ్, ఇండియన్ నేవీలు సంయుక్తంగా రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించాయి. బోటులో చిక్కుకున్న జాలర్లను క్షేమంగా బయటకు తెచ్చాయి. బోటు 80 శాతం కాలిపోగా.. 20 మంది జాలర్లు ప్రమాదం నుంచి బయటపడినట్లు అధికారులు తెలిపారు. ప్రమాదానికి గురైన బోటు స్తాకరక్షి గ్రామానికి చెందిన రాకేష్ మూర్తికి చెందిందిగా నిర్ధారించారు. ప్రమాదానికి గల కారణాలపై స్పష్టత రానప్పటికీ. . షార్ట్ సర్క్యూట్ వల్లే ప్రమాదం జరిగి ఉంటుందని ప్రాథమికంగా భావిస్తున్నారు.

## కుంభమేళలో 65 కోట్ల మంది...
# ఎలా లెక్కించారంటే..

**లక్నో :** ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ మహా కుంభ్‌నగర్‌లో నిర్వహించిన మహా కుంభమేళా ఉత్సవాలు బుధవారంతో ముగిశాయి. 144 ఏళ్లకు ఒకసారి వచ్చే ఈ మహా కుంభమేళాను యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం.. చిన్న చిన్న ఆటంకాలు మినహా ఘనంగా పూర్తి చేసింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక సమ్మేళనంగా రికార్డు సృష్టించిన ఈ ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాకు 65 కోట్లకుపైగా మంది భక్తులు వచ్చినట్లు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ సంఖ్య.. ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన భారత్, చైనాల తర్వాత ఉంటుందని విశ్లేషకులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే అసలు ఈ 65 కోట్లకుపైగా మంది భక్తులు.. ప్రయాగ్‌రాజ్ వచ్చారని.. ఉత్తర్‌ప్రదేశ్‌లోని యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం ఎలా లెక్కించింది అనేది ఇప్పుడు తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది. మహా కుంభమేళా నిర్వహణలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను యూపీ ప్రభుత్వం విస్తృతంగా ఉపయోగించింది. 4 వేల ఎకరాల వైశాల్యంలో 2750 సీసీ కెమెరాలను 24 గంటలు పనిచేశాయి. వాటిలో 250 ఏఐ ఆధారిత కెమెరాలు ఉన్నాయి. ఇవన్నీ సమాచారాన్ని కమాండ్ సెంటర్ కు నిరంతరం అందించాయి. ఎంతమంది వస్తున్నారు, పార్కింగ్ స్థలంలో వాహనాలు సంఖ్య, కూడళ్లలో రద్దీ పరిస్థితి ఎప్పటికప్పుడు తెలుసుకునే విధంగా ఏర్పాట్లు చేశారు. అయితే మహా కుంభమేళాకు భక్తులు వచ్చే ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల వద్ద ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్-ఏఐతో కూడిన సీసీటీవీలతో నిఘా ఏర్పాటు చేశారు. వీటి వల్ల రోజువారీగా మహా కుంభమేళాకు ఎంత మంది భక్తులు వచ్చారు అనేది లెక్కించారు. కుంభమేళాకు వచ్చే భక్తుల సంఖ్యను కచ్చితంగా లెక్కించడానికి ఏఐని ఉపయోగించినట్లు డివిజనల్ కమిషనర్ విజయ్ విశ్వాస్ వెల్లడించారు. అయితే ఈ ఏడాది జనవరి 13వ తేదీన ప్రారంభం అయిన మహా కుంభమేళా 45 రోజుల పాటు సాగి.. బుధవారం(ఫిబ్రవరి 26) మహా శివరాత్రి సందర్భంగా ముగిసింది. కానీ రద్దీగా గుంపులు గుంపులుగా ఉండే జనాన్ని లెక్కించేందుకు ఈ ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్‌ను ఉపయోగించడం ఏడాది ముందు నుంచే ప్రారంభించినట్లు తెలిపారు. అయితే ఈ ఏఐ ద్వారా , జన



సాంద్రతను అంచనా వేయడానికి 2024 మాఘ మేళా నుంచే వీడియో ఫుటేజ్‌పై ట్రైనింగ్ చేసినట్లు పేర్కొన్నారు. ఇక మొట్టమొదటిసారి అండర్ వాటర్ డ్రోన్లను అధికారులు.. ఈ మహా కుంభమేళాలో ఉపయోగించారు. గంగా, యమునా, సరస్వతి నదులు కలిసే త్రివేణి సంగమంలో పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేసేందుకు ఈ అండర్ వాటర్ డ్రోన్లు ఎంతో ఉపయోగపడ్డాయి. ఈ ఏఐ కెమెరాలను మహా కుంభమేళా జరిగే మహా కుంభ్ నగర్ మొత్తం ఏర్పాటు చేశారు. ఎప్పటికప్పుడు రియల్ టైమ్ డేట్ ట్రాన్స్‌ఫర్ కోసం ఆ కెమెరాలన్నింటిని ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్క్ ద్వారా సెంట్రల్ సర్వర్లకు లింక్ చేశారు. ఈ క్రమంలోనే ఆ వీడియో ఫుటేజీని ప్రాసెస్ చేయడానికి రెండు ఏఐ మోడల్స్ కలిసి పనిచేశాయి. అందులో ఒకటి మొత్తంగా జనసాంద్రత ఎంత ఉందో అంచనా వేయడానికి.. మరో ఏఐ మోడల్.. గుంపులోని ప్రతీ ఒక్కరి కదలికలను ట్రాక్ చేయడానికి ఉపయోగించారు. ప్రత్యేకంగా రూపొందించిన అల్గారిథమ్ ద్వారా కెమెరాల్లో రికార్డ్ అయిన రా డేటాను ఫేషియల్ రికగ్నిషన్ కెమెరాల ద్వారా సేకరించిన డేటాతో పోల్చి ప్రాసెస్ చేశారు. ఆ తర్వాత తుది సమాచారాన్ని ప్రయాగ్‌రాజ్‌లో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన డ్యాష్ బోర్డ్‌పై డిస్ ప్లే చేశారు. అయితే ఈ ఏఐ వ్యవస్థ రెండింటిపై ఆధారపడి భక్తులను లెక్కించింది. ప్రత్యేకమైన జోన్లను స్కాన్ చేసి.. ఒక్కో ఫ్రేమ్‌లో ఉన్న వ్యక్తుల సంఖ్యను విశ్లేషించి.. రియల్ టైమ్ క్రౌడ్ పరిమాణాన్ని అంచనా వేయడానికి వివిధ రకాల కెమెరాల నుంచి ఇన్‌పుట్‌లను తీసుకుని క్రౌడ్ డెన్సిటీ మ్యాప్‌లను సృష్టించింది. ఇక మరొకటి ఏంటంటే ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల వద్ద కెమెరాలను ఉపయోగించి ప్రతి వ్యక్తి గుర్తించడం. ఈ గణాంకాలను పోలీసులు, అధికారులు, నిపుణులు ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ.. తొక్కిసలాటలు, బారికేడ్లను దాటుకుని పోవడం, రద్దీని నియంత్రించడం, భద్రతా ఉల్లంఘనలను గుర్తించడం చేశారు.

## యూ ట్యూబ్ గ్రామం
## 6000 మంది జనాభాకు 1100 చానెల్స్

**రాయ్ పూర్ :** ఆ ఊళ్లోకి వెళ్తే ప్రతీ వీధిలోనూ ఎవరో ఒకరు కెమెరాలు పెట్టుకుని లేదో ఫోన్లతో వీడియోలు షూట్ చేస్తూ.. కంటెంట్ క్రియేషన్ లో కనిప్తారు. ఏ ఇంట్లో చూసినా ఓ యూట్యూబ్ స్టూడియో ఉంటుంది. ఎడిటింగ్ రూమ్ ఉంటుంది. అదేమి పెద్ద ఊరు




కాదు.. చిన్న గ్రామం. పేరు తులసి. చత్తీస్ ఘడ్ రాష్ట్రంలో ఉంటుంది. వారంతా సోషల్ మీడియాకు.. యూట్యూబ్ కు బానిసలు కాలేదు. ఉపాధిగా మార్చుకున్నారు. ప్రతి ఒక్క కుటుంబం యూట్యూబ్ తో భారీగా సంపాదిస్తూ ఆర్థికంగా స్థిరపడ్డారు. ఛత్తీస్ ఘడ్ అంటేనే వెనుకబడిన రాష్ట్రం. అలాంటి రాష్ట్రంలోని ఓ చిన్న గ్రామంలో యూట్యూబ్ విప్లవం రావడం అంటే చిన్న విషయం కాదు. కానీ ఇద్దరు కుర్రాళ్లు మొత్తం మార్చేశారు. తలసి గ్రామం నుంచి ఇద్దరు కుర్రాళ్లు బాగా చదువుకున్నారు. ఇంజనీరింగ్ పూర్తి చేశారు. ఛత్తీస్ ఘడ్ గురించి అందరికీ తెలిసేలా చేయడానికి ఓ యూట్యూబ్ చానల్ పెట్టారు. దాంట్లో కంటెంట్ ను తమ ఊళ్లోనే రూపొందించేవారు. అయితే ఆ వీడియోలు పాపులర్ అయ్యేవి. ఇదేదో బాగుందని ఇతర యువకులు కూడా యూట్యూబ్ పై దృష్టి పెట్టారు. కానీ అక్కడే క్రియేటివ్ గా ఆలోంచించారు. విభిన్న రంగాల్లో తమ కంటెంట్ ఉండాలని.. ఎవరికి వారు కొత్తగా ఆలోచించి యూట్యూబ్ చానళ్లు ప్రారంభించారు. మొదట యూట్యూబ్ చానళ్లు ప్రారంభించిన కుర్రాళ్లు.. తమకు మాత్రమే చానళ్లు ఉండాలని అనుకోలేదు. ఈ రంగంలో ఎంత మంది అయినా సంపాదించుకోవచ్చని అందర్నీ ప్రోత్సహించారు. కుర్రాళ్లందరికీ ట్రైనింగ్ ఇచ్చారు. ఒక్కొక్కరు తమ క్రియేటివిటీని చూపించి సక్సెస్ అవుతూంటే మహిళలు కూడా బయటకు వచ్చి.. వారు కూడా వీడియోలు చేయడం ప్రారంభించారు. మహిళల వీడియోలు కూడా పాపులర్ అయ్యేవి. దీంతో ఇప్పుడు అక్కడ ప్రతి ఇంట్లో యూట్యూబ్ నుంచి వచ్చే సిల్వర్, గోల్డెన్ మెమెంటోలు కనిపిస్తూ ఉంటాయి. ఈ చానల్స్ లోవీడియో లు తీసేవారెవరూ బయటకు పోరు. వీలైనంత వరకూ తమ గ్రామంలోనే కంటెంట్ క్రియేట్ చేస్తారు. ఈ విలేజ్ మంచి పురోగతి సాధిస్తూండటంతో ప్రభుత్వం కూడా ఓ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ను ఆ ఊళ్లో ఏర్పాటు చేసింది. కొత్తగా వచ్చే యువతరానికి శిక్షణ ఇస్తున్నారు. ఈ యూట్యూబ్ విప్లవం వల్ల ఉద్యోగాలు లేకుండా చెడుదారి పట్టే యువతకు ఇప్పుడు తీరిక లేకుండా క్రియేటివ్ గా ఉన్నారని.. చాలా వరకూ మెరుగుపడ్డారని సంతోషపడుతున్నారు. ఇప్పుడీ విలేజ్ దేశవ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది

# ట్రాఫిక్ జామ్‌లు, చొరబాటుదార్లపై కొరడా..

**న్యూఢిల్లీ:** దేశరాజధానిలో ట్రాఫిక్ జామ్‌లు, చొరబాటుదార్ల సమస్యపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఆదేశించారు. ఢిల్లీలో శాంతిభద్రతల పరిస్థితిపై శుక్రవారంనాడిక్కడ జరిగిన అత్యున్నత స్థాయి సమావేశంలో ఆయన సమీక్షించారు. ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా, హోం మంత్రి ఆశిష్ సూద్, సీనియర్ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. కేంద్ర హోం శాఖ కార్యదర్శి, ఐబీ చీఫ్, ఎంహెచ్ఏ సీనియర్ అధికారులు సైతం పాల్గొన్నారు. దేశంలోకి బంగ్లాదేశ్, రోహింగ్లా చొరబాటుదారులకు సహకరించే నెట్‌వర్క్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని అమిత్‌షా ఆదేశించారు.

**సమావేశంలో కీలక నిర్ణయాలు**

ఢిల్లీలోని డబుల్ ఇంజన్ ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అంచనాలకు అనుగుణంగా సత్వర అభివృద్ధి, సురక్షిత ఢిల్లీ దిశగా రెట్టించిన వేగంగా పనిచేయాలని అమిత్‌షా ఆదేశించారు. దేశంలో బంగ్లాదేశీ, రోహింగ్యా చొరబాటుల



అక్రమ ప్రవేశానికి డాక్యుమెంట్లు సృష్టించి, ఇక్కడే ఉండేలా సహకరిస్తున్న నెట్‌వర్క్‌పై ఉక్కుపాదం మోపాలి. దేశభద్రతకు అక్రమ చొరబాటులు విఘాతం. దీనిపై కఠినంగా వ్యవహరించి, అక్రమ చొరబాటుదార్లను గుర్తించి, వారిని వెనక్కి పంపాలి. ఢిల్లీలోని అంతర్రాష్ట్ర ముఠాలను గుర్తించి కఠినంగా వ్యవహరించేందుకు ఢిల్లీ పోలీసులు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి. నార్కోటిక్ కేసులను సీరియస్‌గా తీసుకుని నెట్‌వర్క్ మొత్తాన్ని ధ్వంసం చేయాలి. ఢిల్లీలో నిర్మాణాలకు సంబంధించిన అంశాల్లో ఢిల్లీ పోలీసుల అనుమతి అవసరం లేదు. 2020 ఢిల్లీ అల్లర్ల కేసులను సత్వర పరిష్కారానికి స్పెషల్ ప్రాసిక్యూటర్లను ఢిల్లీ ప్రభుత్వం నియమించుకోవచ్చు. అదనపు పోస్టుల భర్తీ ప్రక్రియను ఢిల్లీ పోలీసులు సత్వరం ప్రారంభించవచ్చు. డీసీపీ స్థాయి అధికారులు పోలీసులు స్టేషన్లకు వెళ్లి, పబ్లిక్ హియరింగ్ క్యాంపులు నిర్వహించడం ద్వారా ప్రజాసమస్యలు పరిష్కరించాలి. మహిళలు, పిల్లల భద్రత కోసం జేజే క్లస్టర్లలో కొత్త సెక్యూరిటీ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలి. ఢిల్లీ పోలీసులు నిత్యం ట్రాఫిక్ జామ్‌లతో ఉన్న ప్రాంతాలను గుర్తించాలి. ఢిల్లీ పోలీస్ కమిషనర్, చీఫ్ సెక్రటరీ కలిసి సమస్యకు సత్వర పరిష్కారం కనుగొనాలి. ప్రజలకు ట్రాఫిక్ జామ్‌ల నుంచి ఉపశమనం కలిగించాలి. నీళ్లు ఎక్కడైతే నిలిచిపోతున్నాయో గుర్తించేందుకు "మాన్‌సూన్ యాక్షన్ ప్లాన్"ను ఢిల్లీ ప్రభుత్వం సిద్ధం చేయాలి.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.